


www.voodayam.com
Estd.1999

# వుదయం

గుంటూరు | శనివారం, డిసెంబర్ 6, 2025 | VOODAYAM TELUGU DAILY | సంపుటి : 12 | సంచిక : 286 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

Simultaneously Published from Guntu, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal www.voodayam.com Follow us on Social Media : /voodayam




## విద్యార్థులతో చంద్రబాబు మాటామంతీ


- భామినిలో సీఎం పర్యటన



భామిని : పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. మెగా పీటీఎంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం.. భామిని ఆదర్శ పాఠశాలను సందర్శించారు. రాష్ట్ర సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో రూపొందించిన ప్రాథమిక నమూనా తరగతి గదిని సీఎంతో పాటు మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. విద్యార్థుల మధ్య సీఎం, మంత్రి కూర్చొని వారితో ముచ్చటించారు. తరగతి గదిలో బోధన, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## తప్పులు చేసి మాపై విమర్శలా..?

- వివేకా హత్యతో సంబంధం లేదని జగన్ అంగీకరించగలరా?: మంత్రి సంధ్యారాణి



అమరావతి: గత ప్రభుత్వంలో తప్పులు చేసి మమ్మల్ని విమర్శిస్తారా అని మంత్రి సంధ్యారాణి ప్రశ్నించారు. పదేపదే అబద్ధాలు ఆడటం మాజీ సీఎం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. వైకాపా హయాంలో బకాయిలుగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, డైట్ బిల్లులు తామే చెల్లించామన్నారు. భోజనం, యూనిఫాం, పుస్తకాలు, కాస్మోటిక్స్ పిల్లలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. "వివేకా హత్యతో సంబంధం లేదని మీరు అంగీకరించగలరా? తల్లి, చెల్లిని ఇంట్లోంచి గెంటేసింది మీరు కాదా? గిరిజనుల మరణాలపై శవ రాజకీయాలు చేస్తున్నారు. గిరిజనులను చులకన చేసి అబద్ధాలు మాట్లాడితే ఊరుకోం. పరకామణి కేసులో చోరీ జరిగింది రూ.75 వేలే కదా అని జగన్ అంటున్నారు. రూ.75 వేలు అయితే దొంగతనం చేయవచ్చా?" అని సంధ్యారాణి నిలదీశారు.

## తిరుమల కొండపై డ్రోన్ కెమెరా కలకలం



**తిరుమల:** తిరుమలలో డ్రోన్ కెమెరా కలకలం రేపింది. తితిదే మూడంచెల భద్రతను దాటుకొని ఓ భక్తుడు ఆ కెమెరాతో వచ్చాడు. అలిపిరి తనిఖీ కేంద్రం దాటి వచ్చి తిరుమలలోని శిలాతోరణం వద్ద భక్తులు, భద్రతా సిబ్బంది ఉండగానే దాన్ని ఎగురవేశాడు. గమనించిన భక్తులు.. విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే విజిలెన్స్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. డ్రోన్ కెమెరా ఎగురవేసిన వ్యక్తిని ప్రవాస భారతీయుడిగా గుర్తించారు. అందులో రికార్డయిన దృశ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. విచారణ అనంతరం అతడిని పోలీసులకు అప్పగిస్తామని తెలిపారు.

# విద్యార్థుల ప్రవర్తనే.. మన దేశ భవిష్యత్తు

- ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి.. దాన్ని వెలికితీయాలి: పవన్‌కల్యాణ్
- చదువే బలమైన ఆయుధం
- లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే ఉంది
- ఒకప్పుడు నాయకులు పాఠశాలల కోసం భూములు ఇచ్చేవారని.. ఇప్పుడు భూములు లాక్కోవడం వల్లే క్రీడా మైదానాలు లేకుండాపోయాయి



**వుదయం, చిలుకలూరిపేట :**

నేటితరం విద్యార్థుల ఆలోచనలు, ప్రవర్తనే మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి దాగి ఉంటుందని.. దాన్ని వెలికితీసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట శ్రీ శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ –టీచర్ మీటింగ్ (పీటీఎం)కు పవన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. చదువే బలమైన ఆయుధమని.. లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని పవన్ అన్నారు. గురువును దైవంగా భావించే సంస్కృతి మనదని చెప్పారు. పిల్లల జీవితాలను ఉపాధ్యాయులే ఎక్కువ ప్రభావితం చేస్తారన్నారు. పాఠశాలలో సరైన గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ లేని విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్.. పూర్తిస్థాయి గ్రంథాలయంతో పాటు 25 కంప్యూటర్లను తన సొంత ఖర్చుతో సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఆడుకునేందుకు సరైన గ్రౌండ్ లేదని విద్యార్థులు చెప్పడంతో అందుకు తగిన స్థలం చూడాలని విద్యాశాఖ

మిగతా 12లో

## జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలి

- తప్పు లేదన్నట్లుగా మాట్లాడడంపై అని మండిపాటు
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**వుదయం, నెల్లూరు**



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. శుక్రవారం నెల్లూరు వేదికగా మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడారు. తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు.టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు.

### శ్రీవారినే నిలువు దోపిడీ చేశావు..

'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని.. కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకార పూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరు' అని పేర్కొన్నారు.

# భవిష్యత్తులో పిల్లలు ఎక్కువగా ఉండే దేశం మనదే



- తక్కువ సమయమైనా ఇష్టపడి చదవాలి
- మెగా పీటీఎంలో సీఎం చంద్రబాబు

**వుదయం, భామిని:**

వినూత్న కార్యక్రమాలకు విద్యార్థులు ఎప్పుడూ ముందుండాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. పిల్లలకు చదువుతో పాటు ఆట, పాటలు కూడా ఉండాలన్నారు. విద్యార్థులు ఆడుతూపాడుతూ చదువుకోవాలని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు.

" పిల్లలకు తెలివివేటలు బాగా ఉన్నాయి. తక్కువ సమయమైనా ఇష్టపడి చదివితే బావుంటుంది. ప్రపంచంలో అన్ని దేశాల్లో జనాభా తగ్గిపోతున్న పరిస్థితి ఉంది. భవిష్యత్తులో పిల్లలు ఎక్కువగా ఉండే దేశం మనదే అవుతుంది. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా బలమైన పునాది వేసే కార్యక్రమమిది. పిల్లల బలాలు, బలహీనతలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. వారిలో లోపాలుంటే వెంటనే సరిచేయాలి" అని చంద్రబాబు సూచించారు.

# పాక్ సీడీఎఫ్‌గా ఆసిమ్ మునీర్

**ఇస్లామాబాద్ :**



పాకిస్థాన్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆదేశ ఆర్మీ అధిపతిగా పనిచేసిన ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ కు మరో ఉన్నత పదవి కట్టబెట్టింది. పాకిస్థాన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సిడిఎఫ్)గా ఆసిమ్ మునీర్‌ను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పాక్ అధ్యక్ష కార్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాక్ ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన మునీర్ పదవీ కాలం గత నెల 29తో ముగిసింది. మరోవైపు పాక్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాలను ఏకీకృతం చేసేందుకు పాక్ ప్రభుత్వం 27వ రాజ్యాంగ సవరణ ద్వారా సీడీఎఫ్ పదవిని సృష్టించింది. "ఏదేళ్ల కాలానికి ఏక కాలంలో సైనిక దళాల చీఫ్‌గా వ్యవహరించేందుకు సీడీఎఫ్ పదవికి ఆసిమ్ మునీర్‌ను నియమించాలని పాక్ ప్రధాని సమర్పించిన సిఫార్సును అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ఆమోదించారు" అని అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన మునీర్ ఈ ఏడాదే అరుదైన ఫీల్డ్ మార్షల్ హోదాను పొందారు. ఇది అత్యున్నత సైనిక హోదా. పాక్ చరిత్రలో ఇంతకుముందు జనరల్ అయూబ్ ఖాన్‌కు మాత్రమే ఫీల్డ్ మార్షల్ హోదా లభించింది. తాజాగా ఇప్పుడు సీడీఎఫ్ అయ్యారు. ఈ నియామకంతో పాక్‌లో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా మునీర్ నిలవనున్నారు. న్యాయపరమైన విషయాల్లో అధ్యక్షుడితో సమానంగా రక్షణ పొందనున్నారు. ఆయన్ను ప్రాసిక్యూట్ చేసే అవకాశం కూడా ఉండదు. ఐదేళ్ల పాటు ఈ పదవిలో మునీర్ కొనసాగనున్నారు.

### సందిగ్ధం మధ్యే నోటిఫికేషన్

సీడీఎఫ్‌గా ఆసిమ్ మునీర్‌ను ప్రకటించడానికి ముందు పలు ఊహాగానాలు వచ్చాయి. ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ కావాలనే ఈ నియామకాన్ని ఆలస్యం చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ప్రభుత్వం, సైన్యం మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు పలు ఊహాగానాలు వెలువడ్డాయి.

## మీ నిస్సహాయతకు సాధారణ పౌరులే మూల్యం చెల్లిస్తున్నారు

- ప్రభుత్వ గుత్తాధిపత్యమే కారణం
- ఇండిగో విమాన సర్వీసులపై రాహుల్ ఫైర్
- ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరపాలని ప్రతిపక్షాల డిమాండ్



**వుదయం, ఢిల్లీ :**

దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సర్వీసుల్లో అంతరాయం కొనసాగుతుంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రభుత్వ గుత్తాధిపత్యమే దీనికి ప్రధాన కారణమంటూ ఆయన ఆరోపణలు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రభుత్వ గుత్తాధిపత్యమే ఇండిగో విమానాల రద్దు, ఆలస్యాలకు ప్రధాన కారణాలన్నారు. ఎప్పటిలాగానే ఈ నిస్సహాయతకు సాధారణ పౌరులే మూల్యం చెల్లిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఇలాంటివి మరోసారి జరగకుండా ఉండేందుకు విమానయాన రంగంతో సహా అన్నింట్లోనూ న్యాయమైన పోటీ ఉండాలని పిలుపునిచ్చారు. మ్యాచ్‌ఫిక్సింగ్, గుత్తాధిపత్యాలు కాదంటూ మండిపడ్డారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. శివసేన యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది రాజ్యసభలో పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకు నోటీసులు ఇచ్చారు.

## 400 విమాన సర్వీసులు రద్దు

- అయోమయంలో ఇండిగో సేవలు


**ఢిల్లీ :**



ఇండిగో విమానాల్లో అంతరాయం వల్ల దేశవ్యాప్తంగా అనేకమంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టులో చిక్కుకుపోయి తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. విమానాశ్రయాల కార్యకలాపాలు కూడా దెబ్బతిన్నాయన్నారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. గత మూడు రోజులుగా ఇండిగో విమానాల సర్వీసుల్లో గందరగోళం కొనసాగుతుంది. నిర్వాహణలోపాల వల్ల అనేక విమానాల రద్దు, ఆలస్యం కావడంతో ప్రయాణికులు ఎయిర్‌పోర్టులోనే పడిగాపులు కాస్తున్నారు. శుక్రవారం కూడా మరో 400కి పైగా విమాన సర్వీసులను రద్దు చేసింది.

## రెండు దేశాల మధ్య నమ్మకం అనేది ఒక గొప్ప బలం

**మేం తటస్థం కాదు.. శాంతి పక్షం: పుతిన్‌కు నరేంద్ర మోడీ స్పష్టీకరణ**



**వుదయం, ఢిల్లీ :**

భారతదేశం తటస్థంగా లేదని శాంతిపక్షాన ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. పుతిన్, రష్యా ప్రతినిధి బృందాన్ని స్వాగతించిన ఆయన.. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన దగ్గరి నుంచి తమ రెండు దేశాలు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి ప్రతి విషయాన్ని తమకు వెల్లడించారని, పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచిందని మోదీ ఈ భేటీ సందర్భంగా వెల్లడించారు. చర్చలు, శాంతియుతంగా వివాదాల పరిష్కారంపై భారత్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. రెండు దేశాల మధ్య నమ్మకం అనేది ఒక గొప్ప బలంగా ఉందని పేర్కొన్నారు. దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, ఇరువురం కలిసి ప్రపంచాన్ని ఆ మార్గంలో నడిపిద్దామని వ్యాఖ్యానించారు. ఇటీవలికాలంలో జరుగుతోన్న ప్రయత్నాలతో ఈ ప్రపంచం మరోసారి శాంతి దిశగా తిరిగి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. తమ చిరకాల స్నేహం.. పుతిన్ వ్యూహాత్మక విజన్‌ను ప్రతిబింబిస్తోందన్నారు.

### ఫార్చ్యూనర్‌లో మోదీ, పుతిన్

ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడారు. భారత్, ప్రధాని మోదీ నుంచి లభించిన ఆత్మీయ స్వాగతం గురించి ప్రస్తావించి, కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు దేశాల బంధం దశాబ్దాల క్రితమే పెనవేసుకుందన్నారు. ఉక్రెయిన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించిన వివరాలను భారత్‌తో షేర్ చేసుకున్నామని అన్నారు.

## ఈఏడి పత్రాలు ఇక తప్పనిసరి

**హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులపై వెట్టింగ్**

శరణార్థులు, ఆశ్రయం పొందాలనుకునేవారు, గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నవారు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ కార్డ్ (ఈఏడి ) కింద అనుమతులు జారీ చేస్తారు. దీనికి అయిదేళ్ల కాలవ్యవధి ఉండేది. తాజా సవరణలతో దాన్ని 18 నెలలకు కుదించారు. భద్రతా కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూఎస్‌సీఐఎస్ తెలిపింది. ఇటీవల అధ్యక్ష భవనానికి సమీపంలో ఇద్దరు నేషనల్ గార్డులపై ఓ దుండగుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశంలోకి వలస వచ్చేవారిపై కఠిన సమీక్షలు అవసరమని ట్రంప్ పరిపాలనా యంత్రాంగం భావిస్తోంది. ఈ క్రమంలోనే వర్క్ పర్మిట్ల కాలవ్యవధిపై నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.



ఈఏడి అంటే.. ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ అనేది ఓ వ్యక్తికి నిర్దిష్ట కాలవ్యవధి వరకు అమెరికాలో పని చేసేందుకు అధికారం ఉందని నిరూపించే పత్రం. ఇది ఉంటేనే వలసదారులు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు అనుమతులు లభిస్తాయి. గ్రీన్‌కార్డు పెండింగ్‌లో ఉన్నవారు, వారి జీవిత భాగస్వాములు, పిల్లలు, ఎఫ్–1, ఎం–1 వీసాలపై వచ్చే విద్యార్థులు, డిపెండెంట్ వీసాలపై వచ్చేవారు అమెరికాలో ఉద్యోగం చేయాలనుకుంటే ఈ ఈఏడి పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.



## వుదయం సంపాదకీయం

# రూపాయి ఎందుకు క్షీణిస్తోంది?

డాలర్ పడిపోతున్న తరుణంలో ఆ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోవడం అంటే ఆర్థిక దారుణమేనా? డాలర్ బలంగా ఉండి అన్ని దేశాల కరెన్సీలు పడిపోతున్నాయి, ఆ క్రమంలో మన రూపాయి కూడా పడిపోతోందని అనుకున్నా ఒక అర్థం ఉంది.కానీ డాలర్ పతనం అవుతున్నా, మన రూపాయి విలువ పెరగక పోవడాన్ని ఏ విధంగా చూడాలి? అన్నదే చర్చగా ఉంది. అసలు ఈ విలువ పతనానికి కారణాలు విశ్లేషించడానికి ఆర్థిక నిపుణులకు ధైర్యం చాలడం లేదు. యూపీఏ హయాంలో మన్మోహన్ వంటి ఆర్థిక నిపుణుడు ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో.. రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకుకు రంగంలోకి దింపి విదేశీ కరెన్సీ విక్రయాలు చేసి రూపాయిని కాస్త బలం పుంజుకునేలా చేశారు. కనీసం పడిపోకుండా ఆపే ప్రయత్నం చేశారు. కానీ ప్రస్తుతం అలాంటి విధానాలను పట్టించుకోవడం లేదు. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపారాలపై ప్రభావం చూపిస్తోంది. పాలకుల వద్ద దీనికి పరిష్కారం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని కొలిచే కీలక సూచీలో ఒకటి కరెన్సీ విలువ. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్ల ఒత్తిడికి, దేశీయ విధాన పరమైన వైఫల్యాలకు, రాజకీయ-ఆర్థిక అనిశ్చితులకు రూపాయి బలి అవుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది. మొన్న రూపాయి విలువ భారీగా పతనం అయింది. డాలర్‌తో పోలిస్తే 90 రూపాయలు క్షీణించి ఆల్ టైం రికార్డ్‌గా నమోదైంది. ఇది మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు.

అయినా మన పాలకులు రూపాయి ఎందుకు పడిపోయిందో గుర్తించి కట్టడి చేయాలని ఎందుకు అనుకోరు? విదేశీ మదుపుదారులు స్టాక్, రుణ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. వారిని ఇతర చోట్లకు తరలిస్తున్నారు. వారంతా డాలర్ల రూపంలోనే లావాదేవీలు చేస్తారు కాబట్టి డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతోంది. ట్రంప్ బెదిరింపులు, వాణిజ్య పోరు వంటి అనేక సమస్యలు కూడా పలు దేశాల కరెన్సీల విలువ పతనానికి కారణం అవుతున్నాయి. మనపైనా అదే ప్రభావం చూపిస్తోంది. రూపాయి పతనాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్బీఐ చెబుతున్నప్పటికీ అవన్నీ ఉత్తుత్తి ప్రయత్నాల్లే.. గతంలో రూపాయి పతనం అయిన ప్రతిసారి రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగి ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లలో రిలీజ్ చేసి రూపాయి విలువ పతనం కాకుండా కాపాడేది. ఈ ఏడాది ఆగస్టు నాటికి ఆర్బీఐ మార్కెట్‌లో ఫారిన్ ఎక్స్ఛేంజ్‌ను విడుదల చేసే మొత్తం 11 బిలియన్ డాలర్లకు పడి పోయింది. ఆర్బీఐ విధానాన్ని పరోక్షంగా ప్రభుత్వ విధానంగా చెప్పుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్బీఐ దగ్గర 684 బిలియన్ డాలర్ల ఫారిన్ ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి. అయినా ఆర్బీఐ ఇప్పుడు జోక్యం చేసుకోవడం లేదు. ఈ రూపాయి విలువ పతనంలో ఆర్బీఐ చర్యలు తీసుకోలేక చేతులు ఎత్తేసింది. ఈ ఏడాది అక్టోబర్ 27తో పోలిస్తే ఇండియన్ రూపీ 3.5 శాతం పడిపోయింది. రూపాయి పతనం చెందుతున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం రివర్స్‌లో ఆలోచిస్తుంది. నిర్మలా సీతా రామన్ రూపాయి బలహీనపడడం కాదు, డాలర్ బలహీన పడుతుందని ప్రకటించారు. పైగా మన దేశ ఎకానమీ ఫండమెంటల్స్ బలంగా ఉన్నాయి. గ్లోబల్ పరిస్థితుల వలన రూపాయి పడిపోతున్నదని వాదిస్తున్నారు. అదే నిజమైతే గ్లోబల్ గా డాలర్ పరిస్థితి బాగా లేదు. డాలర్ కూడా పతనం చెందుతుంది. మరి ఇలాంటి సందర్భంలో మన రూపాయి విలువ ఎందుకు పడిపోతుందో చెప్పకుండా దాట వేస్తున్నారు. డాలర్‌తో పోల్చినప్పుడు ఇతర దేశాల కరెన్సీ పెరుగుతుంటే, డాలర్ తగ్గుతుంటే ఇండియా రూపాయి మాత్రం ఎందుకు తగ్గుతోంది? దీని ప్రభుత్వం ఎందుకు ప్రస్తావించడం లేదు. ఎగుమతులు చేసే దాల్లర్ల రావు, దాలర్, సంపాదిస్తున్న దానికి ఖర్చు పెడుతున్న దానికి ఇన్ బ్యాలెన్స్ వల్లన డిమాండ్ సప్లై మిస్ మ్యాచ్ అయ్యి రూపాయి పతనం చెందుతుంది. ఈ అసమతుల్యత వల్ల కూడా రూపాయి పతనం అవుతోంది. డాలర్ విలువ పెరుగుతున్న ప్రతిసారీ, భారత్ చెల్లించాల్సిన ఇంధన బిల్లులు అమాంతం పెరుగుతాయి. దాని ప్రభావం పెట్రోల్, డీజిల్ ధరల రూపంలో ప్రజల జేబులకు నేరుగా తాకుతుంది. ట్రాన్స్‌పోర్టు ఖర్చు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మరింత ముదురుతుంది. కూరగాయల నుంచి నిర్మాణ సామగ్రి వరకు అన్ని రంగాల ధరలు పైకెక్కుతాయి. రూపాయి పతనం ఒక సంఖ్య మార్పు కాదు. దేశ ప్రజల మీద అదనపు భారం పడుతుంది. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపారాలపై ప్రభావం చూపిస్తోంది. సామాన్యులకు జేబు గుల్ల అవుతుంది. దిగుమతుల మీద ఆధారపడిన వస్తువుల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి. దానివల్ల వాటి రేట్లు పెంచాల్సి వస్తుంది. రూపాయి పతనం వలన ద్రవ్యోల్బణం, దాంతో ధరల పెరుగుదలకు దారితీస్తుంది కొనుగోలు శక్తి తగ్గుతుంది. బలహీనమైన రూపాయి కారణంగా దిగుమతులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. ఆ స్థాయిలో ఎగుమతులు లేకపోవడంతో లోటు భారీగా పెరుగుతోంది. దీనికితోడు ఉపాధి అవకాశాలు కుదించుకుపోవడం, తలసరి ఆదాయం పెరగకపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు పైపైకే పోతుండటం, జీవన ప్రమాణాలు పడిపోవడం వంటి మోదీ ప్రభుత్వ విధానాల ఫలితాలు కూడా దేశీయ ఆర్థిక రంగాన్ని మరింత సంక్షోభం వైపు నెడుతున్నాయి. ఈ విధానాలను ప్రతిఘటించి, ప్రత్యామ్నాయం వైపు మళ్లడమే అన్ని సమస్యలకు పరిష్కారం.

## కులవ్యవస్థను ధిక్కరించిన ధీశాలి



స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో ''భామ్ జయంతి'' లేదా ''సమానత్వ దినం'' పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు. 14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు.

29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.

భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతి రూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి ''బాబా సాహెబ్'' అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి ''బహిష్కృత్ హితకరిని సభ'' అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు.

దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మేధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు. అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం.

కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను ఆర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది, పేద యువతకు ప్రేరణను నింపుతున్నది.

# ట్రాన్స్‌జెండర్లు కూడా మనుషులే..!



ఇటీవల సోషల్ మీడియాలో ట్రాన్స్‌జెండర్లు గృహప్రవేశం చేసుకుంటున్న ఒకతన్ని డబ్బులు డిమాండ్ చేసి, ఇవ్వనందుకు అతని తల పగలగొట్టినరని చూశాను. అయితే ఆ వీడియో కింద కామెంట్లు చేసిన వారిని చూస్తే మనలో కోపం మాత్రమే కాదు, సమాజం ఎంత వెనుకబడి పోయిందో అర్థమయ్యేలా చేస్తున్నాయి.. తప్పు చేసిన వ్యక్తిని తప్పుపడితే తప్పులేదు. కానీ ఆ ఒక్క సంఘటనను కారణంగా తీసుకుని ఒక మొత్తం వర్గాన్ని అవమానించడం, తిట్టేయడం, అమానవీయంగా మాట్లాడటం మాత్రం మన వైఫల్యం. ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్ల విషయంలో ఈ ద్వేషం చూస్తే హృదయం రగిలిపోతుంది. వారి జీవితం, వాళ్లు పడే అవమానం, చిన్నప్పటి నుంచే ఎదుర్కొనే బాధలు మామూలు కాదు.. వాళ్ల జీవితంలో ప్రతి మెట్టూ పోరాటమే.. నేను వాళ్లు చేసిన పనిని సమర్థించడం లేదు కానీ మనం ఎట్లా ఆలోచించాలి అనేదే ప్రశ్న. చాలామంది.. వాళ్లు ఎందుకు అడుక్కుంటారు, ఏదో ఒక పని చేసుకోవచ్చు కదా? అంటున్నారు.. ఒకవేళ అడుక్కున్నా, వారు ఎందుకట్ల డిమాండ్ చేస్తరు.. ఎందుకట్ల అసహ్యంగా ప్రవర్తిస్తరు అని తిట్టుకుంటరు.. నిజమే వారు ఉద్యోగం చేయాలంటే చదువుకోవాలి. కానీ వారికి 10, 12 ఏళ్లు వచ్చేసరికి వాళ్ల ప్రవర్తనను చూసి స్కూల్లో తోటి పిల్లలు వెక్కిరించడం, వాళ్ల శరీరంలో జరిగే మార్పులను అర్థం చేసుకోలేక ఎదుటి వాళ్లు వెక్కిరిస్తే ఏం సమాధానం చెప్పాలో తెలియక ఆ చిన్నపిల్లలు ఎంత బాధ పడతారో ఒకసారన్న ఆలోచించారా? ఇంట్లో తల్లిదండ్రులు సైతం వారిని అర్థం చేసుకోకుండా అవమాన కరంగా ఫీల్ అయ్యి వీళ్లనే విసుక్కొని, తిట్టి, కొట్టి ఎంత హింసిస్తారో తెలుసా? ఇలాంటి పరిస్థితుల్లో వాళ్లు చదవ గలుగుతారా? ఇదంతా హైయ్యర్ ప్రైమరీ స్కూల్‌లోనే. ఇంక హై స్కూల్, కాలేజీ వయసు వచ్చేసరికి వాళ్లు ఏందో వాళ్లకు అర్థమయ్యి అమ్మాయిల్లాగా తయారవుతే తల్లిదండ్రులే అసహ్యించుకొని ఇంటి నుంచి వెళ్లిపోయేటట్టు చేస్తరు.. ఒకరినో ఇద్దరినో అర్థం చేసుకున్నా, మన స్కూల్, కాలేజీలు వీళ్లను చదవనిస్తాయా? ఇంక బతకడానికి వాళ్లకున్నది.. చిన్న చితకా పనులు చేయడం, అడుక్కోవడం లేదా వేశ్య వృత్తి చేయడం. వాళ్ల మొహం చూడడానికే ఇష్టం లేనప్పుడు, వాళ్లకు పని ఎవరిస్తారు? పని దొరకక అడుక్కుంటే, ఎంతమంది డబ్బులిస్తారు? దీంతో గతిలేక వారు మనల్ని ఇబ్బంది పెట్టే చేష్టలు చేసి ఎట్లో ఒకట్ల వాళ్లు డబ్బులు సంపాదించుకుంటారు. అది కూడా కుదరనప్పుడు బెదిరించడం, దబాయించడం చేస్తారు.. ఇది కుదరని వాళ్లు వేశ్య వృత్తి చేస్తారు. మరిక్కడ తప్పెవరిది? అట్ల పుట్టడం వాళ్ల తప్పు కాదు. ఆడ మగ పుట్టినట్టే వాళ్లు కూడా ప్రకృతి సహజంగా పుట్టారు. కాకపోతే వాళ్లు అల్పసంఖ్యాకులు కాబట్టి వివక్షకు గురవు తారు. వాళ్లని మామూలు మనుషుల్లాగా యాక్సెప్ట్ చేయకుండా, చదువుకోనివ్వకుండా, పనులివ్వకుండా ఉన్నంతవరకు వాళ్లను తిట్టే హక్కు ఎవరికీ లేదు. వారిపై ఈ వివక్షను తగ్గించాలంటే, తల్లిదండ్రులు.. పిల్లలకు చిన్నప్పటి నించే వాళ్లు కూడా మామూలు మనుషులేనన్న స్పృహ కలిగించాలి. పాఠ్య పుస్తకాల్లో సెక్స్‌కి తోడుగా జెండర్ గురించి కూడా పూర్తి అవగాహన కలిగించాలి. వాళ్ల తల్లిదండ్రులను కూడా కౌన్సెలింగ్ చేయాలి. వాళ్లని మామూలు మనుషులుగా చూడటం జనాలకు అలవాటవ్వాలి. దానికోసం వాళ్లకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. వారికి స్కూల్‌లో, కాలేజీల్లో, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉండాలి. ఉద్యోగాలు కల్పిస్తున్న ప్రైవేట్ సంస్థలకు ప్రభుత్వాలు రాయితీలు కల్పించాలి. అలాగే వాళ్ల కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థలను ఎక్కువ ప్రోత్సహించాలి. ఇవన్నీ మొదలు పెట్టడానికే కొన్నేళ్లు పడుతుంది. మొదలుపెట్టిన తర్వాత మామూలైపోయి సమాజంలో కలిసి పోవడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుంది. కానీ మొదలు పెట్టడం ముఖ్యం. చిన్నప్పుడు దొంగతనం చేసి, పెద్దగైనాక గజదొంగగా మారిన సినిమాలు తీస్తే ఆ క్యారెక్టర్‌ని సింపతితో ఆద రిస్తారు కానీ, లేత వయసు నుంచే అందరి చేత వివక్షకు, దూషణలకు గురై, బతకడానికి గతి లేక ఇలాంటి పనులు చేసే మనుషులను సోషల్ మీడియాలో తన్ని తరిమేయాలని, వీలైతే ఉరి తీయాలని జనాలు కామెంట్స్ పెట్టడం విషాదం. వాళ్లు కూడా మనుషులే, మానవత్వానికి అర్హులే.. ప్రకృతి వైవిధ్యాన్ని మాత్రమే సృష్టిస్తుంది. మనుషులే వివక్షను సృష్టిస్తారు.

# కార్మిక చట్టాల ప్రక్షాళన నిజమెంత?

కొత్తగా ప్రారంభించిన టాల్కం పౌడర్ కంపెనీ యాడ్‌లాగా 29 కార్మిక చట్టాలు ముసలివైపోయాయి. కాబట్టి వాటి స్థానంలో ఈ నాలుగు కొత్త 'కోడ్'లను ముస్తాబు చేసినట్లు సర్కార్ వారి ప్రవచనాలను ప్రతిధ్వనిస్తున్నారు. దాని పొట్ట విప్పి చూస్తే లోపల ఎన్ని పురుగులున్నాయో, వారి వాదన ఎంత బోలైనదో తెలుస్తుంది. ప్రధాన విషయమేమిటంటే, ''పాశ్చాత్య ఆలోచనలను'' మోడీ సర్కార్ ప్రక్షాళన చేసిందని అధికారగణం చెప్పేది కేవలం 'మనువు' కోసమే! లేబర్ కోడ్‌లు అమలైన తర్వాతుండే మన పరిస్థితే నేడు పశ్చిమ దేశాల్లో, వాటికి పశ్చిమానున్న అమెరికాలో ఉండేది. ప్రజాస్వామ్య దేశాలని వాటికున్న ''టాగ్‌లైన్'' వల్లా, విస్తారంగా కార్మికులు పాల్గొనేలా చేయగలగడం వల్ల కొన్ని హక్కులు సాధించుకోగలుతున్నారు. నిలబెట్టుకోగలుగుతున్నారు. ప్రభుత్వ అధికార్లు ప్రభుత్వం చెప్పినట్లే వినాల్సి రావచ్చు. అంత మాత్రం చేత సాష్టాంగ పడాల్సిన పనిలేదు. ఇటువంటి ఒక 'వకాల్తాదారు' గురించి రెండు మాటలు. పాలకులతోపాటు ఇటువంటి ఛోటా, బడా అధికారులంతా కలిసి ఎంతోమంది కార్మికులకు కుతర్కం బోధిస్తున్నారు. మను ధర్మమనేది మనందరి ధర్మంగా అర్థం చేయించాలని చూస్తున్నారు. 1980 దశకం చివరిలో ఇద్దరు, ముగ్గురు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) ఐఏఎస్ అధికారులైన లేబర్ కమిషనర్లు తమది కార్మిక శాఖే గాని యజమానులశాఖ కాదని బల్లగుద్ది చెప్పి మరీ కార్మికుల పక్షాన నిలబడ్డ తీరు ఈ రచయిత సొంత అనుభవం. ఉదారవాద విధానాల రాకతో ఈ స్థితి లేకుండా పోయింది. మోడీ సర్కార్ 'పాశ్చాత్య ఆలోచనల'ను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ లేబర్ కోడ్‌లు తెచ్చిందట! కార్మికోద్యమాల గురించి అలాంటి నిరక్షరాశ్యులైన అధికారులకు తెలుస్తుందని అనుకోలేం! చరిత్ర గురించిగాని, కనీసం భూగోళం గురించిగాని వీరికి తెలియకపోవడం మన ప్రారబ్ధం! పారిశ్రామిక విప్లవం తరువాత క్రమంగా ఆధునిక పరిశ్రమలు వెలిసింది ఐరోపాలోనే. అంటే మనకి పశ్చిమానే! తమ ఉపాధిని దెబ్బతీసే (కార్డింగ్) యంత్రాల విధ్వంచేసిన 'లుడ్డైట్' ఉద్యమం దాదాపు అర్ధశతాబ్దం పాటు కుదిపేసింది ఇంగ్లండ్‌ని! తమ సీఆర్‌పీసీని సవరించి మరీ యంత్ర విధ్వంసాన్ని కూడా ఉరిశిక్ష కేటగిరీలో చేర్చింది. డజన్ల మంది ఆ ఉపాధి పోయిన కార్మికులను ఉరేసింది. కార్మికులు సుదీర్ఘ మిలిటెంటు పోరాటాలు జరిపి రక్తమోడ్చారు. చట్టాలు సాధించారు. ఆ పశ్చిమాదినే! ఆ తర్వాత తమ ప్రధాన శత్రువులు యంత్రాలు కాదు, యంత్ర యజమానులని కార్మిక వర్గం గుర్తించింది ఆ పశ్చిమాదినే! 8 గంటల పని దినం కావాలని పోరాడితే అనేక మంది బలైంది మనకి పశ్చిమానున్న అమెరికాలోనే! ఆస్తితో సంబంధం లేకుండా సార్వత్రిక ఓటు హక్కు కావాలని దాదాపు 30 ఏండ్లు పోరాడి అమల్లోకి తెచ్చుకుంది ఇంగ్లండులోని 'ఛార్టిస్టు' ఉద్యమం. అందుకే లాలాలజపతి రాయైనా, బాలగంగాధర తిలక్ అయినా ఆ పోరాట స్ఫూర్తితోనే మన దేశంలో కార్మిక హక్కుల కోసం పోరాడారు.

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మన దేశంలో పారిశ్రామికీకరణ వేగంగా విస్తరించింది. ఏ శిక్షణాలేని వారిని నేరుగా పొలాల్నుండి తెచ్చి ఫ్యాక్టరీల్లో రిక్రూట్ చేసుకున్నారు. ప్రమాదాల్లో అంగ వైకల్యామో, మరణాలో సంభవించేవి. పరిహారం కోసం పెద్దఎత్తున పోరాటాలు జరిగాయి. పర్యవసానంగా వర్క్‌మెన్ కాంపెన్సేషన్ చట్టం (1923) వచ్చింది. దీనికి స్ఫూర్తి ఇదే పేరుతో ఇంగ్లండులో ఉన్న 1897 నాటి చట్టం, జర్మనీలోని సాంఘిక బీమా చట్టాలు. అందుకే భారత కార్మిక వర్గం పడమటికి చూసింది. చూసి నేర్చుకుంది. నేర్చుకుని పోరాడింది. బుడిబుడి నడకల భారత కార్మికోద్యమం సాధించిన మొదటి కార్మిక చట్టం అది. ఒక్క పడమటి కేంటి, కార్మికవర్గ పోరాటాలు విజయం సాధించిన దిక్కుకెల్లా భారతదేశ కార్మికవర్గం చూసింది. కార్మికవర్గమే అధికారంలోకి వచ్చిన సోవియట్ వైపు రవీంద్రనాథ్ టాగూర్ నుండి నెహ్రూ వరకూ ఆ కార్మికవర్గ రాజ్యం వైపే ఆశతో చూశారు. 1920 ఏఐటియుసి ఆవిర్భావ సభలో లాలాలజపతిరాయి ప్రారంభోపన్యాస పాఠం చదివిన వారికి ఆయన మీదా అప్పుడే పుట్టిన సోవియట్ కార్మికవర్గ రాజ్య ప్రభావముందని తెలుసుకోగలరు. ఆయన నిర్దిష్టంగా సోవియట్ పేరు ఎత్తకపోయినా, 'ప్రాచీన భారత వర్ష' లాంటి మాటలు వాడినా మనుధర్మం గురించో, శుక్రనీతి గురించో మాట్లాడలేదు. స్పష్టమైన వర్గభాషే లాలాజీ వాడారు. భారతీయ పెట్టుబడి కార్మికుల ప్రయోజనాలు పట్టించుకోకుండా, వారి పేదరికం పట్టించుకోకుండా, వారి పిల్లల చదువుగురించి పట్టించుకోకుండా ఉంటే ప్రజల మద్దతు దొరకదు. 'దేశభక్తి' గురించి చేసే ఉపన్యాసాలన్నీ నిరుపయోగ మవుతాయి అన్నారు లజపతిరాయి. అందుకని, మైడియర్ కార్మికశాఖాధికారీ! మీరు 'ప్రక్షాళన' చేయాలనుకుంటున్నది ఏ పాశ్చాత్య ఆలోచనలను? మీకు అర్థం కావాల్సింది మరో ముఖ్యమైన పాయింటుంది. మోడీ అండ్ కో కూడా తమ స్ఫూర్తి కోసం, పశ్చిమ దిక్కుకే చూస్తున్నారు. అయితే ఆ చూపు 'ఫ్యూరర్' జర్మనీ వద్దా, బెనిటిలో ముస్సోలినీ వద్దే ఆగిపోయాయి. మోడీకి వారిద్దరూ ఆదర్శమూర్తులు. ముస్సోలినీ ఖాకీ నిక్కర్లు, హిట్లర్ గ్యాస్ ఛాంబర్లు అనుసరణీయ నమూనాలు. అటువంటి 'పాశ్చాత్య ఆలోచనలను' భారత కార్మికవర్గం ప్రతిఘటిస్తుంది. కార్మికశాఖ అధికారులు కొందరు తమ మెదళ్లను కోల్డ్ స్టోరేజీలో పెట్టి ప్రభుత్వ 'కమాండ్లను' మాత్రం 'రిసీవ్' చేసుకునే రోబోల్లాగా ప్రవర్తిస్తున్నారు. 'ఏఐ' కాలంలో ఉన్నాం కదా! కనీస వేతనాలను నిర్ధారించారట! అవి గౌరవప్రదమైన జీవనానికి దారితీస్తాయట! సకాలంలో వేతనాలు, బోనసులు చెల్లిస్తారట. ఆశ్చర్యకరమైన విషయమేమంటే వాళ్లే తుమ్మి, వాళ్లే శతాయిస్సు అనుకోవడం చూస్తే దేంతో నవ్వాలో తెలీడం లేదు. కేంద్రం నిర్ణయించిన జాతీయ స్థాయి కనీస వేతనం కన్నా తక్కువ ఏ రాష్ట్రంలో ఇవ్వకూడదట! నేషనల్ ఫ్లోర్ లెవెల్ మినిమమ్ వేజ్ రోజుకి రూ.178. అంటే నెలకు రూ.5,340. ఒక కార్మికుడి కుటుంబంలో నలుగురు సభ్యులుంటే రోడ్డు పక్కన బండి మీద రెండు పూటలా ఒక్క ప్లేటు ఇడ్లీ తిన్నా నెలకు రూ.8,400 అవుతుంది. ఇడ్లీలు మాత్రమే తినే కార్మికులు ఏమి చాకిరీ చేయగలరు? వారి పిల్లలు ఏమి చదువులు చదువగలరు. ఏ రాష్ట్రమూ ఆ రూ.178 కంటే తక్కువియ్యకూడదంటే రూ.180 ఇచ్చినా అంతకంటే ఎక్కువే కదా?! వాస్తవానికి 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (1957)లో నిర్ణయించిన వేతనానికి ఒక పునాది ఉంది. ఆ తర్వాత రాప్టకాస్ బ్రెట్ట్ కేసులో 'సుప్రీం' తీర్పునకు ఒక అర్థముంది.

ఇపుడీ రూ.178కి పునాదేమిటో ఆ 'బ్రహ్మదేవుడికే' తెలియాలి. ఇదంతా గౌరవప్రదమైన జీవితానికి ఎలా దారితీస్తుందో ఆ కార్మిక శాఖ అధికారికే తెలియాలి. ఓవర్‌టైమ్ వేతనం రెట్టింపు కట్టివ్వాలని ఇపుడేదో ఈ కోడ్‌లలో ఉన్నట్టు చెప్పడం మరీ ఆశర్యం. ఇప్పటికే ఉన్న ఈ రూల్‌ను ఎన్ని యాజమాన్యాలు అతిక్రమించడం లేదు? వారికేమి శిక్షలు విధించారో అటు కేంద్ర సర్కారు వద్దగాని, ఇటు భజన చేసే

## భారత రాజ్యాంగ పితామహుడు - డా: బి ఆర్ అంబేద్కర్

స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో "భామ్ జయంతి" లేదా "సమానత్వ దినం" పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు. డాక్టర్: బి ఆర్ అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం:

14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు.

భారత రాజ్యాంగ పితామహుడు:

భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.

అసాధారణ సామాజిక కార్యకర్త అంబేద్కర్: భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి "బాబా సాహెబ్" అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి "బహిష్కృత్ హితకరిని సభ" అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు. దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మేధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు. అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం. కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను ఆర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది, పేద యువతకు ప్రేరణను నింపుతున్నది.

# ఉప్పు సత్యాగ్రహంలో తొలి భారతీయ మహిళ ఆచంట రుక్మిణమ్మ

*డిసెంబర్ 6...ఆచంట రుక్మిణమ్మ (రుక్మిణీ లక్ష్మీపతి) వర్ధంతి*

.................................

.ఆచంట రుక్మిణమ్మ, రుక్మిణీ లక్ష్మీపతి పేరుతో ప్రసిద్ధి చెందిన ఆమె, భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ మహిళా యోధురాలిగా, సామాజిక సేవకురాలిగా, మరియు రాజకీయ నాయకురాలిగా తన స్థానాన్ని ఏర్పరచుకున్నారు. సామాజిక న్యాయం, మహిళా సాధికారత, ఆరోగ్య పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైంది.

**ప్రారంభ జీవితం**

రుక్మిణీ లక్ష్మీపతి 1892 డిసెంబర్ 6న, తమిళనాడులోని మధురైలో జన్మించారు.

ఆమె ఒక జమీందారీ కుటుంబంలో పుట్టి పెరిగారు. చెన్నైలోని ప్రెసిడెన్సీ గర్ల్స్ స్కూల్‌లో చదువుకొని, మద్రాసు క్రైస్తవ కళాశాల (మద్రాసు క్రిస్టియన్ కాలేజీ) నుండి బి.ఎ డిగ్రీ పొందారు. రుక్మిణీ లక్ష్మీపతి వివాహం లక్ష్మీపతితో జరిగింది, ఈ కారణంగా ఆమె పేరు "రుక్మిణీ లక్ష్మీపతి"గా మారింది.

**స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్ర...**

మహాత్మా గాంధీ, సరోజినీ నాయుడు, రాజగోపాలాచారి వంటి నేతల ప్రభావంతో రుక్మిణీ లక్ష్మీపతి స్వదేశీ ఉద్యమంలో చేరారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న మొదటి భారతీయ మహిళగా చరిత్రకెక్కారు. ఈ సందర్భంగా ఆమె అరెస్ట్‌కు గురయ్యారు. ఖాదీ వాడకాన్ని ప్రోత్సహిస్తూ, విదేశీ వస్త్రాలపై బహిష్కరణ ఉద్యమాన్ని విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు.

**రాజకీయ ప్రస్థానం**

1923లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.1934లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నికయ్యారు.

**సామాజిక సేవ మరియు సంస్కరణలు**

బాల్యవివాహాల రద్దు, స్త్రీ విద్యావృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ సమాజంలో స్త్రీలకు కొత్త ఆశలు నింపారు. నిరుపేదల కోసం ఆస్పత్రులు, విద్యాసంస్థలు నెలకొల్పడంలో ముఖ్య పాత్ర పోషించారు.

**ముఖ్య ఘట్టాలు**

ఉప్పు సత్యాగ్రహంలో తొలి భారతీయ మహిళగా, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమంలో తొలి మహిళగా అరెస్టైన రుక్మిణీ లక్ష్మీపతి పేరు చరిత్రలో నిలిచి పోయింది. తమిళనాడు రాజకీయాల్లో తొలి మహిళా నేత: మద్రాసు శాసనసభకు ఎన్నికైన మొదటి మహిళల్లో ఒకరు. చేనేత మరియు ఖాదీ పరిశ్రమల అభివృద్ధికి విశేష కృషి చేశారు.


**మరణం**

1951లో రుక్మిణీ లక్ష్మీపతి మరణించారు. కానీ ఆమె విజయాలు, సాధనాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. చెన్నైలోని ఎగ్మోర్ ప్రాంతంలో ఉన్న మార్షల్ రోడ్డుకు ఆమె పేరు పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమె జన్మదినాన్ని అధికారికంగా గుర్తించి, కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

రుక్మిణీ లక్ష్మీపతి భారతదేశానికి మాత్రమే కాదు, మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన ఓ మహానుభావురాలు. స్వాతంత్ర్యం కోసం ఆమె చేసిన త్యాగాలు, సామాజిక సేవల కోసం చూపిన నిబద్ధత, మహిళల కోసం చేసిన కృషి మనకు ఎప్పటికీ ప్రేరణ. తరతరాల వారికి ఆమె జీవితం పాఠం, మార్గదర్శనం.

రామ కిష్టయ్య సంగన భట్ల..

## ప్రతి పౌరునికి సమన్యాయం జరగాలి



రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగబద్ధం చేశారు. భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించుకున్నారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయా లను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితం గానే ప్రపంచం లోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచం లోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి. కృపలానీ, డా.రాజేంద్రప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారు చేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతి రాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో ఆమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సార్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్థ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయ వ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయ వవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగు తున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకుపునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలామంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయవాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించగలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల

# సుదీర్ఘ ప్రయాణానికి చైనా ఎయిర్‌లైన్స్ శ్రీకారం



చైనా ఎయిర్‌లైన్ విమానం గురువారం ఉదయం ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. గ్లోబల్ టైమ్స్ అందించిన వివరాల ప్రకారం చైనా ఈస్ట్రన్ ఎయిర్‌లైన్స్ విమానం ఎంయూ745 షాంఘై పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ వైపు బయలుదేరింది. చివరికి అది అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్ చేరుకుంటుంది. సుమారు ఇరవై వేల కిలోమీటర్లు ప్రయాణించే ఈ విమానం తూర్పు, పశ్చిమ గోళార్థాలతో పాటు ఉత్తర, దక్షిణ గోళార్థాలను కూడా దాటుతుంది. ప్రపంచంలో ఒక వైపు (వన్ వే) సుదీర్ఘ ప్రయాణం సాగించే విమానంగా ఇది రికార్డు సృష్టించబోతోంది. దీని ద్వారా చైనా, దక్షిణ అమెరికా మధ్య ప్రయాణ కాలం నాలుగు గంటలకు పైగా తగ్గుతుంది. వారానికి రెండు సార్లు ప్రయాణించేలా దీని షెడ్యూల్‌ను రూపొందించారు. షాంఘై నుంచి దక్షిణ అమెరికాలోని ప్రధాన నగరాలకు ఇప్పటి వరకూ నేరుగా విమాన సర్వీసులు లేవు. ఆ లోటును ఈ విమానం భర్తీ చేస్తుంది. విమానం తన ప్రయాణంలో మూడు ఖండాలను అనుసంధానించడం విశేషం. ఈ కొత్త మార్గం దక్షిణ కారిడార్‌ను ఉపయోగించుకొని మధ్యలో ఆక్లాండ్‌లో ఆగుతుంది. మొత్తంమీద ఈ మార్గం ప్రయాణ సమయాన్ని 30 నుంచి 25 గంటలకు తగ్గిస్తుంది.

## ఆ విషయంలో ప్రపంచ దేశాలు మమ్మల్ని అనుసరించాలి

పదహారేళ్ల కన్నా తక్కువ వయసున్న వారు సోషల్ మీడియా వాడకుండా నిషేధిస్తూ చట్టం తెచ్చిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. డిసెంబర్ 10 నుంచి అమలుకు సిద్ధమైన విషయం తెలిసిందే. గడువుకు ముందే ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మొదలైన సోషల్ మీడియాల్లో అక్కడి పిల్లలను మెటా బ్లాక్ చేస్తోంది. పిల్లలను సోషల్ మీడియాలకు దూరంగా ఉంచడానికి తాము తీసుకుంటున్న చర్యలను ప్రపంచ దేశాలు అనుసరించాలని ఆస్ట్రేలియా ఇంటర్నెట్ రెగ్యులేటరీ సూచించింది. 16 ఏళ్ల లోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలనే నిర్ణయం గురించి మొదట తాను ఆందోళన చెందానని.. కానీ ఈ విధానాన్ని చాలామంది తల్లిదండ్రులు ఆహ్వానిస్తుండడంతో తన ఆలోచనను మార్చుకున్నానని ఇ–సేఫ్టీ కమిషనర్ జూలీ ఇన్మాన్ గ్రాంట్ పేర్కొన్నారు. దేశంలోని పిల్లలపై సోషల్ మీడియా బ్యాన్ విధించడాన్ని ప్రపంచదేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని.. ఈ విషయంలో అన్ని దేశాలకు ఆస్ట్రేలియా ఉదాహరణగా నిలవనుందన్నారు. పిల్లల ఖాతాలు బ్లాక్ చేస్తున్న నేపథ్యంలో అందులో ఉన్న ఫొటోలు, ఇతర డేటాను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా సోషల్ మీడియా సంస్థలు వారికి సూచించాయి.

# అగ్ర దేశంలో టెర్రర్ అటాక్‌కు స్కెచ్.. కారు నిండా గన్స్‌తో పాక్ సంతతి వ్యక్తి

భారతదేశ రాజధాని ఢిల్లీలో టెర్రర్ అటాక్ మాదిరిగానే అగ్రరాజ్యం అమెరికాలో అతి పెద్ద ఉగ్ర కుట్ర బయటపడింది. డెలావేర్ యూనివర్సిటీలో చదువుతున్న పాకిస్తాన్‌కు చెందిన లుఖ్మాన్ ఖాన్ (25) అనే వ్యక్తి కాల్పులకు పక్కా స్కెచ్ చేశాడు. అతని కారులో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, ప్లాన్ అమలు చేసేందుకు సిద్ధం చేసుకున్న నోట్‌బుక్ స్వాధీనం చేసుకున్నట్లుగా యూఎస్ న్యాయశాఖ అధికారికంగా ప్రకటించింది. కాగా, యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్ విద్యార్థి అయిన లుఖ్మాన్ ఖాన్ నవంబర్ 24న తన కారులో అనుమానాస్పదంగా కూర్చుని ఉండడాన్ని అక్కడి స్థానిక పోలీసులు గుర్తించారు. దీంతో అతని దగ్గరకు వెళ్లి విచారించి అతడి కారును చెక్ చేయగా కళ్లు బైర్లు కమ్మాయి. డిక్కీలో 357 క్యాలిబర్ హ్యాండ్‌గన్, 27 రౌండ్లతో లోడ్ చేసిన మూడు అదనపు మ్యాగజైన్లు, 9ఎంఎం గ్లాక్ మ్యాగజైన్, ఒక బాలిస్టిక్ ప్లేట్, ఒక చేతితో రాసిన నోట్‌బుక్ లభించాయి. హ్యాండ్‌గన్‌కు మైక్రో ప్లాస్టిక్ కన్వర్షన్ కిట్ అమర్చబడి ఉండటంతో అది సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌లా పని చేస్తుందని పోలీసులు గుర్తించి లుఖ్మాన్ ఖాన్‌ను అరెస్ట్ చేశారు. స్పాట్‌లో దొరికిన ఓ నోట్‌బుక్‌లో సంచలన విషయాలు తెలిశాయి. నిందితుడు లుఖ్మాన్ ఖాన్ అటాక్ ఎలా చేయాలో అందులో క్లియర్‌గా రాశాడు. దాడికి ఉపయోగించే ఆయుధాలు, దాడి తర్వాత ఎలా తప్పించుకోవాలి లాంటి విషయాలను అందులో నోట్ చేసుకున్నాడు.


# ఉక్రెయిన్ చిన్నారులపై 'ఐరాస'లో తీర్మానం..

యుద్ధం మొదలు ఉక్రెయిన్ నుంచి బలవంతంగా తరలించిన చిన్నారులను రష్యా వెంటనే తిరిగి అప్పగించాలంటూ ప్రవేశపెట్టిన ఓ ముసాయిదా తీర్మానాన్ని ఐరాస జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. యూఎన్‌జీఏలో మొత్తం 193 సభ్యదేశాలు ఉండగా.. 91 దేశాలు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా.. 12 వ్యతిరేకించాయి. భారత్, బ్రెజిల్, చైనా, ఈజిప్టు తదితర 57 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.

చిన్నారులపై యుద్ధ ప్రభావాల గురించి తీర్మానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 2014 నుంచి కుటుంబాలకు దూరమైన ఉక్రెయిన్ పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించింది. రష్యా ఆక్రమిత ఉక్రెయిన్‌కు, రష్యాకు బలవంతంగా తరలించిన పిల్లల గురించి ప్రస్తావించింది. వారిని వెంటనే సురక్షితంగా, బేషరతుగా తిరిగి అప్పగించాలని, ఇటువంటి కార్యకలాపాలను వెంటనే నిలిపేయాలని రష్యాను డిమాండ్ చేసింది. బలవంతపు తరలింపులకు కారణమైన వారిపై అంతర్జాతీయ చట్టం ప్రకారం దర్యాప్తు చేయాలని పేర్కొంది. ఉక్రెయిన్ ఉప విదేశాంగశాఖ మంత్రి మరియానా బెత్సా ఈ ముసాయిదా తీర్మానాన్ని యూఎన్‌జీఏలో ప్రవేశపెడుతూ.. ఈ ఏడాది అక్టోబరు నాటికి 6,395 మంది చిన్నారులను బలవంతంగా తరలించారని ఆరోపించారు.


20 వేలకుపైగా ఈ తరహా కేసులపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ తీర్మానాన్ని రష్యా ఖండించింది. ఇది అబద్ధాలతో నిండి ఉందని రష్యా ప్రతినిధి మరియా జబోలోత్స్కాయ విమర్శించారు. తాము అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించినట్లు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# మోదీ–పుతిన్ ఫార్చునర్ ప్రయాణం.. ఆంక్షలకు వ్యతిరేక రాజకీయ సందేశం



భారత ప్రధాని నరేంద్ర మోదీ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన ఇటీవలి సమావేశంలో, వారి టయోటా ఫార్చునర్ కారులో ప్రయాణించడం ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తికర చర్చలకు దారి తీసింది. ఈ సంఘటన రాజకీయ వ్యూహాలు మరియు ఆర్థిక ఆంక్షల మధ్య దృష్టి సారించింది. సాధారణంగా లగ్జరీ వాహనాల్లో ప్రయాణించే నాయకులు ఈసారి సర్దుకున్న ఎంపిక ప్రత్యేకంగా గమనార్హమైంది. ఈ ప్రయాణం కేవలం ఒక సాధారణ ఘటనగా కాకుండా, అంతర్జాతీయ సంబంధాల్లో ఒక ముఖ్యమైన సూచనగా మారింది. ఇది భారత–రష్యా సంబంధాల బలాన్ని మరింత హైలైట్ చేస్తుంది. లగ్జరీ కార్ల సాంకేతికతలో ముందంజలో ఉన్న రేంజ్ రోవర్, మెర్సిడెస్ బెంజ్ వంటి వాహనాలు అందుబాటులో ఉన్నప్పటికీ, మోదీ మరియు పుతిన్ టయోటా ఫార్చునర్‌ను ఎంచుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ ఎస్‌యువి మోడల్ దృఢత్వం మరియు విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందినది, కానీ లగ్జరీ కేటగిరీలో ఇది మరింత సాధారణంగా భావించబడుతుంది. ఈ ఎంపిక వారి సర్దుకున్న వైఖరిని ప్రతిబింబిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, ఈ కారు జపాన్‌కు చెందినది కావడం వల్ల, యూరపియన్ బ్రాండ్‌లకు దూరంగా ఉండటం ఒక రాజకీయ కోణాన్ని సూచిస్తుంది. ఇది గ్లోబల్ ఆటంకాల మధ్య భారతం యొక్క డిప్లొమసీని బలపరుస్తుంది. 2022లో ఉక్రెయిన్‌తో రష్యా మధ్య ప్రారంభమైన యుద్ధం గ్లోబల్ రాజకీయాలను బలహీనపరిచింది, దీంతో అమెరికా మరియు యూరప్ దేశాలు రష్యాపై కఠిన ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షలు ఆర్థిక, వాణిజ్య మరియు సాంకేతిక రంగాలను ప్రభావితం చేశాయి, ముఖ్యంగా యూరపియన్ ఆటోమొబైల్ ఇండస్ట్రీని తాకింది. రష్యాలో లగ్జరీ కార్ల దిగుమతులు ఆగిపోయాయి, దీంతో స్థానిక మార్కెట్ ఇతర దేశాల వైపు మళ్లింది. ఈ సందర్భంలో జపాన్ వంటి మూడవ పక్ష దేశాల వాహనాలు ప్రాధాన్యత పొందాయి. ఇలాంటి ఆంక్షలు అంతర్జాతీయ సంబంధాల్లో కొత్త డైనమిక్స్‌ను సృష్టించాయి.

# భారత్–రష్యా ఇంధన సంబంధాలు ఆంక్షలకు మించి మెరుస్తున్నాయి



న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఇంధన కొనుగోళ్ల విషయంలో తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఇటీవల ఇండియా టుడే ఇచ్చిన ఇంటర్వ్యూలో, పుతిన్ అమెరికా ప్రస్తుత ఇంధన విధానాలను ఎండగట్టి, ద్వంద్వార్థకతలను ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ శక్తి రాజకీయాల్లో కొత్త చర్చను రేకెత్తించాయి. పుతిన్ మాటలు భారత్‌తో రష్యా సంబంధాల బలాన్ని మరింత హైలైట్ చేశాయి. ఈ సందర్భంలో, పాశ్చాత్య దేశాల ఆంక్షలు రష్యా–భారత్ భాగస్వామ్యాన్ని ప్రభావితం చేయలేకపోతున్నాయని స్పష్టమైంది. పుతిన్ ఇంటర్వ్యూలో అమెరికా తమ అణు విద్యుత్ కేంద్రాల కోసం రష్యా నుంచి యురేనియం కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. 'అమెరికా మా దేశం నుంచి ఇంధనం కొనే హక్కు ఉంటే, భారత్‌కు అలాంటి అవకాశాలు ఎందుకు దక్కకూడదు?' అని ప్రశ్నించారు. ఈ ప్రశ్న ట్రంప్ ప్రభుత్వం విధానాల్లోని అస్థిరతను బహిర్గతం చేస్తోంది. పుతిన్ ఈ విషయంలో భారత్‌పై ఆధారపడే అవసరం లేకుండా, రష్యా స్వయం సమృద్ధి సాధిస్తోందని కూడా సూచించారు. ఈ వ్యాఖ్యలు అమెరికా–రష్యా సంబంధాల్లో ఉద్రిక్తతను మరింత పెంచే అవకాశం ఉంది. భారత్‌తో రష్యా మధ్య ఇంధన భాగస్వామ్యం మరింత బలపడుతోందని పుతిన్ స్పష్టం చేశారు. పాశ్చాత్య దేశాలు విధించిన ఆర్థిక ఆంక్షలు ఈ సంబంధాన్ని ఎట్టి ప్రభావం చూపలేదని, రెండు దేశాల మధ్య వాణిజ్యం స్థిరంగా సాగుతోందని చెప్పారు. భారత్ రష్యా నుంచి పెట్రోలియం, యురేనియం వంటి ముఖ్యమైన ఇంధనాలను ఆదా చేస్తూనే ఉంది. ఈ భాగస్వామ్యం రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు మార్గదర్శకంగా మారుతోంది. పుతిన్ మాటలు భారత్‌కు మరింత ఆత్మవిశ్వాసాన్ని కలిగించాయి. ఈ ఇంటర్వ్యూ అంతర్జాతీయ మీడియాల్లో విస్తృత చర్చను రేకెత్తించింది. పుతిన్ వ్యాఖ్యలు ట్రంప్ ప్రభుత్వం ఇంధన విధానాల్లోని లోపాలను బహిర్గతం చేస్తూ, భారత్–రష్యా సంబంధాల బలాన్ని ప్రపంచానికి తెలియజేశాయి. భవిష్యత్తులో ఈ భాగస్వామ్యం మరింత బలపడి, అణు శక్తి మరియు ఇంధన రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించవచ్చు. పాశ్చాత్య ఆంక్షలు ఎదుర్కొన్నా, రష్యా–భారత్ మిత్రత్వం మెరుస్తూ, ప్రపంచ శక్తి రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

# ఇండిగో రద్దులతో విమానయాన ధరలు ఆకాశానికి..

న్యూఢిల్లీ: దేశీయ విమానయాన రంగంలో తీవ్ర కలకలం రేగుతోంది. ఇండిగో ఎయిర్‌లైన్స్ సర్వీసులు వందల సంఖ్యలో రద్దు చేయబడటంతో, టికెట్ ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఈ అప్రత్యాశిత రద్దులు ప్రయాణికులను గందరగోళానికి గురిచేశాయి. సాధారణ ప్రయాణాలు కూడా ఇప్పుడు భారీ ఖర్చుతో మారాయి. ఈ పరిస్థితి విమానయాన రంగంలోని పోటీని ప్రభావితం చేస్తూ, ప్రయాణికులకు అదనపు భారాన్ని మోపుతోంది. దేశవ్యాప్తంగా ఈ సమస్య విస్తరిస్తున్న నేపథ్యంలో, ప్రయాణ సేవలు దెబ్బతిన్నాయి. వివిధ మార్గాల్లో టికెట్ ధరలు గణనీయంగా పెరిగాయి. ఉదాహరణకు, ఢిల్లీ నుంచి లండన్‌కు టికెట్ ధర రూ.25,000లకు చేరింది. అదే విధంగా, ఢిల్లీ నుంచి కొచ్చినకు టికెట్ ధర రూ.40,000కు ఎగజెట్ అయింది, ఇది సాధారణంగా రూ.5,000 నుంచి రూ.10,000 మధ్య ఉండేది. ఢిల్లీ–ముంబై మార్గంలో కూడా ధర రూ.40,452కు చేరింది. ఈ ధరల పెరుగుదల ఆర్థిక భారాన్ని పెంచుతూ, మధ్యస్థ తరగతి ప్రయాణికులను ఇబ్బంది పెడుతోంది. ఈ మార్పులు విమానయాన కంపెనీల ప్రణాళికల్లో భాగమా అనేది ప్రశ్నార్థకమే.




# గుత్తాధిపత్య విమర్శలతో ప్రజల ఇబ్బందులు హైలైట్



న్యూఢిల్లీ: ఇటీవల ఇండిగో ఎయిర్‌లైన్స్ సర్వీసుల్లో విస్తృతఆలస్యాలు మరియు రద్దులు సంభవిస్తున్నాయి, దీనివల్ల దేశవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలు ఎయిర్‌లైన్స్ ఆంతరిక సమస్యల వల్లనే కాకుండా, విమానయాన రంగంలోని పోటీ లోపాల వల్ల కూడా తీవ్రతరమవుతున్నాయని విమర్శకులు చెబుతున్నారు. ఈ పరిస్థితి ప్రజల రోజువారీ జీవితాలను ప్రభావితం చేస్తూ, వ్యాపారాలు, విద్యార్థుల ప్రయాణాలు, కుటుంబ సమావేశాలు అంతా ఆటకూర్చుకుంటున్నాయి. ఈ క్రైసిస్‌లో భాగంగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన సోషల్ మీడియా ద్వారా తీవ్రంగా స్పందించారు, దీనిని ప్రభుత్వ విధానాలతో లింక్ చేశారు. రాహుల్ గాంధీ తన ట్విటర్‌లో పోస్ట్ చేసిన సందేశంలో, ఇండిగో వైఫల్యాన్ని 'ప్రభుత్వ గుత్తాధిపత్య నమూనాకు చెల్లించిన మూల్య'గా వర్ణించారు. ఈ రద్దులు మరియు ఆలస్యాల వల్ల సాధారణ ప్రజలు మరోసారి ఆర్థిక, మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఇది తమ జీవితాల్లోకి గందరగోళాన్ని తీసుకు రావడమే కాకుండా, విశ్వాసాన్ని కూడా కోల్పోయేలా చేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా, ఎయిర్‌లైన్స్ ప్రయాణికులు విమానాశ్రయాల్లో గంటల తరబడి, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ఆందోళన చెందుతున్న చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాహుల్ ఈ పరిస్థితిని ప్రభుత్వ బాధ్యతగా చూపిస్తూ, ప్రజల సమస్యలను ఎత్తిచూపారు. విమానయాన రంగంలో నాణ్యమైన పోటీ లేకపోవడం, ఒకే ఒక ఎయిర్‌లైన్స్ ఆధిపత్యం చెలరేగడం వల్లే ఇటువంటి సమస్యలు తలెత్తుతున్నాయని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 'మ్యాచ్ ఫిక్సింగ్ లాంటి గుత్తాధిపత్యాలు కాదు, పోటీ ఆధారిత వ్యవస్థ ఉండాలి' అని వారి సందేశం ప్రతి రంగంలోనూ నిజాయితీ, పారదర్శకతను కోరుకుంటోంది. ఈ విమర్శలు ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తుతూ, రెగ్యులేటరీ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలని సూచిస్తున్నాయి. దీని ఫలితంగా, ఈ ట్వీట్ సోషల్ మీడియాలో విస్తృత చర్చనీయాంశమై, ప్రజల నుంచి మద్దతు స్వరాలు వినిపిస్తున్నాయి.

## శబరిమలలో తీవ్ర ఉద్రిక్తత.. భక్తుడి తల పగలగొట్టిన వ్యాపారి




శబరిమల: కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు అయ్యప్ప దర్శనం కోసం భారీగా తరలి వస్తున్నారు. ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగుతుంది. ఇదిలా ఉంటే.. శబరిమలలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. స్థానిక వ్యాపారి తెలుగు రాష్ట్రానికి చెందిన ఓ భక్తుడి తల పగలగొట్టిన ఘటన తీవ్ర కలకలం రేపింది. అయితే.. వాటర్ బాటిల్ ధర ఎక్కువగా ఉందని భక్తుడు ప్రశ్నించడంతో వ్యాపారి కోపంతో ఊగిపోయాడు. ఈ క్రమంలోనే భక్తుడి తలపై గాజు సీసాతో దాడి చేశాడు. అంతటితో ఆగకుండా హైదరాబాద్ నగరానికి చెందిన ఒక భక్తుడి మాలను తెంపేశాడు. దీంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు షాపు వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. ఈ తరుణంలో స్థానిక వ్యాపారులు సైతం ఎదురు దాడికి దిగడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు భక్తులను, స్థానిక వ్యాపారులను అడ్డుకున్నారు.

## నిత్యావసర వస్తువులపై సెస్సు లేదు

న్యూఢిల్లీ: పాన్‌మసాలా వంటి అయోగ్య (డీమెరిట్) ఉత్పత్తులపై తప్పిస్తే నిత్యావసర వస్తువులపై ప్రతిపాదిత 'ఆరోగ్య– జాతీయ భద్రత సెస్సు'ను విధించబోమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తేల్చిచెప్పారు. కొన్నింటిపై వచ్చే సెస్సు ఆదాయాన్నీ రాష్ట్రాలతో పంచుకుంటామని, ఆరోగ్య సంబంధిత పథకాలపై ఖర్చుచేసేందుకు అది ఉపయోగపడుతుందని తెలిపారు. 'ఆరోగ్య భద్రత, జాతీయ భద్రత సెస్సు బిల్లు–2025'ను గురువారం ఆమె లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దేశానికి ముఖ్యమైన ఆరోగ్యం, జాతీయ భద్రతలకు ప్రత్యేకంగా వనరులు అందుబాటులో ఉండేలా చూడటమే బిల్లు ఉద్దేశమని వివరించారు. ''ఇదొక సెస్సు. నిత్యావసర వస్తువుల్లో దేనిపైనా ఇది పడదు. ఆరోగ్యానికి ముప్పుతెచ్చేవాటిపైనే వేస్తాం.అదికూడా ఎందుకంటే.. అలాగైనా వాటిని ప్రజలు వాడకుండా చూడాలనే. పాన్‌మసాలా తయారుచేసే కర్మాగారాల్లో యంత్రాల ఉత్పత్తి సామర్థ్యంపై దీనిని విధిస్తాం. ఇది ప్రతి కర్మాగారానికి వేరుగా ఉంటుంది'' అని నిర్మల చెప్పారు. పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం విధించడానికి ఉద్దేశించిన 'సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు'కు పార్లమెంటు ఆమోదం లభించింది.

# బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి



న్యూఢిల్లీ: 2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారత పౌరులను అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరిలో ఈ ఏడాది 2025 జనవరి నుంచి ఇప్పటివరకు 3,258 మందిని వెనక్కి పంపినట్లు తెలిపింది. ఇవాళ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.మంత్రి అందించిన వివరాల ప్రకారం 2023లో 617 మంది, 2024లో 1,368 మంది భారతీయులను అమెరికా బహిష్కరించింది. ఈ ఏడాది వెనక్కి వచ్చిన 3,258 మందిలో 2,032 మంది సాధారణ కమర్షియల్ విమానాల్లో రాగా, మిగిలిన 1,226 మందిని యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రత్యేక చార్టర్ విమానాల్లో భారత్‌కు పంపించారు.ఈ బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణంగా ఉందని జైశంకర్ సభకు వివరించారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచారణ జరుపుతున్నాయని, పంజాబ్‌లో ఈ తరహా కేసులు అత్యధికంగా నమోదయ్యాయని తెలిపారు.ఎన్ఐఏ ఇప్పటివరకు 27 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్ట్ చేసిందని మంత్రి పేర్కొన్నారు. 132 మందిపై ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 7న హర్యానా, పంజాబ్‌లో ఇద్దరు కీలక ట్రాఫికర్లను, అక్టోబర్ 2న హిమాచల్ ప్రదేశ్‌లో మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసిందని జైశంకర్ వివరించారు.

## విజయవంతంగా జరిగిన మెగా జాబ్ మేళా



పెద్దపల్లి, డిసెంబర్–05(వుదయం ప్రతినిధి) :టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు శుక్రవారం పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా భారీ స్పందన వచ్చిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు.ఈ సందర్భంగా ★జిల్లా ఉపాధి అధికారి మాట్లాడుతూ,★నిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా
యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, అందులో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తెలిపారు. మెగా జాబ్ మేళా కార్యక్రమానికి 16 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై ప్రత్యేకత ఏర్పాటు చేసారని, ముందస్తుగానే ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ వృత్తి నైపుణ్యం కళాశాలలకు జాబ్ మేళా నిర్వహణపై సమాచారం అందించడంతో మొత్తం 931 మంది నిరుద్యోగ యువతీ, యువకులు, గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మెగా జాబ్ మేళా కు హాజరై అయ్యారని తెలిపారు.వివిధ కంపెనీలు , నిరుద్యోగ యువతీ, యువకుల నైపుణ్యాలు విద్యా అర్హతలను పరిశీలించి 81మందికి సెలెక్ట్ చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలను పెంపొందించు కోవాలని కోరారు.పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి అధికారి సూచించారు.వివిధ కంపెనీల నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ఉద్యోగ నియామక పత్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## నర్సయ్యపల్లె గ్రామ పంచాయ తీలో సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి పోతంశెట్టి నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

ధర్మపురి డిసెంబర్ 05(వుదయం విలేకరి):మండలంలోని నర్సయ్యపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతంశెట్టి నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.మొత్తం ఎనిమిది వార్డులు కలిగిన ఈ పంచాయతీలో ఐదు వార్డులు ముందస్తుగానే ఏకగ్రీవం కాగా, మిగతా మూడు వార్డుల్లో మాత్రమే ఎన్నికల పోటీ జరగనుం ది. గ్రామ ప్రజలు శాంతియుతంగా, సమగ్రంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొననున్నారు.గత ఎన్నికల్లో డ్రా లో ఓటమి చెందిన నర్సయ్య, ఈసారి గ్రామ ప్రజల ఆదరణతో ఎలాంటి పోటీ లేకుండా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించ బోతుండటం ప్రత్యేకతగా నిలిచింది.ఈ సంద ర్భంగా పోతంశెట్టి.నరసయ్య మాట్లాడుతూ అభివృద్ధి,పారదర్శక పరిపాలన,నీటి సరఫరా,రహదారి విస్తరణ,మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై ప్రాధాన్య తనిస్తూ పనిచేస్తానని వెల్లడించారు.ఏకగ్రీవ ఎన్నిక నేపథ్యంలో గ్రామంలో ఆనందం నెలకొంది.స్థానికులు,నా యకులు నర్సయ్యకు అభినందనలు తెలుపుతూ..ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందనే



నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## 7న జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల,బాలికల సాఫ్ట్‌బాల్

.పెద్దపల్లి,డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో ఈ నెల 07వ తేదీ ఆదివారం జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల సాఫ్ట్‌బాల్ పోటీలు జరుగనున్నాయని సాఫ్ట్‌బాల్ అసో సియేషన్ కార్యదర్శి వెంకట ఉమాపతి, కార్యనిర్వహణ కార్యదర్శి భాషబోయిన వాసు, కోచ్ అనూష తెలిపారు.పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు మైదానానికి హాజరుకావా ల్సిందిగా సూచించారు. ఈ పోటీలకు అర్హత కలిగిన వారు 01-01-2011 నుండి 31-12-2013 మధ్య జన్మించిన క్రీడాకారులై ఉండాలని నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.



# అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టివిద్య,**
**ఖమ్మం వుదయం ప్రతినిధి డిసెంబర్- 05** భద్రత, నైపుణ్యాభివృద్ధి కోసం ఆధునిక వసతులతో ప్రత్యేక స్కూల్ నిర్మాణంఅంధ విద్యార్థుల అవస అంధుల విద్యాభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక అంధుల పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహారీ గోడ గేట్, ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, ఆర్కిటెక్చర్ ఆకృతిని విషయ నిర్ధారణతో మానిటర్ చేశారు. తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ పార్క్, సదుపాయాల నమూనా మ్యాప్‌లు, డిజైన్ ఫోటోలను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితత్వంలో ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంధుల విద్యా అవకాశం దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యత



ఇస్తూ, పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాల అంతటా టాక్టైల్ పాత్‌లు, గైడింగ్ రైలింగ్స్, రఫ్–సర్ఫేస్ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. హైదరాబాద్ లాంటి ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన నైపుణ్యం, కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్‌ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకునేలా
వాతావరణం ఉండాలన్నారు.విద్యుత్ సరఫరా విషయంలో ప్రమాదావకాశం లేకుండా చైల్డ్–సేఫ్ స్విచ్‌లు, హై క్వాలిటీ వైరింగ్, అనుకూలమైన లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు.అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు వినియోగించాలన్నారు.అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలువాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆశాభావం వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, ఏఈ చిరంజీవి, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టును పట్టణ పరిధిలో నిర్మించాలి

**అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదు.**

పెద్దపల్లి డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి)పెద్దపల్లి పట్టణ పరిధిలోనే జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ నేతృత్వంలోని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదని, ఆయనను తొలగించలేదని, తాత్కాలికంగా మాత్రమే అధ్యక్షుడిపై ఏడాదికాలం పాటు సస్పెన్షన్ వేటు వేశామని వివరణ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా సభ్యులకు సరైన సమాచారంలేకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం పనిచేయడం వల్లే మెజారిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి లకిడి భాస్కర్ ను అధ్యక్ష పదవి నుండి తప్పించడం జరిగిందని తెలిపారు. రాఘవాపూర్ వద్ద కోర్టు నిర్మాణం చేపట్టే తీర్మాణంపై బార్ అసోసియేషన్ సభ్యులెవరు సంతకాలు చేయలేదని, మొదటి నుండి ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అసోసియేషన్ తో సంబంధంలేని వ్యక్తులతో సంతకాలు చేయించి తీర్మాణాన్ని జిల్లా కలెక్టర్ తో





పాటు ఇతర అధికారులకు మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ సమర్పించారని పేర్కొన్నారు. అసత్య ప్రచారలు చేస్తే శాశ్వత బహిష్కారానికి గురికావల్సి వస్తుందని శ్రీనివాస్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఎక్కడైనా కోర్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అలా కాదని రాఘవాపూర్ లో కోర్టు ప్రతిపాదనలను అమలుచేస్తే ఎదురిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సభ్యులు రెడ్డి శంకర్, బొంకూరి శంకర్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతిసింగ్, మామిడిపల్లి శరత్ కుమార్, లవన్ కుమార్, రెడ్డి నర్సింగ్, తాని నరేష్, ఆసరి రమేష్ యాదవ్, ఉద్దెండ నవీన్, పాతర్ల శివ, బొండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు వినతిపత్రం అందజేత

ఖమ్మం వుదయం ప్రతినిధి డిసెంబర్ 5అన్ని రంగాలలో దిన దినాభివృద్ధి చెందుతున్న, విస్తరిస్తున్న ఖమ్మం నగరంలో ప్రయాణీకుల సౌకర్యార్థం పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలో రద్దు చేసిన



పలు ప్యాసింజర్ రైళ్లను పునరుద్దరించాలని ఎంపీ రవిచంద్ర శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం గయా మాస్, స్వర్ణ జయంతి, జైపూర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ఖమ్మం స్టేషన్ లో నిలిపే విధంగా అధికారులకు వెంటనే తగు ఆదేశాలివ్వాల్సిందిగా ఎంపీ రవిచంద్ర మంత్రి వైష్ణవ్ ను కోరారు.స్వామి అయ్యప్ప కొలువైన కేరళలోని శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మంలో కేరళ ఎక్స్ ప్రెస్ కు హాల్టింగ్ సదుపాయం కల్పించాల్సిందిగా వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర కోరారు.గార్ల రైల్వే స్టేషన్లో శాతవాహన,ఇంటర్ సిటీ రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కరోనా నెలకొన్న సమయంలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో రద్దు చేసిన కాజీపేట – విజయవాడ, డోర్నకల్ – భద్రాచలం, కాజీపేట – మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్దరించాలని, కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. కాజీపేట–విజయవాడ ప్యాసింజర్ రైలును భక్తుల సౌకర్యార్థం తిరుపతి వరకు పొడిగించాలని,కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.ఎంపీ వద్దిరాజు తన దృష్టికి తెచ్చిన సమస్యల పట్ల రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

# రింగ్ ఈజ్ కింగ్




కల్వకుర్తి డిసెంబర్ 5 (వు దయం ప్రతినిధి): మండలంలో 24 గ్రామ పంచాయతీల గాను మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి మిగిలిన 21 గ్రామపంచాయ తీలకు ఈనెల 11న ఎన్నికలు జరగ నున్నాయి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు జరిగిపోయింది గుర్తులు వచ్చిన అభ్యర్థులు తమ తమ గుర్తులు ఓటర్లకు తెలిసేలా ప్రచారాన్ని ఉధృతం చేశారు ఇలా ఉంటే మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన తాండ్ర లో ప్రచారాన్ని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కాయితి ఆశాదీప రెడ్డి కొత్త పుంతాలు తొక్కిస్తున్నారు యువత మహిళలతో పాటు గ్రామంలోని అన్ని వర్గాల కులాల ప్రజలు ఆశాదీప్ కు జై కొడుతూ ఆయన వెంట అడుగులు వేస్తున్నారు కోలాటాలు డప్పు వాయిద్యాలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు గ్రామంలో ఏ నోట విన్న ఆశాదీప్ రెడ్డికి జై కొడుతున్నారు ఏ పదవి లేకుండానే గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఆపదలో ఉన్నవారికి నేనున్నానని భరోసా కల్పించారు దీంతో ఆయన అందరివాడు అయ్యాడు తాండ్ర గ్రామంలో ప్రతి ఇంటి గోడకు ఆశాదీప్ రెడ్డి గుర్తయిన ఉంగరం పోస్టర్ తో పాటు
జెండాలు దర్శనమిస్తున్నాయి కల్వకుర్తి నియోజకవర్గం లో ఆశాదీప్ రెడ్డి పేరు మారు మోగుతుంది రింగ్ ఇస్ కింగ్ అని తాండ్ర వాసులు అంటున్నారు

## నేరెళ్ల సర్పంచ్ అభ్యర్థిగా కాసార పు. బాలగౌడ్ నామినేషన్ దాఖలు



ధర్మపురి, డిసెంబర్ 05(వుదయం విలేకరి):మండలంలోని నేరెళ్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గా కాసారపు బాలగౌడ్ తన నామినేషన్‌ను శుక్రవారం దాఖలు చేశారు. ముందుగా గ్రామ దేవతలను దర్శించి మొక్కులు చెల్లించిన అనంతరం ఉదయం11 గంటలకు పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పిం చారు.నామినేషన్ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీలు రెడ్డవేణి సత్యం,ఇంద్రాల మల్లేశం,పిఏసీ ఎస్ వైస్ చైర్మన్ శేర్ల రాజేశం,బైరి గణేష్,కాసారపు కొమురయ్య, చక్రాల. శ్రీను తదితరులు హాజర య్యారు.గ్రామ ప్రజలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బాల గౌడ్‌కు మద్దత్తు తెలిపారు.
ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బాల గౌడ్ మాట్లాడు తూ నేరెళ్ల గ్రామ అభివృద్దే ప్రథమ ప్రాధాన్యం గా మౌలిక వసతులు,విద్య, యువతాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించానని, నేరెళ్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం నా లక్ష్యం అని అన్నారు.గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాం గుల దినోత్సవం

ధర్మపురి డిసెంబర్05(వుదయం విలేకరి):అంతర్జాతీయ వికలాంగుల దినో త్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలోని భవిత సెంటర్ లో శుక్ర వారం దివ్యాంగుల దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించగా ము ఖ్య అతిథిగా ఎంఈఓ సీతాలక్ష్మీ హాజరయ్యా రు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు సమాజంలో తమ ప్రతిభ ను నిరూపించుకునే సామర్థ్యం కలవారని, వారికి అవసరమైన ప్రోత్సహం, అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని సూచించా రు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం చిన్నారులకు బహు మతులు ప్రధానంచేశారు.అనంతరం దివ్యంగురాలు దీక్షిత పుట్టి నరోజు వేడుకలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పీలు కె.స్వప్న,ఎ.లక్ష్మి,సిఆర్పీలు డి.రాజ్ కుమార్,ఎన్. సత్యానారాయణ, ఎల్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హవాలా మార్గంలో కారులో తరలిస్తున్న భారీ నగదును పోలీసులు

హైదరాబాద్ : హవాలా మార్గంలో కారులో తరలిస్తున్న భారీ నగదును పోలీసులు పట్టుకున్నారు. శామీర్‌పేటలో పక్కా సమాచారంతో తనిఖీలు చేసిన పోలీసులు ఓ కారులో టైర్లు, సీట్ల కింద దాచిన రూ.4 కోట్ల నగదును బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హవాలా కేసులో 2024లో ఓ వ్యక్తి పరారయ్యాడు. శుక్రవారం ఆ వ్యక్తి భారీ మొత్తంలో నగదుతో నిజామాబాద్ నుంచి వస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో తనిఖీలు చేపట్టిన పోలీసులు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని, హవాలాలో తరలిస్తున్న నగదును సీజ్ చేశారు.

## గీతంలో అంతర్జాతీయ సదస్సు

సంగారెడ్డి జిల్లా, రుద్రారం భారతదేశంలోని ప్రయోగశాల జంతు శాస్త్రవేత్తల సంఘం (ఎల్ఏఎస్ఏ) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధన' పేరిట అంతర్జాతీయ సదస్సును ఈనెల 19–20 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ 13వ అంతర్జాతీయ ప్రీక్లినికల్ సదస్సుకు ముందురోజు, డిసెంబర్ 18న ఒక కార్యశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ జి. సుహాసిన్, డాక్టర్ ఎం.జె. మహేష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో, ప్రీక్లినికల్ పరిశోధన నాణ్యతను పెంపొందించడానికి, శాస్త్రీయ అధ్యయనాలలో ప్రయోగశాల జంతువుల నైతిక, మానవీయ, బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు
ఉంటాయన్నారు.ఎల్ఏఎస్ఏ సభ్యులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్రీక్లినికల్, అనువాద పరిశోధనలో నిమగ్నమైన పరిశోధకులకు శక్తివంతమైన వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వినూత్న పద్ధతుల మార్పిడిని సులభతరం చేయడంతో పాటు ఇటీవలి శాస్త్రీయ పురోగతులను వెల్లడిస్తుందన్నారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధికి మద్దతు ఇచ్చే కీలకమైన అంశాలను అందిస్తుందని తెలిపారు.ఈ రెండు రోజుల సదస్సు విద్యా సంస్థలు, పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, నియంత్రణ సంస్థల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, ప్రోత్సహించడమే గాక, వారి మధ్య సహకారాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిపుణులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నాయకులు అందించే కీలక ఉపన్యాసాలు, సాంకేతిక ప్రదర్శనలు, ముఖాముఖి చర్చలు, పోస్టర్ల ప్రదర్శన ఉంటాయని తెలియజేశారు.
ముందుగా నిర్వహించే కార్యశాల, ప్రధాన సమావేశం రెండింటిలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకునే ప్రతినిధులకు ఒకే రిజిస్ట్రేషన్ కిట్ లభిస్తుందన్నారు. ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం కింద పరిమిత
సంఖ్యలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో మౌఖిక ప్రదర్శనలకు ఆరు, పోస్టర్ల ప్రదర్శనకు 12 అవార్డులను ఇచ్చి సత్కరిస్తామన్నారు. మరిన్ని వివరాలు, పేర్ల నమోదు కోసం www.lasacon2025vizag.com, or www.lasaindia.com. వెబ్ సైట్లను సందర్శించాలని సూచించారు.

## బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసం

శ్రీసాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని కేటీఆర్ ఆవేదన

హైదరాబాద్ ;బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి శ్రీసాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు.పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.




# విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి

- టెక్నాలజీని ఉన్నతికి విద్యార్థులు ఉపయోగించుకోవాలి
- రాష్ట్రంలో రూ.46 వేల కోట్లు విద్య కోసం ఖర్చు
- మధ్యాహ్న భోజన పథకంకు 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం
- మంత్రి నాదెండ్ల, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా
- తెనాలి మండలం అంగలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం



**అంగలకుదురు (గుంటూరు జిల్లా) వుదయం ప్రతినిధి** ప్రపంచంతో పోటీ పడాలని విద్యార్థులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0) జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందించారు. టెక్నాలజీని ఉన్నతికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. మీ చుట్టుప్రక్కల వాతావరణాన్ని గమనించండి... సమాజానికి ఉపయోగపడే అంశాలను స్వీకరించాలన్నారు. గ్రామానికి ఏ విధంగా ఉపయోగ పడగలమో ఆలోచించాలని సూచించారు. ఇందుకు సమాజం బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చక్కటి వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చదివిస్తున్న ఉపాధ్యాయునిని అభినందించారు. రాష్ట్రంలో రూ.46 వేల కోట్లు విద్య కోసం ఖర్చు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ వచ్చిందని, ఇపుడు అనుకునే ఉద్యోగాలు తరువాత ఉండకపోవచ్చని, ఇతర రకాల ఉద్యోగాలు ఉండవచ్చు అని తెలిపారు. తరువాత చూస్తాం అనుకోకూడదని, భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలను ఇప్పుడే అంచనా వేయాలని సూచించారు. ఇప్పటి నుండే లక్ష్యం ఉండాలని, ప్రపంచంతో పోటీ పడాలని అన్నారు. భారతీయులు గణితం, సైన్స్ లలో అందెవేసిన చేయి అని అందుకే ప్రపంచంలో ప్రముఖ పెద్ద కంపెనీలకు సి.ఇ.ఓలుగా రాణిస్తున్నారని చెప్పారు. చిన్నారులు డ్రగ్స్ కు, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, పోలీస్ ఫోన్ నంబర్ల వంటి కనీస సమాచారం కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంకు 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంకు రైతాంగం ధాన్యంను అందించుటకు ముందుకు వచ్చిన రైతాంగానికి అభినందించారు. అంగలకుదురు ప్రాంత అభివృద్ధికి అందరూ సమష్టి కృషి అవసరం అన్నారు.



### తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 1049 పాఠశాలలుతో సహా, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. చిన్నారుల చదువు, భావోద్వేగాలు, ఇతర అంశాల్లో రాణింపు వంటి అంశాలతో కూడిన సంపూర్ణ ప్రగతి నివేదిక ను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక యాప్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నుండి అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు, మార్షల్ ఆర్ట్స్, ఎక్స్పోజర్ విసిట్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సంబంధాలు మెరుగు పడతాయన్నారు. విద్యార్థులకు భవిష్యత్తు లక్ష్యాలను తెలియజేయాలని అన్నారు. చిన్నారులకు పాఠ్యాంశాలతో పాటు ఇతర పుస్తకాలు చదవాలని కోరారు. విద్యార్థులను ఆకట్టుకోవడానికి ఉపాధ్యాయులు విభిన్న బోధనా పద్ధతులు వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారుల్లో సృజనాత్మకత వెలికి తీయడం అవసరం అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణలు వివరించారు. ప్రధాన ఉపాధ్యాయులు అనురాధ మాట్లాడుతూ పాఠశాల ప్రగతిని వివరించారు. పి.ఎం శ్రీ పాఠశాలగా ఉందని చెప్పారు. పదవ తరగతి పరీక్షలలో 92 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాల విద్యార్థులు పాఠశాలలో నేర్పిస్తున్న మార్షల్ ఆర్ట్స్ ను ప్రదర్శించారు. పి.ఎం శ్రీ క్రింద రూ.15.58 లక్షలతో నిర్మించిన కెమిస్ట్రీ లాబ్ ను మంత్రి ప్రారంభించారు. చిన్నారులతో కలసి మధ్యాహ్న భోజనంను మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు చేశారు. కార్యక్రమంలో ఉప విద్యా శాఖ అధికారి జి.శాంతకుమారి, సర్పంచ్ రామ లక్ష్మి, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే పిల్లలకు మంచి భవిష్యత్

- జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల
- పిల్లల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం
- ఎమ్మెల్యే కృష్ణారెడ్డి






**కావలి, డిసెంబరు 05, వుదయం న్యూస్:** విద్య ద్వారానే మీ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆదేశాలతో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలసి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. కావలి వెంగళరావు నగర్ శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో ఘనంగా శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల అలాగే కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒకప్పటి రోజులు తో పోల్చుకుంటే పరిస్థితులు ఎంతగానో మార్పు చెందాయి అన్నారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు చిన్నతనం నుండే అత్యంత తెలివిగలవారు గా మారారని, సెల్ ఫోన్ లు, యూట్యూబ్ ఛానల్ వచ్చాయి కనుక వాటి ఆధారంగా ముందుకు పోతున్నారని, ఇది ఎంతైనా విద్యార్థుల జీవితాల్లో ప్రమాదకరమైనటువంటి పరిస్థితులు నెలకొల్పబడ్డాయి అన్నారు. ఇలాంటి తరుణంలో తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమగా వ్యవహరిస్తూ, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల స్థితిగతులను తెలుసుకుంటూ సమన్వయంతో పిల్లలను క్రమశిక్షణలో పెంచాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు.సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కోరిక మేరకు పాఠశాల అభివృద్ధి కోసం కలెక్టర్ హిమాన్స్ శుక్ల పాఠశాల అభివృద్ధికి గాను పది లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కావలి పట్టణంలోని వెంగళరావు నగర్18వ వార్డు లో ఉన్నటువంటి శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ముందుగా విద్యార్థులు పాఠశాల గురించి, సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు, పారిశ్రామికరణకు ఎంతో ప్రాధాన్యిస్తుందని చెప్పారు. కష్టపడి చదవటం నేర్చుకోవాలన్నారు. కష్టాలు, అనేక ఇబ్బందులు వస్తాయని తెలియజేశారు. అలాంటప్పుడే ధైర్యంగా నిలబడాలన్నారు. సమాజంలో విద్యార్థులు అయిన మీరు బాగా చదివి ఉన్నత స్థితికి రాగలిగినపుడే మీ తల్లిదండ్రులకు గౌరవం ఉంటుందని ఎమ్మెల్యే సూచించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అడగంగానే 10 లక్షలు పాఠశాలకు ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన పారిశ్రామికీకరణకు ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, కావలి ఎమ్మార్వో శ్రావణ కుమార్, కావలి జనసేన పార్టీ ఇన్చార్జి అలహరి సుధాకర్, కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, తెలుగుదేశం పార్టీ 18వ వార్డు ఇంచార్జ్ శానం హరి , టిడిపి సీనియర్ నాయకులు ఏగూరి చంద్రశేఖర్, మొగిలి కల్లయ్య, గంగినేని వెంకటేశ్వర్లు నాయుడు, కావలి జనసేన పట్టణ అధ్యక్షులు బొబ్బ సాయి తదితర కూటమి నేతలు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**వై. వి.యు. పెండ్లిమర్రి,డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** యోగి వేమన విశ్వవిద్యాలయంలో శుక్రవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏ.బీ.వీ.పీ విద్యార్థి నాయకులు ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం విద్యలో న్యాయం యువతలో ధైర్యం ఇవన్నీ అంబేద్కర్ చూపిన మార్గాలని ఈరోజు ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ వై.వి.యూ క్యాంపస్ లోని విద్యార్థుల హక్కుల కోసం మంచి పరిపాలన సౌలభ్యం కోసం పనిచేయాలనే సంకల్పంతో సాగుతున్నామని నాయకత్వం అంటే పదవి కాదని ఒక బాధ్యత గా గుర్తుంచుకోవాలని విద్యార్థుల కోసం మాట్లాడటం, మార్పు కోసం నిలబడటం అదే నిజమైన సేవ అని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దేవగుడి మల్లికార్జున వైస్ ప్రెసిడెంట్ చింతకుంట షరీఫ్ సెక్రటరీ సుభాష్ జాయింట్ సెక్రెటరీ శివ సాయి ఎస్ ఎఫ్ ఏస్ మణికంఠ పాల్గొన్నారు.

## క్రిస్మస్ గిఫ్ట్ బాక్సులు పంపిణీ



**ఆత్మకూరు డిసెంబర్ 5వ తేదీ వుదయం ప్రతినిధి** ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్, చైర్మన్ ఎడ్వర్డ్ ఆధ్వర్యంలో. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుచ్చిరెడ్డి పాలెం మండలం పోలినాయుడు చెరువు ,తిప్పకాలనీ,పల్లాపల్లి వడ్డీపాలెం పరిసర ప్రాంతాల్లోని గిరిజన కాలనీలలో నివసిస్తున్న పేద, నిరుపేద చిన్నారులకు క్రిస్మస్ గిఫ్ట్ బాక్సులను ఆ సంస్థ చైర్మన్ ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా పి. ఎడ్వర్డ్ హాజరై ఆయన చేతుల మీదగా చిన్నారులకు గిఫ్ట్ బాక్సులు అందజేశారు.ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ సమాజ సేవలో నిస్వార్థంగా కృషి చేస్తూ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో పేద ప్రజల సంక్షేమానికి అంకితభావంతో సేవలు అందిస్తోంది. ప్రతి సంవత్సరం క్రిస్మస్ వంటి పండుగల సందర్భంగా చిన్నారుల ముఖాల్లో ఆనందం నింపేందుకు ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఫౌండేషన్ ప్రత్యేకత.ఈ సందర్భంగా పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు, బొమ్మలు, ఆట వస్తువులు మరియు అవసరమైన ఉపయోగిత సామగ్రితో కూడిన క్రిస్మస్ గిఫ్ట్ బాక్సులు అందజేశారు. బహుమతులు అందుకున్న చిన్నారులు హర్షోత్సాహాలతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ జాషువా డానియల్ , పాస్టర్ లూకా గారు పాస్టర్ లాజర్ పాస్టర్ ప్రభుదాసు బ్రదర్ డ్యానీ బాబు , బ్రదర్ రవి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ, "పేదలు మరియు గిరిజన చిన్నారుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగిస్తాము" అని తెలిపారు.

## విద్యతోనే పేదరికం అంతం

### గద్దె క్రాంతి కుమార్

**విజయవాడ డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి):–** విద్య ద్వారానే పేద కుటుంబాలలో మార్పులు వచ్చి ఉన్నత స్థానాలకు చేరే అవకాశం ఉందని పేదరికం అంతమవ్వాలంటే అది విద్యతోనే సాధ్యమని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం పటమట రైతు బజార్ వద్ద గల విశ్వభారతి స్కూల్‌లో చదువుతున్న పేద విద్యార్థినులు సోడిశెట్టి తనూజ, వర్షల స్కూల్ ఫీజుల కోసం ఆయన తన స్వంత నిధుల నుంచి రూ.15,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయాన్ని ప్రత్యక్షంగా స్కూల్ వద్దకు వెళ్లి స్కూల్ యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలు ఎలా చదువుతున్నారు వారి అభ్యాసంలో ఏమైనా అడ్డంకులు ఉన్నాయా అనే విషయాలను టీచర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్న పిల్లలు డబ్బుల కొరత వల్ల చదువును ఆపకూడదనే ఉద్దేశ్యంతో తన తండ్రి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వేలాది మంది విద్యార్థులను ఉన్నత చదువులు చదివించడం జరిగిందన్నారు. అదే బాటలో తాను కూడా అవకాశం ఉన్నమేరకు పేద విద్యార్థులకు సహాయం చేస్తూ ముందుకు సాగడం జరుగుతుందన్నారు. విద్యారంగం బలోపేతం కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకు మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. పటమట ఓల్డ్ పోస్టాఫీసుకు చెందిన సోడిశెట్టి కామేశ్వరరావు యాక్సిడెంట్ లో చనిపోగా ఆయన పిల్లలు సోడిశెట్టి తనూజ, వర్షల స్కూల్ ఫీజులు చెల్లించడం జరిగిందన్నారు.





# గ్రామ సేవకుల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు డిమాండ్

**కర్నూలు డిసెంబర్ 5 వుదయం న్యూస్ ప్రతినిధి** :గ్రామ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి .అంజిబాబు డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయము నందు ఆందోళన నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాజకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంజి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ సేవకుల సమస్యలు పరిష్కారం అవుతాయని గ్రామ సేవకులు వేయి కళ్లతో ఎదురు చూశారని కానీ కూటమి ప్రభుత్వం గ్రామ సేవకుల సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమైందని విమర్శించారు అక్రమ డ్యూటీలు వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రం విఆర్ఏలకు పే స్కేలు ఇచ్చి ఆదుకొందని తెలియజేశారు మన రాష్ట్రంలో కూడా గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పేస్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు అర్హత ఉన్న వీఆర్ఏలకు వెంటనే వీఆర్వో ప్రమోషన్లు ఇవ్వాలని రికార్డ్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు ఏళ్ల తరబడి నామినేలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని కోరారు అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20 శాతం నుండి 70 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరారు రెవెన్యూ డిపార్ట్ లో ఖాళీలన్నిటిని వీఆర్ఏల ద్వారా భర్తీ చేయాలని కోరారు రీ సర్వే పేరుతో పక్క గ్రామాలకు డ్యూటీలను వేసి వీఆర్ఏలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రిసర్వే సందర్భంగా చేసిన డ్యూటీలకు టీఏ.డీఏలు అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె మల్లయ్య జిల్లా నాయకులు భీమన్న శాంతిరాజు రంగన్న మహేష్ సిద్దలింగ తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి

### వైసీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి

**దువ్వూరు, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** మండలంలో గ్రామ స్థాయిలోపార్టీసిద్ధాంతాలు,లక్ష్యాలనుప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో వైసిపి గ్రామ కమిటీలు కృషి చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం యం. యర్రబల్లె గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలనునియమించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి సారథ్యంలో గ్రామ కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలన్నారు. ప్రజలతో మమేకమై తరచుగా సమావేశాలు కార్యక్రమాలు నిర్వర్తిస్తూ వైసిపి పార్టీని బలోపేతానికి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బుసా నారాయణరెడ్డి, యనమల రవీంద్రారెడ్డి, ఊటుకూరు ఆధరత్ రెడ్డి, యనమల వెంకటేశ్వరరెడ్డి, మూల ఈశ్వరరెడ్డి, సి. నాగూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే..

- నిర్లక్ష్యం వహిస్తే అనారోగ్యం తప్పదు
- మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

**బద్వేల్, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందనినిర్లక్ష్యం వహిస్తే అనారోగ్య బారిన పడక తప్పదని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం పురపాలక పరిధిలోని కోటవీధిలో ఫ్రైడే డ్రై డే లో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి మాట్లాడుతూ మనము నివసించే చుట్టూ పరిసర ప్రాంతాల నందుఎక్కడైనా నీరు నిల్వ ఉన్న, పాత డ్రమ్ములు, పాత టైర్లు ఉన్న తక్షణమే ప్రదేశాలలో పరిశుభ్రముగా ఉంచుకొని వాటిని తొలగించుకోవాలని తెలిపారు. పాత టైర్లు బయట వేయడం ద్వారా అందులో నీరు నిల్చి దోమలార్వ వృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గున్య కారక టైగర్ దోమలు ఉత్పత్తి అవుతాయి తద్వారా డెంగ్యూ, చికెన్ గున్య లాంటి జ్వరాలు వ్యాప్తి చెంది ప్రజారోగ్యాన్ని నష్టం కలుగుతుంది. కావున పాత టైర్ లు ఎక్కడైనా వుంటే తొలగించాలని తెలిపారు. అనంతరం కోటవీధి నందు నూతనంగా నిర్మిస్తున్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు కోటవీధి అర్బన్ సెంటర్ డాక్టర్ సౌమ్య , ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ సెక్రెటరీ లు మునిసిపల్ సిబ్బంది, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.




## నల్లపు రెడ్డి పల్లెలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

**పులివెందుల, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాలికల డిగ్రీ కాలేజ్ విద్యార్థులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలను రోడ్డు కు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను తొలగించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 33 మంది డీలర్లపై చర్యలు: ప్రొద్దుటూరు ఎమ్మార్వో

**ప్రొద్దుటూరు,డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** అక్రమాలకు పాల్పడిన మండలంలోని 33మంది రేషన్ దుకాణాల డీలర్లకు నోటీసులు జారీ చేశామని ఎమ్మార్వో గంగయ్య తెలిపారు. వీరి నుంచి వివరణలు తీసుకొని, తదుపరి చర్యలకు ఆర్డీవోకు పంపనున్నట్లు తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు, మంచానికి పరిమితమైన రోగులకు 25–30 తేదీల్లో వారి ఇళ్ల వద్దకే రేషన్ పంపిణీ చేయాలన్నారు. అయితే కొంతమంది డీలర్లు దీన్ని దుర్వినియోగం చేశారన్నారు. అటువంటి 33 మందికి నోటీసులిచ్చామన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్

**పులివెందుల, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని పెద్దరంగాపురం ప్రాంతంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే–డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి గృహాలను పరిశీలించి, పరిసరాలలో దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు.డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రై డే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని, ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైనర్లలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్:ఖాజా మౌనిద్దీన్ తెలిపారు.సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలను రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, శైలజ, ఆశా కార్యకర్త పద్మ పాల్గొన్నారు.




## గిరిజన సంక్షేమ గురుకులంలో పీటీఎం

**కావలి, డిసెంబరు 05, వుదయం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠ శాల కావలి లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ శుక్రవారం చేపట్టారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ప్రతిస్ఠాత్మ కముగా, రాష్ట్ర వ్యాప్తంగ, ప్రభుత్వపాఠ శాలల నందు, తల్లి దండ్రులు, టీచర్స్ లతో నిర్వహిస్తున్న, మెగా టీచర్స సమావేశం జరిగింది. ఈ సమావేశం ప్రిన్సిపాల్ శ్యామ్ సుందర్ అధ్యక్షతన చేపట్టారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యములు, చదువులందు తీసుకొంటున్న ప్రత్యేక చర్యలు గురించి క్లుప్తంగ వివరించడం జరిగింది. విద్యార్థుల అభ్యాసన, సామర్థ్యాలు, సత్ప్రవర్తన, ఉపాధ్యాయులపాత్ర, అంశములపై చర్చించి, సూచనలు, సలహాలు ఇవ్వడమైనది. ముఖ్య అతిధులుగ 26వ వార్డ్ ఇంచార్జి గంగినేని వెంకటేశ్వరనాయుడు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్ బాష, ఎస్.యం.సి చైర్మన్ మీనాక్షి ప్రసంగిస్తు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కొరకు అంకిత భావము తో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అది విద్య తోనే సాధ్యం అన్నారు. విద్య వివేకం, వివేకం సౌభాగ్యం తెస్తుందని, ఎక్కడ విద్య విరాజిల్లు తుందో అక్కడ అభివృద్ధి తాండవిస్తుంది అన్నారు. ప్రభుత్వం విద్య కు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని, ఎన్నో మంచి సదుపాయములు విద్యార్థులకు కల్పిస్తు న్నదిఅని,ఈ గురుకుల పాఠ శాల విద్యార్థులు, క్రమశిక్షణ తో, మంచి ఫలితాలు సాధించి, మీ గురువు లకు, తల్లి దండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, సూచించారు. సామాజిక కార్యకర్తలు మాల కొండారెడ్డి, సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ రవి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఐ లవ్ కావలి ఐకాన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా

**కావలి, డిసెంబరు 05, వుదయం న్యూస్:** నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని 'ఐ లవ్ కావలి' ఐకాన్ సెంటర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డితో కలిసి సందర్శించారు. కావలి పట్టణం నడిబొడ్డున ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ సెంటర్‌ను పరిశీలించారు. గ్యాలరీలో ఏర్పాటు చేసిన దేశభక్తి నాయకుల చిత్ర పటాలు, కావలి మాజీ ఎమ్మెల్యేల ఫోటో గ్యాలరీ, అలాగే 100 అడుగుల జాతీయ జెండాను వీక్షించారు. ఐకాన్ సెంటర్ ప్రత్యేకతలను, ఆకర్షణీయంగా రూపొందించిన డిజైన్‌ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి సెల్ఫీ దిగారు. కావలి ప్రజల హృదయంలో అందంగా, దేశభక్తి భావాలకు నాంది పలికే విధంగా ఈ ఐకాన్ సెంటర్ ఏర్పాటు చేయడం నిజంగా అద్భుతం అని కావలి ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్న ఈ ఐకాన్ సెంటర్ ఉందని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని అభినందించారు.

## కర్మకాండలకు దాతృత్వం చాటుకున్న సాంబ శివ చారిటబుల్ ట్రస్ట్

**ఆత్మకూరు డిసెంబరు ఐదో తేదీ వుదయం ప్రతినిధి** ఆత్మకూరు పట్టణంలో శ్రీ నిత్యన్న దాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఇటీవల వర్షాలకు మరణించిన పేద కుటుంబాలకు ఒక కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున 40 వేల రూపాయలు దాతృత్వంతో ఆ పేద కుటుంబాలకు తోడ్పాటున ఇవ్వడం జరిగింది. 3 వ వార్డు పరిధిలోని, సిద్ధంశెట్టి పెంచల బాబు, 50 సంవత్సరాలు. 07 వ వార్డు పరిధిలోని షేక్ ఆయేషా, 23 సంవత్సరాలు. 09 వ గడ్డం ఎల్లమ్మ , 80 సంవత్సరాలు 23 వ వార్డు పరిధిలోని, చాట్ల వెంకటయ్య, 52 సంవత్సరాలు ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ కుటుంబాలను ప్రత్యక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఒక్కొక్కరికి రూ.10,000 వంతున మొత్తంరూ..40,000 దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మీ కుటుంబాలకు నేనెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో మాలాంటి పేదవారి ఆకలిని తీరుస్తూ బస్టాండ్, నెల్లూరు పాలెం మరియు హాస్పిటల్ ఎదురుగా మంచినీరు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తిని తీరుస్తూ ఈనాడు మా కుటుంబ సభ్యులు మరణిస్తే మాకు రూ.10,000 దాతృత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆత్మకూరు పేద ప్రజల కష్టాలు తీర్చడానికి నేనున్నాను అంటూ మీరు మాకు అండగా నిలుస్తున్నారు మీలాంటి గొప్ప వ్యక్తి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆ దేవుని ఆశీస్సులు మీకు, మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్ నిర్మాణం

- మంత్రి కందుల దుర్గేష్
- పెరవలి మండలం ముక్కామల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం
- మెగా పీటీఎం సమావేశాలు నిర్వహించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన అద్భుతమని ప్రశంస
- విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన సమాజం సృష్టించే విధంగా కూటమి ప్రభుత్వం పని



**నిడదవోలు వుదయం ప్రతినిధి** విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన సమాజం సృష్టించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.శుక్రవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని ముక్కామల గ్రామంలో ఉన్న ఎస్.ఎన్.పి. జెడ్పీ హైస్కూల్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 3.0)లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులకు స్వయంగా మంత్రి దుర్గేష్ మధ్యాహ్న భోజనం వడ్డించారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందించి అభినందించారు.విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికనుగుణంగా ఉపాధ్యాయులు తయారు చేసిన ప్రోగ్రెస్ కార్డులను చూసి విద్యార్థుల అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏమవ్వాలో తెలుసుకొని సంబంధిత మార్గదర్శకత్వం అందించారు. సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులు రూపొందించిన చార్ట్ లను, ప్రయోగాలను పరిశీలించి ప్రశంసించారు. అనంతరం చిన్నారులతో కలిసి మంత్రి దుర్గేష్ సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ను స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. మెగా



పేటీఎం 3.0లో భాగంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

### విద్యావ్యవస్థలో వినూత్న ఆలోచనలు.. విప్లవాత్మక సంస్కరణలకు నాంది

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖకు పెద్దపీట వేశామన్నారు. పిల్లల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందింపజేసి తద్వారా వారిలో మానసిక వికాసంతో పాటు విద్యార్థుల అభిరుచులకనుగుణంగా వారికి తోడ్పాటు అందించే ఉద్దేశంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మధ్య అనుసంధానం కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుత ఆలోచన నుండి పుట్టిన కార్యక్రమమే ఈ మెగా పీటీఎం 3.0 అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా పీటీఎం సమావేశాలు అద్భుతంగా నిర్వహిస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు నిర్వహించిన పీటీఎంలు విజయవంతం అయ్యాయన్నారు. అన్ని సబ్జెక్టుల్లో బేసిక్ పట్టు సాధించేలా బలమైన పునాది వేసే కార్యక్రమమిది అని తెలిపారు.పిల్లల చదువులు ఎలా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం క్రింద రూ.15000 నగదు జమ చేస్తుందని తెలిపారు. తద్వారా ప్రభుత్వ బడుల్లో డ్రాపౌట్స్ సంఖ్య తగ్గి చేరికల శాతం పెరుగుతోందన్నారు.దీన్ని మొక్కుబడి కార్యక్రమంగా తీసుకోవద్దని అన్నారు. అందరూ కలిసి ఈ కార్యక్రమంలో నిమగ్నమై పనిచేస్తేనే కార్యక్రమ లక్ష్యం సాధించగలుగుతామన్నారు.కార్యక్రమాన్ని తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకొని పాల్గొనాలని సూచించారు. పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

### మాక్ అసెంబ్లీలో సత్తా చాటిన పమ్మి దీపికకు మంత్రి కందుల దుర్గేష్ అభినందన

మెగా పేటీఎం కార్యక్రమంలో భాగంగా అతిథులకు స్వాగతం అంటూ నృత్యం చేసిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి కందుల దుర్గేష్ వారికి కళల్లో మరింత తోడ్పాటు అందించేందుకు సాంస్కృతిక శాఖ తరపున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీలో పాల్గొన్న నిడదవోలు నియోజకవర్గం ఖండవల్లి జెడ్పీ హెచ్ ఎస్ లో చదువుతున్న పమ్మి దీపిక కు మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. మాక్ అసెంబ్లీలో ఎమ్మెల్యేగా తనదైన శైలిలో సత్తా చాటినందుకు ప్రశంసించారు. సమాజంలో మార్పు కోసం భవిష్యత్ లో ప్రజాప్రతినిధిగా అవ్వాలనుకుంటే తమ ఆశీస్సులు ఉంటాయని దీవించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా పెరవలి నుండి ముత్యాలవారి పాలెం వరకు రోడ్డు నిర్మించాలని పలువురు కోరారని, త్వరలోనే నెరవేరుస్తానన్నారు. గ్రామ, మండల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన





**కడప, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** కడప మెడికల్ విద్యార్థుల్లో గత కొంతకాలంగా కనిపిస్తున్న ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలు ఆత్మహత్యాప్రవృత్తులకు దారి తీస్తున్న నేపథ్యంలో, కడప గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల మానసిక స్థితి, భావోద్వేగాలు, విద్యా ఒత్తిడి ప్రభావం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బెంగళూరు నుంచి వచ్చిన డా. నెల్సన్ వినోద్ ప్రధాన వక్తగా పాల్గొని, మెడికల్ చదివే యువత ఎక్కువ సమయం అకడెమిక్ ఒత్తిడిలో గడపడం వల్ల వారి భావోద్వేగ సహనశక్తి దెబ్బతింటుందని, అలాంటి పరిస్థితుల్లో చిన్న సమస్యలు కూడా పెద్దవిగా అనిపించవచ్చని వివరించారు. విద్యార్థులు తమ భావోద్వేగాలను అణచివేయకుండా ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు లేదా నిపుణులతో పంచుకుంటే సమస్యల పరిష్కారం త్వరగా లభిస్తుందని సూచించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. జమున, వైస్ ప్రిన్సిపాల్ డా. కళ్యాణి, సైకియాట్రీ విభాగాధిపతి డా. వెంకట రాముడు, డా. అనిల్ కుమార్, క్లినికల్ సైకాలజిస్టు డా. లక్ష్మీనారాయణ, డా. సుభద్ర, డా. చరిత, డా. మేఘన తదితరులు హాజరయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంబీబీఎస్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం.విద్యార్థుల్లో సాధారణంగా కనిపించే ఒత్తిడి లక్షణాలు, ఎమోషనల్ అసెస్మెంట్ పద్ధతులు, ఆత్మహత్య ఆలోచనలను ముందుగానే గుర్తించే సూచికలు, ప్రమాదంలో ఉన్న విద్యార్థులకు క్లాస్‌మేట్స్ ఎలా సహాయం చేయాలి, కాలేజ్ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న కౌన్సెలింగ్ సదుపాయాల గురించి నిపుణులు వివరించారు. చిన్నపాటి ఆందోళనలను కూడా నిర్లక్ష్యం చేయకూడదని, అవి పెద్ద సమస్యలకు దారి తీయవచ్చని హెచ్చరించారు. "సమస్యలు ప్రతి ఒక్కరి జీవితంలో వస్తాయి. వాటిని దాచి పెట్టకుండా సరైన సమయంలో సహాయం తీసుకుంటే ఏ పరిస్థితినైనా అధిగమించవచ్చు" అని డా. నెల్సన్ విద్యార్థులకు సూచించారు. మానసిక ఆరోగ్యంపై ఇలాంటి కార్యక్రమాలు కాలేజీల్లో తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.




# విద్యార్థులు సెల్ ఫోన్, టివికి దూరంగా ఉండాలి

- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం
- 3.0 నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** విద్యార్థులను సెల్ ఫోన్, టివికి దూరంగా వుంచాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం ఆయన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0 స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్, ఎద్దుల సుబ్బమ్మ బాలికల ఉన్నత పాఠశాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ముందుగా అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ లో మాట్లాడుతూ కాను చదువుకున్న పాఠశాలకే తాను ముఖ్య అతిథిగా విచ్చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రులు వారి పనులే కాకుండా పిల్లలు బాగా చదువుకుంటున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించుకోవాలని తెలియజేశారు. పిల్లలకు చదువుతో పాటు క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని తెలిపారు. అదేవిధంగా వైవిఎస్ మున్సిపల్ హైస్కూల్ లో మాట్లాడుతూ విద్యార్థుల గురించి తల్లిదండ్రులు తెలుసుకునే ఉద్దేశ్యం తో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని వివరించారు. భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా ఎదగాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, భావి భారత పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయి లభిస్తుందని విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు మంచి నిష్ణాతులని, వారి సలహాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలన్నారు.

విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ కి దూరంగా వుండాలని, గొప్ప స్థాయిలో వున్న వారిని ఆదర్శంగా తీసికొని విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల నిరంతరం శ్రద్ధ వహించాలని తెలిపారు. పిల్లలు ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, జిల్లా పరిషత్ సిఈఓ ప్రొద్దుటూరు స్పెషల్ ఆఫీసర్ ఓబులమ్మ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, డిడిఓ రామాంజనేయులు, డిప్యూటీ డిఈఓ మీనాక్షి, ఎంఈఓ లు సావిత్రమ్మ , శోభారాణి, ఎంపిడిఓ సూర్యనారాయణ రెడ్డి, పాఠశాల చైర్మన్లు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కాశీ ప్రసాద్ రెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిల్లల చదువుల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

### ఏంఈఓ రామానాయుడు




**పులివెందుల, డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి)** పులివెందులలోని అహోబిలాపురం ప్రాథమిక పాఠశాల లో ఈరోజు తల్లితండ్రుల, ఉపాధ్యాయుల మెగా పి టీ ఎం 3 ఆత్మీయ సమావేశం లో ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డ్ కౌన్సిలర్ పద్మావతి విశిష్ట అతిధిగా పులివెందుల మండల ఎంఈఓ రామానాయుడు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు హేమాదేవి మరియు ఏంఈఓ రామానాయుడు తమ పిల్లలకు విలువైన సందేశాన్ని ఇచ్చారు.. కార్యక్రమం లో ఎస్ఎంసి చైర్మన్ లావణ్య వైస్ చైర్మన్ నవీన, సి ఆర్ ఎం టి లు సావిత్రి, రాంమోహన్ రెడి, ఉమ, ఓబులేసు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ నాథ్ రెడి, శశికళ, ఉష, ప్రమీల, సౌజన్య పాలొన్నారు



## అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెంచండి : పిడి రమాదేవి

**పులివెందుల, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని పెంచే విధంగా సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు చర్యలు చేపట్టాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ రమాదేవి అన్నారు. శుక్రవారం పులివెందులలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. పులివెందుల ప్రాంతంలో అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులు సంఖ్య చాలా తక్కువగా ఉందని పెంచడానికి అంగన్వాడి టీచర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి విద్యార్థులు ఉంటే వారిని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే పౌష్టిఆ హారం బాలింతలకు గర్భవతులకు తప్పనిసరిగా సరఫరా చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు టీచర్లు సమయపాలన పాటించి అందుబాటులో ఉండాలన్నారు. సమయపాలన పాటించకపోతే టీచర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. టీచర్లు అంగన్వాడి కేంద్రాలకి సమయానికి వచ్చి ఆయాల ద్వారా ఇంటింటికి వెళ్లి పిల్లలను కేంద్రాల్లో చేర్పించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**పులివెందుల, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లపురెడ్డి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బాలాజీ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశముందని ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిలువ లేకుండా ట్యాంకుల్లో ఎక్కువ రోజులు నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.. అధికారులు చెప్పే సలహాలు సూచనలు పాటించాలన్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మురుగునీరు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఇల్లు ఉంటుందని అలా ఉండకుండా చూసుకోవాలన్నారు వర్షాకాలంలో తప్పనిసరిగా దోమ తెరలు వాడాలని నల్లపురెడ్డి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బాలాజీ అన్నారు.



## ఆలపాటి సురేష్‌ని కలిసిన విశ్వనాథన్

**అమరావతి డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి** సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన యీ సమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను ఛైర్మన్ వివరించారు. అకాడమీ నిర్వహణ పై పలు అంశాలపై చర్చించారు. డైరక్టర్ విశ్వనాథన్ కు సి.ఆర్.మీడియా కార్యాలయం వద్ద సెక్రటరీ వి. మణిరాం, మేనేజర్ ఎం. భాస్కర నారాయణ స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ని డైరక్టర్ కు సెక్రటరీ మణిరాం పరిచయం చేశారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి ఎస్. శ్రీనివాస జీవన్, అకాడమీ అకౌంట్స్ అధికారి జి. శాంతారాం, లైబ్రేరియన్ వి.శేఖర్, ఇతర సిబ్బంది జాలి రెడ్డి, ఆదిత్య లు పాల్గొన్నారు.

# ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి

- రాజమహేంద్రవరంలోని ప్రసాదిత్య మాల్ లో సారథి సినిమాస్ ప్రారంభోత్సవం
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**రాజమహేంద్రవరం డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని ప్రసాదిత్య మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సారథి సినిమాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజమహేంద్రవరం నగరం పర్యాటకం, సంస్కృతి మరియు వినోద రంగాల్లో మరింత అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి తొలిమెట్టుగా ప్రసాదిత్యమాల్ ను భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో చలనచిత్ర అభివృద్ధికి అవసరమైన స్టూడియోలు, రీరికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్న క్రమంలో సారథి సినిమాస్ తో ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఏపీలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కొత్త ఫిల్మ్ పాలసీ తీసుకొస్తున్నామని ఈ క్రమంలో సినిమా రంగ పురోగతికి అవసరమైన అనేక విభాగాలు ఏపీకి రావాలని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సినిమా రంగ ఉన్నతికి అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి దుర్గేష్ భరోసానిచ్చారు. రాజమహేంద్రవరం నగరంలో కమర్షియల్ కాంప్లెక్స్ తో పాటు అద్భుతమైన మల్టీప్లెక్స్ ఏర్పాటు చేసిన ప్రసాదిత్యమాల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. డాల్బీ అట్మాస్ వంటి లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన ఈ స్క్రీన్స్ లో సినిమా చూస్తే సినిమా లవర్స్ అద్భుతమైన అనుభూతికి లోనవ్వడం ఖాయమన్నారు. సారథి సినిమాస్ స్క్రీన్స్ లో సాధారణ సినిమా చూసినా కూడా అద్భుత అనుభూతి కలుగుతుందన్నారు.

ఎన్నో అవాంతరాలు ఎదుర్కొని మొత్తానికి ప్రారంభానికి నోచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వినోదాన్ని అందించేందుకు ఇలాంటి ప్రాజెక్టులు మరింతగా ముందుకు రావాలని ఆశిస్తున్నాను. సాంస్కృతిక వైభవం, ఘనమైన చరిత్ర కలిగి తెలుగు భాషకు తొలి నుడికారం దిద్దిన ఆదికవి నన్నయ్య పుట్టిన నేల రాజమహేంద్రవరం నగరంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మల్టీప్లెక్స్ ఏర్పాటు కావడం శుభ పరిణామన్నారు. గోదావరి, కోనసీమ అందాలను, ప్రకృతి సౌందర్యాలను అద్భుతంగా వెండి తెరకెక్కించిన దర్శకులు ఆదుర్తి సుబ్బారావు, విశ్వనాథ్ తదితరులు ఎందరో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ముంబయిలో సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ లో పాల్గొన్న అంశాన్ని ప్రస్తావించిన మంత్రి దుర్గేష్ ఏఐ ఆధారిత టెక్నాలజీతో సినిమా రంగం కొత్త పుంతలు తొక్కనుందని అన్నారు. ఈ సందర్భంగా సినిమా రంగానికి సంబంధించి ఆంధ్రాలో మొట్టమొదటి స్టూడియోగా దుర్గయ్య ప్రారంభించిన ధవళేశ్వరంలోని దుర్గా మూవీ టౌన్ స్టూడియో పేరుగాంచినదని గుర్తుచేశారు.

## అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దాం

- ఎఫ్‌డీసీ ఎండీ విశ్వనాథన్‌కి మంత్రి కందుల దుర్గేష్ సూచన
- దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎఫ్ డీసీ ఎండీ విశ్వనాథన్





**అమరావతి డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి** అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దామని మంత్రి కందుల దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. గురువారం సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను వెలగపూడి సచివాలయంలో ఎఫ్ డీసీ ఎండీ కే.ఎస్ విశ్వనాథన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 20 నుండి 28 వరకు నిర్వహించిన గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించిన రాష్ట్ర శకటానికి వచ్చిన ప్రథమ బహుమతిని మంత్రి దుర్గేష్ కు చూపించారు. ఎఫ్ డీసీ నుండి మొట్టమొదటిసారిగా హార్ట్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా ఇతివృత్తంతో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీనటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అనంతరం రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ(ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై చర్చించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికపై మాట్లాడారు. నంది అవార్డులు, నందినాటకోత్సవాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇకపై ప్రతి ఏటా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కళాకారులకు అందించే కందుకూరి ప్రతిష్టాత్మక, విశిష్ట అవార్డుల అంశం చర్చకు రాగా వచ్చే ఏడాది సంబంధిత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.



## అధిక పరీక్ష ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**కడప, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** పదవ తరగతి అధిక పరీక్ష ఫీజుల పై కార్పొరేట్ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల విచారణ చేయడంలో విద్యాశాఖధికారులు జాప్యం ఎందుకు....ప్రశ్నించిన విద్యార్థి యువజన ప్రజా సంఘాల పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ నాయకులు కడప ,అన్నమయ్య జిల్లాలో పదవ తరగతి పరీక్షా ఫీజుల పేరుతో దోపిడికి గురి చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల విషయంలో విద్యాశాఖధికారులు ప్రధానంగా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి, కడప ,అన్నమయ్య జిల్లాల డీఈవోలు ఏం చేస్తున్నట్లు అన్ని విద్యార్థి యువజన ప్రజా సంఘాల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు మండిపడ్డారు. గురువారం కడప జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ కార్యాలయం ఎదుట వారు మాట్లాడుతూ... కడప ,అన్నమయ్య జిల్లాలో పదవ తరగతి పరీక్ష ఫీజులు 125 రూపాయలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల దగ్గర వసూలు చేయవలసి ఉండగా పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా 1000 రూపాయల నుండి 1500 రూపాయలు వరకు ఎటువంటి రసీదులు ఇవ్వకుండా కార్పొరేట్ ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడ్డారని, ఈ విషయమై పలుమార్లు పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్ కడప అన్నమయ్య, డీఈవోలు శంషుద్దీన్, సుబ్రహ్మణ్యంలు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఏ ఒక్క పాఠశాలలను తనిఖీ చేసిన దాఖలు లేవన్నారు. ఎందుకు విచారణ చేయడంలో జాప్యం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కేవలం కార్పొరేట్ ప్రవేట్ యాజమాన్యాల విషయంలో విద్యాశాఖధికారులు ప్రేక్షక పాత్ర వహించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్పందించి విచారణ చేయలేని పక్షంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్, ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు, పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టం సుబ్బారావు ,ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ జగన్ నాయక్, ఎన్ఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్న కుమార్, అంబేద్కర్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగిపోగు ఓబయ్య, ఆర్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.



## రూ.కోటి విలువచేసే వెండి మండపాన్ని సుబ్రహ్మణ్యేశ్వరునికి అందజేసిన ఆర్.వి.ఆర్ చౌదరి

**మోపిదేవి డిసెంబరు04 (వుదయం ప్రతినిధి):** మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆర్.వి.ఆర్ గ్రూప్ అధినేత,ఆర్.వి.ఆర్ డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చైర్మన్ రావి వీర రాఘవ చౌదరి , సౌభాగ్య లక్ష్మి దంపతులు గర్భాలయంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ఒక కోటి ఒక లక్ష యాభై మూడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయల విలువ చేసే 48 కేజీల 895 గ్రాములు బరువుగల వెండి మండపాన్ని గురువారం ఉదయం రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి చేతుల మీదుగా ఆలయ ఆవరణలో మండపాన్ని లాంఛనంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావుకి అందజేశారు. అర్చకులు వెండి మండపాన్ని శ్రీ స్వామివారికి అలంకరించి, దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

### దుకాణాలను తనిఖీ చేసిన తహసిల్దార్ సంజీవరెడ్డి

**దువ్వూరు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** ప్రజలకు నిత్యవసర సరుకులు రేషన్ దుకాణాలలో సక్రమంగా పంపిణీ చేయాలని మండల తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరు లోని రెండు రేషన్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. దువ్వూరులోని రెండు చౌక దుకాణాల్లో రికార్డులను తనిఖీ చేసి, కార్డుదారులకు నిత్యవసర వస్తువులు సక్రమంగా అందజేయాలని సూచించారు. తూకాలలో తేడా ఉండకుండా చూడాలని ఆయన డీలర్లకు సూచించారు. కార్డుదారుల నుంచి ఫిర్యాదు వస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ జాన్సన్, వీఆర్వో జహీరుద్దీన్ వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కలను త్వరగా నిజం చేయాలి

### టిడిపి ఇన్‌చార్జి రితీష్ రెడ్డి



**బద్వేల్, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** పేదలతన సొంత ఇంటి కలను త్వరగా నిజం చేయాలి అనే లక్ష్యంతో అధికారులునిర్మాణాలు చేపట్టి వారిని గృహప్రవేశాలు చేసే విధంగా పనిచేయాలని టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి అన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0, 2.0 సమీక్ష గురువారం సమావేశం నిర్వహించిన అనంతరం . బద్వేల్ మునిసిపాలిటీ పరిధిలో వల్లెర వారి పల్లెలో నిర్మాణంలో ఉన్నటువంటి ప్రధానమంత్రి అర్బన్ హౌసింగ్ ఇళ్లను హౌసింగ్ పీడీ కలిసి బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కే రితీష్ రెడ్డి వాటి పురోగతి మౌలిక సదుపాయాలపై ఆరా తీయడం జరిగింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 కింద మంజూరైన 5600 ఇళ్ల నిర్మాణ పురోగతిలో ప్రస్తుతం కొన్ని ఇళ్ల పనులు బేస్మెంట్ దశలో, మరికొన్నివి గోడల వరకు, ఇంకొన్ని స్లాబ్ వరకు పూర్తి అయినట్లు పరిశీలించాను. పేదల సొంత ఇంటి కలను త్వరగా నిజం చేయాలి అనే లక్ష్యంతో, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాను.కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని గుర్తుచేస్తూ, ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ₹23 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపాను. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద స్వంత భూమి కలిగిన వారికి మంజూరైన 1200 ఇళ్ల నిర్మాణం త్వరగా ప్రారంభం కావడానికి, వారికి పోజిషన్ సర్టిఫికెట్లు వెంటనే అందించాలని హౌసింగ్ పీడీ గారికి సూచించాను. బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ కూడా ఈ సమీక్షలో పాల్గొని, పేదలకు ఇచ్చే ఇళ్ల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనులు త్వరగా పూర్తి చేసి త్వరలోనే ఇళ్లను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి రాజారాం , మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి ఎల్ ఎస్ బి డ్యాం చైర్మన్ ఈగ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్‌సీఎన్ స్పాన్సర్షిప్ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**కలసపాడు, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులైన డాక్టర్ గీత, థామస్ రెడ్డి, ల సహాయ సహకారాలతో విద్యార్థినీ విద్యార్థులకు క్రిస్మస్ పండగ సందర్భంగా దుస్తులు, దుప్పట్లు, మైండ్ గేమ్, మరియు నైతిక విలువలు నేర్పు పుస్తకాలను, పాఠశాల కరస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మారుమూల గ్రామమైన కలసపాడు నందు కార్పొరేట్ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు విద్య నందించాలని సంకల్పంతో, పాఠశాల ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా మారుమూల ప్రాంతంలో ఉన్న తల్లి తండ్రి లేక ఒంటరిగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి స్పాన్సర్షిప్ ప్రోగ్రాం ని ఏర్పాటుచేసి, వారి భవిష్యత్తుకు పునాదులు వేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు చేసుకొని మంచిగా చదివి ఉన్నత ఉద్యోగాలను సంపాదించుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.



## నూతన రైతు సేవా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**అవనిగడ్డ డిసెంబర్04 (వుదయం ప్రతినిధి):** అవనిగడ్డలో నూతన రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. స్థానిక రెవెన్యూ హాల్ ఎదురుగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.23.94 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.4లక్షలు కలిపి ఈ భవనాన్ని నిర్మించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి, పీఏసీఎస్ చైర్మన్ యలవర్తి నాగ మునేశ్వరరావు (చిన్నా), తహసీల్దార్ కే.నాగమల్లేశ్వర రావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈ బ్రహ్మానందబాబు, ఏడీఏ జయప్రద, ఏఓ శుభ హారిక, మురళీకృష్ణ, ఆయా శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## దేవరపల్లి కల్వర్టు నిర్మాణ శంకుస్థాపన

**చింతూరు , డిసెంబర్ 04 వుదయం న్యూస్ :** గూడూరు పంచాయతీ పరిధిలోని దేవరపల్లి గ్రామంలో చాలాకాలంగా కొనసాగుతున్న రాకపోకల సమస్యలను నివారించేందుకు కల్వర్టు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన నిర్వహించబడింది. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడవి బుజ్జి, ఎంపిటిసి సున్నం గౌరమ్మ, పీసా ఉపాధ్యక్షుడు కూర సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గొల్లు అమృతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దేవరపల్లి గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కల్వర్టు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తయ్యిన తరువాత గ్రామ ప్రజలకు సులభమైన రాకపోకలు లభిస్తాయని పేర్కొన్నారు.

## ఇంటి స్థలాల కోసం 16న వేలాదిగా తరలిరండి

### ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

**కడప, డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చేంతవరకు, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన పోరాడి సాధిస్తుందని, అర్హులైన వారు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని, ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. బుధవారం టూ టౌన్, మృత్యుంజయ కుంట ప్రాంతాలలో, తస్లీమ్, బాల చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటి స్థలాల దరఖాస్తులను నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ...నగరంలో ఇంటి స్థలాల కోసం 30, 40, సంవత్సరాల నుండి ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలాలకు నోచుకోవడం లేదని, ఒక ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలు కలసి నివసిస్తున్నారని, ఇలాంటి వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలను, నివాస గృహాలను మంజూరు చేయాలని అయన కోరారు.గత ప్రభుత్వాలు వారి వారి గొప్పల కోసం, ఎన్ని లక్షల మందికి ఇల్లులు ఇచ్చాం అని చెప్పుకోవడానికి సంఖ్య ఉపయోగపడిందే కానీ! క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికీ ఇళ్లను ఇవ్వలేకపోయారన్నారు. పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చేంతవరకు వారి పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తుందని, ఈనెల 16వ తేదీన చలో కార్పోరేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని, ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో, చాంద్ బేగం, కరిమున్, ఆయేషా, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.




## చీరలు పంపిణీ

**అవనిగడ్డ డిసెంబర్04 (వుదయం ప్రతినిధి):** దక్షిణ చిరువోలులంక గ్రామ సచివాలయం లో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ -6(డి.ఎ) డి.పద్మావతి , మాదివాడ రాము దంపతుల పెద్ద కుమారుడు అయిన మాదివాడ యోజిత్ శ్రీ సాయి పుట్టినరోజు సందర్భంగా తాను చదువుతున్న విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం హై స్కూల్ లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకి మిఠాయిలు పంచారు ఆ తర్వాత ఆ స్కూల్లో పనిచేసే ఆయమ్మ లకు చీరలు ని అశ్వారావుపాలెం గ్రామ సర్పంచ్ మరియు విద్యానికేతన్ సంస్థల అధినేత పంద్రాజు లంకమ్మ ప్రసాద్ చేతులు మీదుగా వీటిని అందజేశారు.

## ప్రాంతీయ అభివృద్ధి కేంద్రంగా తిరుపతి ఇవ్వాలి

### ప్రత్యేక రాష్ట్రం లేదా రాజధానికి డాక్టర్ కుంచం డిమాండ్



**కడప,డిసెంబర్ 04, (వుదయం ప్రతినిధి)** ప్రాంతీయ అభివృద్ధికి కేంద్రంగా తిరుపతి తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రాయలసీమ రాష్ట్ర సమితి ప్రత్యేక రాష్ట్రం లేదా రాజధాని తిరుపతి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కుంచం వెంకట సుబ్బారెడ్డి లేఖ రాశారన్నారు. ఆలోచనల మేరకు సమీప భవిష్యత్తులో తిరుపతి ప్రాంతం రాయలసీమ, నెల్లూరు జిల్లాల ప్రాంతీయ అభివృద్ధి కేంద్రంగా రూపుదిద్దుకోనున్నది. సీనియర్ ఐఏఎస్ అధికారి ముఖ్య పాలనాధికారిగా పనిచేసే ఆ కేంద్రంలో 9 జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా వ్యవహరించనున్నారు. అన్ని రకాల భూకేటాయింపులు, కొత్త పరిశ్రమలకు రాయితీలు, ఇతర దీర్ఘకాల అభివృద్ధి ప్రణాళికల విషయంలో సర్వాధికారాలతో పని చేసే ఆ పాలనావ్యవస్థకు, ప్రాంతీయ అభివృద్ధికి వచ్చే బడ్జెట్లో ప్రత్యేక నిధుల కేటాయింపులు కూడా ఉంటాయని తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సందర్భంగా ఏర్పాటైన శ్రీకృష్ణ కమిషన్ చేసిన ముఖ్యమైన సూచనలలో అభివృద్ధి వికేంద్రీకరణ ప్రధానమైన అంశం. ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగింది. ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ఆంధ్ర ప్రాంతాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులతో విభజన హామీల రూపకల్పన కూడా జరిగింది. గత పదేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, సామరస్యం ఆధారంగా చెప్పుకోదగిన స్థాయిలో ఉన్నత విద్య, వైద్య ఆధారిత సంస్థలు ఏర్పడ్డాయి. ప్రాంతాల సమగ్రాభివృద్ధి పేరుతో 2019-2024 మధ్యకాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసిన మూడు రాజధానుల ప్రతిపాదనకు గత ఏడాది జరిగిన ఎన్నికల్లో మద్దతు లభించలేదు. గత ఏడాది రాష్ట్రాధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ భాగస్వామి కావడంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం కీలకంగా వ్యవహరించే అంశానికి ప్రాధాన్యత పెరిగింది. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి మూడు ప్రత్యేక జోన్లను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటన చేశారు. తొలినుంచి విభజిత ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధి వికేంద్రీకరణ డిమాండ్కు అనుగుణంగా ఆ ప్రకటన ఉంది. దీనినిబట్టి రాయలసీమ పరిధిలోని అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లా కూడా రాయలసీమ ప్రాంతీయ అభివృద్ధి మండలి పరిధిలోనికి రానున్నది.

### 9 జిల్లాల కేంద్రంగా పనిచేసే ఈ జోన్

మొత్తం 9 జిల్లాల అభివృద్ధికి తిరుపతి కేంద్ర స్థానం కానున్నది. ఆ జోన్ కు ముఖ్య కార్య నిర్వహణాధికారి (సీఈఓ) గా సీనియర్ఐఏఎస్ అధికారి వ్యవహరించనుండగా రాయలసీమ, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు అధికారిక సభ్యులుగా వ్యవహరించనున్నారు. సీమ సిఈఓగా కృష్ణబాబు ఇప్పటికే 1993 బ్యాచ్కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుతం ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్న మొవ్వ తిరుమల కృష్ణబాబు రాయలసీమ ప్రాంతీయ అభివృద్ధి కేంద్ర సి ఈ ఓ గా నియమితులయ్యారు. అధికారిక సమాచారం ప్రకారం 9 జిల్లాల కేంద్రంగా పనిచేసే ఈ జోన్ భవిష్యత్తులో కొత్తగా ఏర్పడే పరిశ్రమలకు అనుమతులు, భూకేటాయింపులు చేయ డం నుంచి రాయలసీమ సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన దీర్ఘకాలిక ప్రణాళికల రూపకల్పన, అమలు కార్యక్రమాలలో కీలక భూమిక పోషించనున్నది. స్థానికంగా అభివృద్ధి పరంగా జరిగే అన్నిరకాల పనులపై సాధికార అజమాయిషీ కలిగివుంటుంది. పూర్తి స్థాయిలో అధికారిక వ్యవస్థగా పనిచేసినా స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పనిచేసే వెసులుబాటు కూడా ఉంటుంది. అవసరాన్ని బట్టి ప్రజాప్రతినిధుల తరపున రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు చెందిన 7 గురు మంత్రులతో పాటు ఒకరిద్దరు సీనియర్ నాయకులు జోన్ సలహా, సమన్వయ బాధ్యతలను నిర్వహించే అవకాశాలుకూడా ఉన్నాయి. అన్నిటిని మించి జోన్ ద్వారా ప్రణాళికల అమలు కోసం వచ్చే ఏడాది రాష్ట్ర బడ్జెట్లో ఇతర సాధారణ కేటాయిం పులు కాకుండా ప్రత్యేక నిధుల కేటాయింపులు కూడా ఉంటాయని కూడా తెలుస్తోంది. రాయలసీమ అభివృద్ధి జోన్ వ్యవస్థ నిర్మాణ సంబంధిత కార్యక్రమాలను త్వరగా పూర్తి చేసి 2026 సంవత్సరం ఆరంభం నుంచే అమలులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నట్టు సమాచారం.





# సీఎం సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి**

**ఖానాపురం, (వుదయం ప్రతినిధి):**
మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల సభ్యులు మహిళా సంఘాల మహిళలు నర్సంపేటలో నిర్వహించే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లినట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం మండల వ్యాప్తంగా 16 ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు, కార్లు, టాటాఏసీలు, టాటా మ్యాజిక్‌లు, ఆటోలు, టూవీలర్లు తదితర వాహనాల ద్వారా భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు మహిళలు తదితరులు తరలి వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 21 గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యుల అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వామన్ పల్లి గ్రామంలో త్రిముఖ పోటీ

**గద్వాల డి (వుదయం ప్రతినిధి)**
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం వామన్ పల్లి గ్రామంలో త్రిముఖ పోటీ నెలకొన్నది. వామన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వామన్ పల్లి, జీరలంక, నర్సన్ దొడ్డి గ్రామాలు ఉండగా వామన్ పల్లి గ్రామ పంచాయతీలో సుమారు 1,113 ఓటర్లు ఉన్నారు. వామన్ పల్లిలో 530, జీరలంకలో 123, నర్సన్ దొడ్డిలో 460 ఓటర్లు ఉన్నట్లు సమాచారం. వామన్ పల్లి గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా బోయ రాములు పోటీ చేయగా కత్తెర గుర్తు కేటాయించారు. అదే గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా రంగస్వామి పోటీ చేయగా బ్యాట్ గుర్తు కేటాయించారు. నర్సన్ దొడ్డి గ్రామం నుంచి వామన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పర్వతరెడ్డి పోటీ చేయగా ఉంగరం గుర్తు కేటాయించారు. ఈ నెల 11న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వామన్ పల్లి గ్రామంలో పోటీలో ఉన్న అభ్యర్థులు ఇంటింటి ప్రచారం మొదలుపెట్టారు. ఉదయం, సాయంత్రం ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. తమను గెలిపిస్తే గ్రామానికి చేయబోయే అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తూ ప్రచారాలను కొనసాగిస్తున్నారు. కేవలం ఐదు రోజులే ప్రచారానికి గడువు ఉండటంతో ప్రతి ఓటరును పలుమార్లు కలిసి తమకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.



# మెజారిటీ స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది

**లింగాల కమల్ రాజ్**

**మధిర,(వుదయం ప్రతినిధి)**
మధిర మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామ పంచాయతీ సర్పంచులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటు స్థానిక నాయకులను కలిసి సూచనలు ఇచ్చి గెలుపు కొరకు దిశా నిర్దేశం చేసి మండలంలో మెజారిటీ స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపొందుతుందని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాటూరా మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి.
ఆ గ్రామాల నాయకులు సంబారి లక్ష్మణ్ రావు,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,మేడిశెట్టి నాగేశ్వరరావు, పల్లపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# తోట సుధాకర్ కు ఉత్తమ ప్రతిభా అవార్డు

**హనుమకొండ, (వుదయం ప్రతినిధి) :**
సీనియర్ జర్నలిస్టు, ప్రజాపక్షం ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ తోట సుధాకర్ కు ప్రజాపక్షం దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభా అవార్డు లభించింది. హైదరాబాద్ లోని బండ్ల గూడలోని కేంద్ర కార్యాలయంలో పత్రిక 7వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సుధాకర్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక, నగదు పారితోషికం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి నవచేతన విజ్ఞాన సమితి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ప్రజాపక్షం ఎడిటర్ మక్కెన సుబ్బారావు, నవచేతన కార్యదర్శి బి. మోహన్ రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు, జీఎం మదన్,
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బొమ్మగాని కిరణ్ కుమార్, అసోసియేట్ ఎడిటర్ పాల్గొన్నారు, అసిస్టెంట్ ఎడిటర్ పి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భరణి పాడులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్



**వేంసూర్ (వుదయ ప్రతినిధి)**
వేంసూరు మండల పరిధిలోని భరణిపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందపాటి మహేశ్వర్ రెడ్డి మందపాటి వెంకటరెడ్డి మాదిరాజు మురళి సింగపోగు రాజేష్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లంకా రాధ మరియు వార్డ్ నెంబర్లు గద్దల వెంకమ్మ కంచర్ల మరియమ్మ చుక్క వెంకటేశ్వరి సింగపోగు నాగమణి గుళ్ళపూడి రమేష్ మదపాటి మహేశ్వర్ రెడ్డి షేక్ సలీం దొంత పుల్లమ్మ
బి ఆర్ ఎస్ నాయకులు కలిసి కందుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు .



# మెగా ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**మధిర,(వుదయం ప్రతినిధి)**
మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిదానపురం ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ, పెన్సు,పాడ్, పెన్సిల్,రబ్బరు,మార్కర్స్ అందజేశారు.
పాఠశాలకు ఒక బీరువా రెండు మెడికల్ కిట్లు 10 ప్లాస్టిక్ కుర్చీలు,ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు,ఒక వాలీబాల్ ఒక నెట్టు సమకూర్చారు.శుక్రవారం నాడు జరిగిన కార్యక్రమానికి ఎన్.హెచ్.ఏ.ఐ.టెక్నికల్ మేనేజర్ రాహుల్,ఇంజనీర్ వెంకట్, మెగా ప్రాజెక్టు మేనేజర్ రెడ్డయ్య, హెచ్ఆర్ మహేంద్ర గౌడ్,ఎస్. క్యూ.ఈ.ఎం ఇండిపెండెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం,అడ్మిన్ సమరా రెడ్డి,నీరజ్,
సూపర్వైజర్ ప్రసాద్ పాల్గొన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కృష్ణకుమారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. నారాయణదాసు పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉనికిచర్ల గీతా కార్మిక సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

**హనుమకొండ, (వుదయం జిల్లా ప్రతినిధి) :**
ఉనికిచర్ల గ్రామ గీతా కార్మిక సొసైటీ కమిటీ ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటీ అధ్యక్షులుగా కోటగిరి రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా నాతి శాంతి కుమార్ గౌడ్,కార్యదర్శిగా కోటగిరి శ్రీనివాస్ గౌడ్ కోశాధికారిగా ఆరెలి రవీందర్ గౌడ్, గౌరవ సలహాదారు తాళ్లపల్లి సతీష్ కుమార్ గౌడ్ గౌరవ సలహాదారులుగా బుర్ర రాజేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు కోటగిరి శివా గౌడ్, నాతి కుమారస్వామి గౌడ్ , ఆరెల్లి చిరంజీవి గౌడ్, నాతి నవీన్ గౌడ్, ఆరేల్లి సాంబరాజు గౌడ్, సట్ల రవీందర్ గౌడ్, ఆరేల్లి రాజు గౌడ్ లను గీతా కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గీతా కార్మిక సొసైటీ అభివృద్ధికి గీతా కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ గీత కార్మికులు పాల్గొన్నారు.



# ఎలక్షన్ నియమవాలి ప్రకారమే ప్రచారం నిర్వహించాలి

**భద్రాద్రి కొత్తగూడెం (వుదయం ప్రతినిధి)**
చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంత ప్రాంతంలో టూ టౌన్ ఎస్ హెచ్ ఓ డి. ప్రతాప్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్ పాల్గొని మాట్లాడుతూ..
పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల నియమవల్ని తప్పనిసరిగా పాటిస్తూ ప్రచారానికి అవసరమైన పోలీసు మరియు తహసిల్దార్ అనుమతులు తీసుకొని ప్రచారాన్ని నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేకమైన పనులు గాని ఎటువంటి గొడవల్లో ఉంటే పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం.
జీవితాంతం కోట్ల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ బైండోవర్ కేసులో అవుతాయి.
ఓటర్లకు నజరాణాలు ఇస్తూ పట్టుపడితే జైలు పాలు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మనీషా టూ టౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేజీ మల్యాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్



**వేంసూర్ (వుదయ ప్రతినిధి);**
వేంసూరు మండల పరిధిలోని కేజీ మల్యాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కేజీ మల్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కారుమంచి రజిని వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి కేజీ మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.



# చిన్న చింతరేవుల గ్రామంలో పోటాపోటీగా ఎన్నికల ప్రచారాలు

**గద్వాల డిఉదయం ప్రతినిధి**
ఈ ఒక్క సారి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని ఒకరు గతంలో చేసిన అభివృద్ధి చూసి మరోసారి ఓటు వేసి గెలిపించాలని మరొక్కరు జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం చిన్న చింతరేవుల గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మొదటి విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం చిన్న చింతరేవుల గ్రామంలో కత్తెర గుర్తు అభ్యర్థిగా రాజేష్ అయ్యా, ఉంగరం గుర్తు అభ్యర్థి ప్రభాకర్ గౌడ్ తమ ప్రచారాలను నిర్వహిస్తు ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఈ సందర్భంగా కత్తెర గుర్తు అభ్యర్థి రాజేష్ అయ్యా మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ ఎంపీడీకే అరుణ ఆశీస్సులతో చింతరేవుల గ్రామ సర్పంచ్ అభ్యర్థి పోటీలో ఉన్నానని,
తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, గ్రామానికి సేవ చేస్తూ రుణాన్ని తీర్చుకుంటానని, కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గతంలో గ్రామ సర్పంచ్ గా శిల్ప ప్రభాకర్ గౌడ్ ఉన్నప్పుడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి ప్రభాకర్ గౌడ్ తెలిపారు.గ్రామంలో గతంలో సీసీ రోడ్డు నిర్మాణాలు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లుణ, తాగునీటి కొరత కష్టాలనుండి ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్య క్రమాలు, అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాని అభివృద్ధిలో నడిపించడం జరిగిందని, మరోసారి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ప్రభాకర్ గౌడ్ తెలిపారు.



# కేజీ మల్యాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్

**వేంసూరు (వుదయం ప్రతినిధి )**
వేంసూరు మండల పరిధిలోని కేజీ మల్యాల గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కేజీ మల్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా పొట్రూ నాగేశ్వరమ్మ వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కేజీ మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలి

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**
**జయశంకర్ భూపాలపల్లి**
**(వుదయం జిల్లా ప్రతినిధి):**



2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు, అలాగే 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు పోటీ చేయు సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులకు అభ్యర్థుల గరిష్ఠ ఖర్చు పరిమితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు అందిన విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన మార్గదర్శకాల ప్రకారం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ 2,50,000./ 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ 1,50,000,/ 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ 50,000/, 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ - ఉపసర్పంచ్ 30,000/,జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల పుస్తకాలను సక్రమంగా నిర్వహించాలని, నిర్ణయించిన పరిమితులకు లోబడి ఖర్చు చేయాలని, ఎన్నికల నియమాలు ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఖర్చుల పరిశీలన మరియు సంబంధిత పత్రాలు సమర్పణపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.గ్రామస్థాయిలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు.



# సిపిఐ గెలుపుతోనే మల్లారం అభివృద్ధి

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు.**

**మధిర,డి(వుదయం ప్రతినిధి):**
మల్లారం గ్రామాభివృద్ధే సిపిఐ లక్ష్యమని,ప్రజలు ఇచ్చే విశ్వాసం,మద్దతుతో గ్రామ సమస్యల పరిష్కారానికి కామ్రేడ్ మందడపు రాణి కృషి చేస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ సర్పంచ్ అభ్యర్థి మందడపు రాణి గెలుపుని కాంక్షిస్తూ శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబుతో కలిసి హేమంతరావు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి కోసం మందడపు రాణికి ఒక్క అవకాశం గ్రామ ప్రజలు ఇవ్వాలని హేమంతరావు కోరారు.ఇక్కడ సిపిఐ గెలిస్తేనే కాంగ్రెస్ భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. అభివృద్ధికి అడ్డుపడే వారికి ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచన చేయాలన్నారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కరివేది రాంబాబు,మహిళా కాంగ్రెస్ మధిర మండల అధ్యక్షురాలు దుర్గ భవాని, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పరుచూరి రాము,మచ్చ వెంకటేశ్వరావు,నలమల శేఖర్,కొంగర రమేష్,కాంగ్రెస్,సిపిఐ గ్రామ శాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కలలు కనాలి వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**జయశంకర్ భూపాలపల్లి**
**(వుదయం జిల్లా ప్రతినిధి):**
విద్యార్థులు కలలు కనాలి, వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక శాంతి నికేతన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 53వ విద్యా, వైజ్ఞానిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఎన్నో నూతన ఆవిష్కరణలు మీ నుండి రావాలని ఆకాంక్షించారు. ఆకాశంలో ఎగిరే పక్షులను చూసే రైట్ సోదరులు విమానాన్ని తయారు చేశారని, ప్రకృతిని, పరిసరాలను గమనించడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని విద్యార్థులకు గుర్తుచేశారు. మానవ జీవితంలో సైన్స్ ఎంతో కీలకమని, అది మన జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ కలలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు.ప్రతి సంవత్సరం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆదేశానుసారం జిల్లాలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని, దీనికి అనుగుణంగా డిసెంబరు 5, 6 తేదీలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో 147 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు , 77 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ను , సైంటిఫిక్ యాటిట్యూడ్ ను పెంపొందించడానికి, భావిశాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే 13 సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఎగ్జిబిట్లను సందర్శించుటకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల విద్యా వైజ్ఞానిక స్టాళ్లు పరిశీలించి అభినందించారు .ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎన్నికల పరిశీలకు రాలు

**మహబూబ్ నగర్( వుదయం ప్రతినిధి)**
మహబూబ్ నగర్ రూరల్ మండలం కోడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్ ను గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి ఐ.ఏ.ఎస్ శుక్రవారం సందర్శించారు.
గ్రామ పంచాయతీ సర్పంచ్ ,వార్డ్ సభ్యుల స్థానాలకు జరుగుతున్న మొదటి విడత ఎన్నికల్లో పోలింగ్ సజావుగా,ప్రశాంతంగా నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# చిన్న మల్యాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్

**వేంసూర్ (వుదయ ప్రతినిధి)**
వేంసూరు మండల పరిధిలోని చిన్న మల్యాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు.
ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చిన్న మల్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పుచ్చకాయల రాధమ్మ వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి కేజీ మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.



# బేకింగ్ సోడాను బెడ్‌కింద పెడితే ఏమవుతుంది?

బేకింగ్ సోడా వంటతో పాటు ఇప్పుడు మీ నిద్ర నాణ్యత, గది గాలి శుభ్రతను మెరుగుపరచడానికి కొత్త ట్రెండ్‌గా మారింది. సోడియం బైకార్బోనేట్ దుర్వాసనలను గ్రహించి, గాలిని తాజాగా మారుస్తుంది. ఇది పడకగదిలో శ్వాస సమస్యలను తగ్గించి, నిద్రను మెరుగుపరుస్తుంది. వంటగదిలో కేకులు, అప్పాలు చేయడానికి లేదా కొన్ని మొండి మరకలను తొలగించడానికి మాత్రమే ఉపయోగించే బేకింగ్ సోడా ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారింది. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు తమ నిద్ర నాణ్యత, గదిలోని గాలి శుభ్రత గురించి ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యకు బేకింగ్ సోడా చాలా చవకైన, ప్రభావవంతమైన పరిష్కారం అని నిపుణులు, సోషల్ మీడియా వినియోగదారులు చెబుతున్నారు. బేకింగ్ సోడాలో ఉండే సోడియం బైకార్బోనేట్ అనేది తేలికపాటి ఆల్కలీన్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. బేకింగ్ సోడా గదిని పరిమళభరితంగా చేయకపోయినా దుర్వాసనను తొలగించి గాలిని తాజాగా మారుస్తుంది. పడకగదిలోని కాలుష్యం లేదా దుమ్ము కారణంగా మీకు ఊపిరాడనట్లు అనిపించినప్పుడు, బేకింగ్ సోడా ఉపయోగపడుతుంది. రాత్రిపూట ముక్కు మూసుకుపోవడం లేదా ఊపిరాడకపోవడం వల్ల నిద్ర పట్టడంలో ఇబ్బంది పడేవారికి బేకింగ్ సోడా ఒక చవకైన ఉపశమన మార్గం. ఇది చిన్నపాటి శ్వాస సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. మీరు పడకగదిలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి బేకింగ్ సోడాను ఉపయోగించాలనుకుంటే.. ఈ సాధారణ పద్ధతిని అనుసరించండి.. గిన్నె ఎంచుకోండి: శుభ్రమైన గాజు పింగాణీ లేదా మందపాటి ప్లాస్టిక్ కప్పు లేదా చిన్న గిన్నెను తీసుకోండి. పొడిని చల్లండి: ఈ గిన్నెలో బేకింగ్ సోడా పొడిని చదునైన ఉపరితలంపై పడేలా తేలికగా చల్లండి. ఉంచాల్సిన స్థలం: ఆ గిన్నెను



ఎవరూ తన్నకుండా లేదా నెట్టకుండా సురక్షితంగా మంచం కింద ఉంచండి. చాలా మంది దీనిని మంచం మధ్యలో ఛాతీకి దగ్గరగా ఉన్న ప్రాంతాన్ని ప్రభావితం చేయడానికి ఉంచుతారు. గాలి నాణ్యతను మెరుగ్గా ఉంచడానికి ప్రతి 3 నుండి 4 వారాలకు ఒకసారి ఆ పాత పొడిని తీసివేసి, కొత్త బేకింగ్ సోడాను మార్చడం చాలా ముఖ్యం. వంటకు మించి ఇంటి వాతా

వరణాన్ని మెరుగుపరచడంలో బేకింగ్ సోడా చూపించే ప్రభావం దానిపై మీ దృక్పథాన్ని ఖచ్చితంగా మారుస్తుంది.

స్వభావం కలది. దీని ముఖ్యమైన లక్షణం ఏమిటంటే.. ఇది గాలిలోని దుర్వాసనలను గ్రహించే అద్భుతమైన

# రెండు వారాల పాటు మెంతులు తీసుకుంటే..



మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. మెంతులు ఆరోగ్యానికి మంచిదనే విషయం అందరికీ తెలిసిందే. మెంతుల్లోని ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, సోడియం, పొటాషియం, విటమిన్-డి, విటమిన్- సి తదితర పోషకాలు ఉంటాయని, మెంతులో ఆరోగ్యానికి ఎంతో మంచివని నిపుణులు సూచిస్తున్నారు. రక్తహీనతను తొలగిస్తుంది: మెంతి గింజలు శరీరంలోని రక్తహీనతను తొలగించడంలో బాగా పని చేస్తాయి. ఇందులో కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిని స్థిరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: డయాబెటిస్ ఉన్న వారికి ఇది మంచి ఔషధమని నిపుణులు చెబుతున్నారు. మెంతులు పేగుల్లో కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పని చేస్తుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉండడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అలాగే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. జీర్ణక్రియ: మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మెంతులు గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి. మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో వాటిని తింటే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయంటున్నారు. అధికం తీసుకుంటే కూడా ప్రమాదమేనట: మెంతులను అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల కొన్నిసార్లు అలెర్జీ వంటి సమస్యలు తలెత్తవచ్చు. కొంతమందిలో విరోచనాలు, వికారం, తల తిరగడం వంటి సమస్యలు కనిపించవచ్చు. అలర్జీ ఉన్నవారు: అలెర్జీలు ఉన్న వారు మెంతి గింజలు తినే ముందు వైద్యుడిని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు.

# 5 నిమిషాలు కేటాయిస్తే రోజంతా యాక్టివ్‌నెస్



ఈ రోజుల్లో, వేగంగా మారుతున్న జీవితంలో వ్యాయామం కోసం ప్రతిరోజూ జిమ్‌లో గంటలు గంటలు గడపడానికి, సుదీర్ఘమైన వ్యాయామం చేయడానికి చాలామందికి సమయం దొరకడం లేదు. ఈ రోజుల్లో, వేగంగా మారుతున్న జీవితంలో వ్యాయామం కోసం ప్రతిరోజూ జిమ్‌లో గంటలు గంటలు గడపడానికి, సుదీర్ఘమైన వ్యాయామం చేయడానికి చాలామందికి సమయం దొరకడం లేదు. 'సమయం లేదు' అనే కారణం చెప్పి, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. కానీ, కేవలం 30 నిమిషాలైనా వ్యాయామం చేయకపోవడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఈ సమస్యకు చెక్? పెట్టేందుకు నిపుణులు సూచిస్తున్న తేలికైన పద్ధతి మైక్రో-వర్కౌట్స్. కేవలం 5 నిమిషాలు చేసే ఈ వ్యాయామాలు శరీరాన్ని రోజంతా హుషారుగా ఉంచుతాయంటున్నారు నిపుణులు. మైక్రో-వర్కౌట్స్ అంటే రోజులో వేరువేరు సమయాల్లో, కేవలం 5 నుంచి 10 నిమిషాల పాటు చేసే చిన్నపాటి వ్యాయామాలు. ఈ వ్యాయామాలను మీ రోజువారీ పనుల మధ్య సులభంగా చేసుకోవచ్చు. ఉదయం కాఫీ బ్రేక్‌లో, మీటింగ్స్ మధ్య విరామాలలో, లేదా రాత్రి భోజనానికి ముందు కూడా చేసుకోవచ్చు. ఇవి జిమ్ మెంబర్‌షిప్‌తో పని లేకుండా, కేవలం శరీర బరువును ఉపయోగించి చేయగలిగే చిన్నపాటి కదలికలు. ఇవి కేవలం శారీరక ఆరోగ్యాన్నే కాక, మానసిక ఏకాగ్రతను, శక్తి స్థాయిలను కూడా పెంచడానికి సహాయపడతాయి. ముఖ్యంగా, నిరంతరంగా ఒకే చోట కూర్చునే ఉద్యోగులకు ఇది ఒక అద్భుతమైన ఆరోగ్య రహస్యం. మైక్రో-వర్కౌట్స్ అనేవి కేవలం సమయం లేని వారికి మాత్రమే కాదు, ఆరోగ్యంపై పెద్ద ప్రభావాన్ని చూపగల శక్తివంతమైన సాధనాలు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రోజంతా ఒకేసారి 30 నిమిషాలు వ్యాయామం చేయడం కంటే, రోజులో చిన్న చిన్న విరామాలలో 5-10 నిమిషాలు చురుకుగా కదలడం వల్ల కూడా దాదాపు అదే ఫలితాలు లభిస్తాయి. 1. శక్తి పెరుగుతుంది: ఒకే చోట ఎక్కువ సేపు కూర్చుంటే మన శరీరంలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కేవలం ఐదు నిమిషాల చిన్న వ్యాయామం చేయడం ద్వారా గుండె వేగం పెరుగుతుంది, మెదడుకు ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. ఇది తక్షణమే శరీరంలో పేరుకుపోయిన బద్ధకాన్ని తొలగించి, మిమ్మల్ని మరింత చురుకుగా, శక్తివంతంగా మారుస్తుంది. మధ్యాహ్నం వచ్చే నిద్రమత్తును తొలగించడానికి ఒక చిన్న వర్కౌట్ చాలా బాగా పనిచేస్తుంది. 2. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: భోజనం చేసిన తర్వాత కాసేపు నడవడం లేదా చిన్నపాటి వ్యాయామం చేయడం అనేది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నియంత్రించడానికి చాలా ముఖ్యం. ఉద్యోగులు భోజనం తర్వాత 5 నిమిషాలు మెట్లు ఎక్కడం లేదా కొన్ని స్క్వాట్స్ చేయడం ద్వారా, ఇన్సులిన్ మెరుగుపరచవచ్చు. ఇది ముఖ్యంగా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ప్రయోజనకరం.

# కివి నారింజ కంటే బెస్ట్..!

ఆరోగ్య ప్రయోజనాల పవర్‌హౌస్‌గా చెప్పవచ్చు. ఇందులో విటమిన్ సి, ఫైబర్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది కేవలం రుచికి మాత్రమే కాదు, మన శరీరంలోని ప్రతి భాగానికి మేలు చేస్తుంది. అనేక విదేశీ పండ్లలో కివి ఒకటి. దీని బయటి భాగం కొద్దిగా గరుకుగా ఉన్నా, లోపల ఆకుపచ్చని రంగు, నల్లటి గింజలతో అద్భుతమైన రుచిని, పోషకాలను అందిస్తుంది. వైద్యులు కూడా డెంగ్యూ వంటి రోగాల సమయంలో ప్లేట్‌లెట్స్‌ను పెంచడానికి కివి తినమని సిఫార్సు చేస్తుంటారు. విటమిన్ సి యొక్క అపారమైన మూలమైన కివిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వలన, మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది, జీర్ణ సమస్యలు మటుమాయమవుతాయి మరియు గుండె జబ్బుల నుండి రక్షణ లభిస్తుంది. కివి పండు రక్తపోటును తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే పొటాషియం రక్తనాళాలను సడలించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కివి పండులో నారింజ పండు కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది మీ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, జలుబు, ఫ్లూ వంటి సాధారణ అంటువ్యాధుల నుండి రక్షిస్తుంది. కివి పండులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీనిలోని 'యాక్టినిడైన్' అనే ఎంజైమ్ ఆహారంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది, తద్వారా అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.



నిద్రలేమితో బాధపడేవారు రోజూ నిద్రపోయే ముందు ఒకటి లేదా రెండు కివి పండ్లను తింటే మంచిది. కివిలో సెరోటోనిన్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి నిద్రను ప్రేరేపించే హార్మోన్లను పెంచి, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. కివిలో ఉండే విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఇది చర్మాన్ని యవ్వనంగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు ముడతలను తగ్గిస్తుంది. కివిలో లుటిన్ జియాక్సంతిన్ అనే రెండు శక్తివంతమైన సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి వయస్సు సంబంధిత మస్క్యులర్ డిజెనరేషన్ నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి. కివి పండులో రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే లక్షణాలు ఉన్నాయి. రోజూ కివి తినడం వల్ల రక్తంలో కొవ్వు (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలు తగ్గుతాయి మరియు రక్తం పల్చగా ఉండటానికి సహాయపడుతుంది.

# టమాటాలు తింటే కిడ్నీలో రాళ్లు వస్తాయా!

కిడ్నీలో రాళ్లు అంటే చాలా మందికి వెంటనే గుర్తొచ్చే అపోహ టమాటాలు తినడం ఆపాలి అనేదే. టమాటాలు ఎక్కువగా తినడం లేదా వాటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు వస్తాయని చాలా మంది నమ్ముతారు. అయితే ఇది కేవలం ఒక అపోహ మాత్రమే అని నిపుణులు కొట్టి పారేస్తున్నారు. ప్రపంచంలో అత్యధికంగా తినే కూరగాయలలో టమోటా ఒకటి కాబట్టి ఇది నిజమైతే కిడ్నీలో రాళ్లతో బాధపడే వారి సంఖ్య మరింత ఎక్కువగా ఉండాలి కదా అని వారు ప్రశ్నిస్తున్నారు. టమాటాలు కిడ్నీలో రాళ్లకు ముడిపడటానికి కారణం వాటిలో ఆక్సలేట్ ఉండటమే. కిడ్నీలో రాళ్లు ఏర్పడే రాళ్లలో కాల్షియం ఆక్సలేట్ రాళ్లు సర్వసాధారణం. అయితే టమాటాల్లో ఆక్సలేట్ చాలా తక్కువగా ఉంటుంది. 100 గ్రాముల టమాటాల్లో కేవలం 5 మిల్లీగ్రాముల ఆక్సలేట్ మాత్రమే ఉంటుంది. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి ఇంత తక్కువ మొత్తం సరిపోదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డీహైడ్రేషన్ : మూత్రపిండాల్లో రాళ్లు రావడానికి ప్రధాన కారణం డీహైడ్రేషన్. మీరు ఎక్కువగా కూర్చునే ఉద్యోగం చేసినా లేదా కఠినమైన శారీరక పనిలో పాల్గొన్నా రోజుకు కనీసం 2.5 లీటర్ల నుండి 3 లీటర్ల నీరు త్రాగడం తప్పనిసరి. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి కారణం అంతర్లీన ఆరోగ్య పరిస్థితి, కొన్ని ఎంజైమ్‌ల లోపం లేదా జీవక్రియ సమస్యలు కావచ్చు. అరుదైన రుగ్మత: ఆక్సలోసిస్ అనే అరుదైన జీవక్రియ రుగ్మత కారణంగా మూత్రపిండాలు శరీరం నుండి కాల్షియం ఆక్సలేట్ స్ఫటికాలను మూత్రం ద్వారా విసర్జించడం ఆపివేస్తాయి. ఇది కిడ్నీలు పనిచేయడం మానేయడానికి దారితీయవచ్చు. కిడ్నీలో అన్ని రాళ్లు ఒకే రకంగా ఉండవు. కాల్షియం ఆక్సలేట్‌తో పాటు యూరిక్ యాసిడ్, స్ట్రువైట్ రాళ్లు, సిస్టీన్ రాళ్లు వంటి ఇతర రకాల స్ఫటికాల వల్ల కూడా రాళ్లు ఏర్పడతాయి. కొన్ని మాంసాహార ఆహారాలు తినడం వల్ల కిడ్నీలో రాళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందనే నమ్మకం కూడా తప్పు. యూరిక్ యాసిడ్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడితే, వైద్యులు మందులు సూచిస్తారు.



# దంతాలపై ఎనామిల్‌ను పాడుచేసే ఆహార అలవాట్లు!

ముత్యాల్లాంటి తెల్లని దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే, కేవలం రోజుకు రెండుసార్లు బ్రష్ చేస్తే సరిపోదు. మీరు రోజూ పాటించే కొన్ని చిన్న చిన్న ఆహారపు అలవాట్లు దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు ప్రధాన కారణం కావచ్చు. ముత్యాల్లాంటి తెల్లని దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే, కేవలం రోజుకు రెండుసార్లు బ్రష్ చేస్తే సరిపోదు. మీరు రోజూ పాటించే కొన్ని చిన్న చిన్న ఆహారపు అలవాట్లు దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు ప్రధాన కారణం కావచ్చు. దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు కొన్నిరకాల ఆహారపదార్థాలు తినకూడదంటున్నారు డెంటిస్ట్?లు. దంతాల ఆరోగ్యాన్ని దెబ్బదీసే అత్యంత హానికరమైన ఐదు ఆహారపు అలవాట్లు ఏవో తెలుసుకుందాం..

1. ఐస్ నమలడం: వేసవిలో చల్లని పానీయాలు తాగిన తర్వాత చివర్లో మిగిలిన ఐస్ ముక్కలను నమలడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. దంత వైద్యుల ప్రకారం ఇది అత్యంత చెత్త అలవాట్లలో ఒకటి. ఐస్ చాలా గట్టిగా ఉంటుంది. దాన్ని నమలడం వల్ల దంతాల ఎనామెల్ బలహీనపడటమే కాక, దంతాలు పగలడం లేదా చిట్లిపోవడం జరగవచ్చు. ఇది దంతాల సున్నితత్వాన్ని పెంచుతుంది. చల్లని పానీయాలు తాగిన తర్వాత ఐస్‌ను మింగేయాలి, కానీ నమలవద్దు. 2. స్నాక్స్ తరుచుగా తినడం: పదేపదే చిన్న చిన్న స్నాక్స్, ముఖ్యంగా కార్బోహైడ్రేట్లు లేదా చక్కెర ఎక్కువగా ఉన్న వాటిని తీసుకోవడం దంతాలకు చాలా ప్రమాదకరం. ఏదైనా తిన్న ప్రతిసారీ, నోటిలోని బ్యాక్టీరియా ఆహార శకలాలను ఉపయోగించి యాసిడ్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాసిడ్ దంతాలపై దాడి చేసి ఎనామెల్‌ను కరిగిస్తుంది. రోజంతా పదేపదే తింటే, నోరు ఆ యాసిడ్ దాడి నుంచి కోలుకోవడానికి సమయం దొరకదు. స్నాక్స్ తీసుకునే సమయాన్ని పరిమితం చేయాలి. స్నాక్ తిన్న తర్వాత వెంటనే మంచి నీటితో నోటిని పుక్కిలించాలి. 3. పుల్లటి పండ్లు లేదా జ్యూసులు: నిమ్మకాయలు, నారింజ, ద్రాక్ష వంటి పుల్లటి పండ్ల రసాలు, సోడా, ఎనర్జీ డ్రింక్స్ వంటి పానీయాలు తరచుగా తాగడం లేదా నోటిలో ఎక్కువసేపు ఉంచుకోవడం దంతాల క్షయానికి దారితీస్తుంది. ఈ పానీయాలలో ఉండే అధిక ఆమ్లత్వం దంతాల ఎనామెల్‌ను నేరుగా కరిగించి, దంత క్షయం కలిగేలా చేస్తుంది. యాసిడ్ ఉన్న పానీయాలను స్ట్రా ఉపయోగించి తాగడం ద్వారా వాటిని దంతాలకు తక్కువగా తగిలేలా చేయవచ్చు. ఈ పానీయాలు తీసుకున్న వెంటనే బ్రష్ చేయకుండా, కేవలం నీటితో నోరు శుభ్రం చేసుకోవాలి. 4. రాత్రి పూట తిని బ్రష్ చేయకపోవడం: రాత్రి పడుకునే ముందు చిరుతిండ్లు తిని, సరిగ్గా బ్రష్ చేయకుండా నిద్రపోతే, అది నోటి ఆరోగ్యానికి ఒక పెద్ద ముప్పు. నిద్రపోతున్నప్పుడు లాలాజలం ఉత్పత్తి తగ్గిపోతుంది. లాలాజలం దంతాలను శుభ్రం చేయడంలో మరియు యాసిడ్‌ను తటస్థీకరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. నోటిలో ఆహార శకలాలు ఉంటే, లాలాజలం లేకపోవడం వల్ల బ్యాక్టీరియా సులభంగా పెరిగి, రాత్రంతా దంతాలపై దాడి చేస్తుంది. రాత్రి భోజనం చేసిన తర్వాత, పడుకోవడానికి ముందు కచ్చితంగా రెండు నిమిషాలు ఫ్లోరైడ్ టూత్‌పేస్ట్‌తో బ్రష్ చేయాలి.



# వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్బీఐ



లోన్లు తీసుకున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీపి కబురు చెప్పింది. ఈ మేరకు తాజాగా జరిగిన ద్రవ్య పరపతి సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇవాళ అధికారికంగా ప్రకటించారు.దేశంలోని ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లుగా తెలిపారు. ఈ పరిణామంతో ప్రస్తుతం 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి తగ్గనుంది. ప్రస్తుతం 3.35 శాతంగా ఉన్న రివర్స్ రెపో రేటులో ఎలాంటి మార్పు లేదు. అదేవిధంగా క్యాష్ రిజర్వ్ రేషియో యథాతథంగా ఉండగా, ద్రవ్యోల్బణం అంచనా 4.2 శాతం వద్దే కొనసాగనుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉంది. కాగా, ఇప్పటికే వరుసగా రెండోసారి రెపో రేటు తగ్గడం విశేషం. ఈ సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. జీడీపీ వృద్ధి అంచనా 2025-26లో 6.5 శాతం నుంచి 6.7 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఆర్థిక వృద్ధిని మరింత ఊపందుకోవడానికి, ప్రజలకు చౌకైన రుణాలు అందేలా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తాజా వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశవ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. సామాన్యుడికి ఇది గొప్ప ఊరట కలిగించే నిర్ణయంగా ఆర్థిక నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# ఫిన్‌ఫ్లూయెన్సర్ అవధూత్ సాఠేపై సెబీ నిషేధం..

ఆర్థిక వ్యవహారాల ఇన్‌ఫ్లూయెన్సర్ అవధూత్ సాఠేకు సెబీ ఊహించని షాక్ ఇచ్చింది. ఈ మేరకు ఆయనతో పాటు భార్య గౌరీ సాఠే, వారి కంపెనీ అవధూత్ సాఠే ట్రేడింగ్ అకాడమీ ని ఏకంగా స్టాక్ మార్కెట్ నుంచి శాశ్వతంగా నిషేధించింది. గురువారం జారీ చేసిన ఆదేశాల మేరకు వారి నుంచి రూ.546 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రముఖ స్టాక్ మార్కెట్ ట్రైనర్‌గా అవధూత్ సాఠేకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షల మంది ఫాలోవర్స్ ఉన్న విషయం తెలిసిందే. మొదట విద్య పేరుతో కోర్సులు అమ్మారు. అనంతరం తన క్లాసుల్లో రియల్ టైమ్‌లో షేర్లు కొనండి, అమ్మండి, ఎంట్రీ ధర ఇద్దాం, స్టాప్‌లాస్ ఇద్దాం, టార్గెట్ ఇద్దాం అంటూ నేరుగా ట్రేడింగ్ సలహాలు ఇవ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఒక్కొక్కరు రూ.6.75 లక్షల వరకు ఫీజు కట్టి ప్రీమియం వాట్సాప్ గ్రూపుల్లో చేరారు. ఈ విషయంలో 2024లోనే సెబీ వార్నింగ్ ఇచ్చినా.. అవధూత్ సాఠే యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తూ ప్రైవేట్ వాట్సాప్ గ్రూపుల్లో తన దందా కొనసాగించాడు. దీంతో సెబీలో రిజిస్టర్ చేయించుకోకుండా పెట్టుబడి సలహాదారుగా ఆయన పనిచేశారని, లాభాలు చూపించి నష్టాలను దాచి అందరినీ మోసం చేశారని అభియోగాలు ఉన్నాయి. పైగా గ్యారంటీ రిటర్న్స్ అని తప్పుడు ఆశలు చూపి రిటైల్ ఇన్వెస్టర్లను మోసం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో సెబీ అవధూత్ సాఠే ట్రేడింగ్ అకాడమీని ఏకంగా స్టాక్ మార్కెట్ నుంచి శాశ్వతంగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.546 కోట్ల అక్రమ ఆదాయాన్ని బ్యాంక్ ఖాతాల నుంచి స్వాధీనం చేసుకుని ఫిక్స్‌డ్ డిపాజిట్లలో లాక్ చేయించింది.



# ఫుడ్ డెలివరీ సేవలను తాత్కాలికంగా నిలిపేసిన ఓలా

ప్రముఖ క్యాబ్ సేవల ప్లాట్‌ఫామ్ ఓలా కన్స్యూమర్ తన ఫుడ్ డెలివరీ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేసినట్టు తెలుస్తోంది. యాప్‌ను అప్‌డేట్ చేసిన తర్వాత ఓలా ఫుడ్స్ సేవలు ఇకపై అందుబాటులో లేవని కనిపిస్తున్నట్టు మనీకంట్రోల్ తన కథనంలో పేర్కొంది. యాప్ పాత వెర్షన్‌లో సైతం ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ) ద్వారా పనిచేసే క్లౌడ్ కిచెన్ వ్యాపార ఆర్డర్లను కూడా తీసుకోవడంలేదు. అయితే, రైడ్-హెయిలింగ్ యాప్ ఓలా ఫుడ్స్‌ను పునఃప్రారంభిస్తుందా లేదా వ్యాపారాన్ని పూర్తిగా వదిలివేస్తుందా అనేది స్పష్టంగా తెలియదు. గడిచిన రెండేళ్ల కాలంలో ఓలా క్యాబ్ సేవలు, ఈ-స్కూటర్ల తయారీ మినహా వివిధ వ్యాపారాలను ప్రారంభించి, తర్వాత మూసేసింది. ముఖ్యంగా యూజ్‌డ్ కార్ల విభాగం ఓలా కార్స్, ఓలా డ్యాష్, క్విక్ కామర్స్ విభాగం లోనూ పలీట్



ప్రాజెక్టుల రూపంలో కొంతకాలం నిర్వహించింది. ఫుడ్ డెలివరీ విభాగంలో ఓలా చేసిన మొదటి ప్రయత్నం ఇది మాత్రమే కాదు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ సంస్థ మొదట 2015లో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. 2019లో, ఇది ఓలా ఫుడ్స్‌ను క్లౌడ్-కిచెన్‌గా ఇన్-హౌస్ బ్రాండ్‌లతో, ఓలా లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా డెలివరీలు చేసింది. ఆ తర్వాత 2023లోనూ కంపెనీ ప్రభుత్వ ఓఎన్‌డీసీలో చేరి తన క్యాబ్ సేవల యాప్ ద్వారానే ఫుడ్ డెలివరీ సేవలను అందించింది. 2024 డిసెంబర్ నాటికి 100 నగరాలకు ఫుడ్ డెలివరీ సేవలను విస్తరించింది. అయితే, పరిమిత ఆర్డర్‌ల కారణంగా ఓలా ఈ సేవలను నిలిపివేసింది.


# రూపాయి పతనంతో ఫ్రిడ్జ్‌లు, ఏసీల ధరలను పెంచే యోచనలో కంపెనీలు

గత కొన్ని ట్రేడింగ్ సెషన్లలో భారత కరెన్సీ రూపాయి విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దీంతో అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి రూ.90 దాటింది. ఈ క్రమంలో క్షీణిస్తున్న రూపాయి విలువ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఎయిర్ కండిషనర్ల నుంచి టెలివిజన్ ప్యానెల్‌ల వరకు ఉత్పత్తుల ధరలను 10 శాతం వరకు పెంచాలని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థలు భావిస్తున్నాయి. రూపాయి విలువ తగ్గడంతో పాటు, కంపెనీలు మెమరీ చిప్‌లకు సంబంధించి ముడిసరుకు ఖర్చులు, పెరుగుతున్న రాగి, ప్లాస్టిక్, ఇతర ముడిసరుకుల ఖర్చులను కూడా పరిశీలిస్తున్నాయి. దీనివల్ల పూర్తిగా తయారీలో ఖర్చులు ఎక్కువగా మారుతున్నాయని కంపెనీ చెబుతున్నాయి. ఫలితంగా స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లు, ఇతర పెద్ద గృహోపకరణాల కంపెనీలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉన్నాయి. వివిధ బ్రాండ్‌ల కింద టీవీలను సరఫరా చేసే తయారీ కంపెనీ ఇప్పటికే 7-10 శాతం మేర ధరలను పెంచుతున్నట్టు ప్రకటించగా, ప్రముఖ గృహోపకరణాల తయారీ కంపెనీ తన రిఫ్రిజిరేటర్లు, ఏసీల ధరలను 5-7 శాతం పెంచాలని చూస్తోంది. ఈ పెంపు ప్రభావాన్ని ప్రజలు రాబోయే వారాల్లో లేదా 2026 ప్రారంభంలో చూడవచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.



# లక్మే సహ వ్యవస్థాపకురాలు సిమోన్ టాటా కన్నుమూత

ఇండియన్ కాస్మొటిక్స్, రిటైల్ రంగంలో ప్రముఖ వ్యక్తి, లక్మే సహ-వ్యవస్థాపకురాలు సిమోన్ టాటా (95) గురువారం తెల్లవారుజామున ముంబైలో వయసు మీద పడటంతో కన్నుమూశారు.ప్రముఖ వ్యాపారవేత్త, ప్రస్తుత టాటా ట్రస్టస్ చైర్మన్ నోయల్ టాటా కు తల్లి కాగా, దివంగత రతన్ టాటాకు ఆమె సవతి తల్లి. 1930లో స్విట్జర్లాండ్‌లో సిమోన్ జెజీభాయ్‌గా జన్మించిన ఆమె 1955లో టాటా కుటుంబ సభ్యుడు నావల్ హెచ్.టాటాను వివాహం చేసుకుని భారత్‌లోనే స్థిరపడ్డారు. ఈ ఇద్దరు దంపతులు నోయల్ టాటా, నెవిల్ టాటా అనే ఇద్దరు కుమారులను దత్తత తీసుకున్నారు. కాగా, సిమోన్ టాటా భారతదేశంలోనే మొదటి ప్రీమియం బ్యూటీ ప్రొడక్ట్ బ్రాండ్ లక్మేని 1952లో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కోరిక మేరకు సహ-వ్యవస్థాపకురాలిగా వ్యవహరించి.. ఆ బ్రాండ్‌ను దశాబ్దాల పాటు అగ్రపథంలో నడిపించారు. ఆ తర్వాత ట్రెంట్ రిటైల్ కంపెనీకి చైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. సిమోన్ టాటా మరణం పట్ల టాటా ఫ్యామిలీ, దేశంలోని రిటైల్-బ్యూటీ రంగ వ్యాపారవేత్తలు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.




# షమీకి జాతీయ జట్టులో చోటు లేకపోవడంపై హర్భజన్ సెలక్టర్లను తీవ్రంగా విమర్శించారు





భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ మధ్య ఇటీవల చర్చనీయాంశమైన విషయం మొహమ్మద్ షమీకి జాతీయ జట్టులో చోటు లేకపోవడం. డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నప్పటికీ, సెలక్టర్లు అతన్ని పక్కకు పెట్టడం సరైనదేనా అని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశ్నించారు. షమీ లాంటి ప్రతిభావంతుడైన ఫాస్ట్ బౌలర్‌ను అవకాశం ఇవ్వకపోవడం ద్వారా టీమ్ సెలక్షన్ ప్రక్రియలో లోపాలు ఉన్నాయని హర్భజన్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆయన తన సోషల్ మీడియా ద్వారా తీవ్ర వ్యాఖ్యలు చేశారు, ఇది క్రికెట్ ప్రేమికుల్లో కూడా చర్చకు దారితీసింది. భారతీయ క్రికెట్ బోర్డు (బీసీసీఐ) సెలక్టర్లు మంచి ప్రతిభలను సైడ్‌లైన్ చేస్తున్నారని హర్భజన్ ఆరోపించారు. డొమెస్టిక్ టోర్నీల్లో మెరిసే బౌలర్లు జాతీయ జట్టులోకి రాకపోవడం ద్వారా టీమ్‌కు దెబ్బ తగులుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్య భారత క్రికెట్ భవిష్యత్తుకు ఆటంకంగా మారుతోందని, సెలక్టర్లు ప్రదర్శనల ఆధారంగా మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని హర్భజన్ సూచించారు. ఇలాంటి తప్పిదాలు కొనసాగితే, యువతరం డిస్కరేజ్ అవుతుందని ఆయన హెచ్చరించారు.ప్రసిద్ధ్ కృష్ణ మంచి బౌలరే అని ఒప్పుకున్నప్పటికీ, అతనికి ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉందని హర్భజన్ పేర్కొన్నారు. వైట్ బాల్ క్రికెట్‌లో మ్యాచ్‌లు గెలిపించే స్థాయి బౌలర్లు ప్రస్తుత భారత టీమ్‌లో లేరని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ లోపాన్ని పరిష్కరించడానికి షమీ లాంటి అనుభవజ్ఞులను తిరిగి తీసుకురావాలని హర్భజన్ కోరారు. టీమ్ కంబైనేషన్‌లో మార్పులు తప్పనిసరి అని, ఇది భారత క్రికెట్‌కు మేలు చేస్తుందని ఆయన నమ్ముతున్నారు. సమీపంలో సింధు మాస్టర్స్ అథ్లెటిక్ ట్రోఫీలో సర్వీసెస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో షమీ అద్భుతమైన ప్రదర్శన చేశారు.

# దుమ్ములేపిన మిచెల్ స్టార్క్.. 334 పరుగులకు ఇంగ్లాండ్ ఆలౌట్



అత్యంత ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ జరుగుతోంది.మిచెల్ స్టార్క్ దెబ్బకు 9 వికెట్లు కోల్పోయి 325 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్ 334 పరుగుల వద్ద ఆలౌటైంది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో జో రూట్ 138 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ జాక్ క్రాలీ 76 పరుగులతో రాణించాడు. ఆఖర్లో వచ్చిన జోఫ్రా ఆర్చర్ 38 పరుగులు జోడించడంతో ఇంగ్లీష్ జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించగలిగింది. బెన్ డకెట్, ఓలీ పోప్, జెమీ స్మిత్, బ్రైడన్ కార్స్ సున్నా పరుగులకే పెవిలియన్ చేరారు. బెన్ స్టోక్స్ (19), విల్ జాక్స్ (19), గస్ అట్కిన్సన్ (4) తక్కువ స్కోరుకే ఔటయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6 వికెట్లు, మైఖేల్ నెసర్, స్కాట్ బోలాండ్, పాట్ కమిన్స్ తలో ఒక వికెట్ తీసుకున్నారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా 77 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. బ్రైడన్ కార్సే బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ (33) గస్ అట్కిన్సన్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.

## ఆ సిక్స్‌తోనే అర్థమైంది


దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో విరాట్ కోహ్లి జోరు మీదున్నాడని అతడు ఆరంభంలో కొట్టిన సిక్స్‌తోనే అర్థమైందని దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్ అన్నాడు. ''దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో కోహ్లి సెంచరీ చేస్తాడని అనుకోలేదు కానీ.. ఓ మంచి ఇన్నింగ్స్ ఆడబోతున్నాడని ముందే అర్థమైంది. అతడు ఓ హుక్ షాట్ సిక్స్‌తో ఖాతా తెరిచాడు. సాధారణంగా విరాట్.. ఇన్నింగ్స్ మొదట్లో అలా గాల్లోకి షాట్ ఆడడు. రాంచి తొలి వన్డేలో సెంచరీ చేయడంతో వచ్చిన ఆత్మవిశ్వాసమది. అప్పుడే అనిపించింది అతడు జోరు మీద ఉన్నాడని. అలాంటి ఫామ్‌లో ఉన్న బ్యాటర్ సెంచరీ చేయడం సహజమే'' అని సన్నీ తెలిపాడు. కోహ్లి మద్దతుతో రుతురాజ్ గైక్వాడ్ సైతం సత్తా చాటాడని.. మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడని గావస్కర్ ప్రశంసించాడు. ''రుతురాజ్ ఎదుర్కొన్న తొలి బంతే బౌన్సర్. ఎలాగోలా దాన్ని బౌండరీకి పంపగలిగాడు. వెంటనే విరాట్ వచ్చి అతడితో మాట్లాడాడు. తర్వాత రుతురాజ్ ఆట మారింది. ఆత్మవిశ్వాసంతో ఆడాడు.



## అందుకే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికా

### వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్

ఇటీవలే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్‌కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు అతడిని రిలీజ్ చేసింది. అనంతరం అతడు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ యాజమాన్యం రస్సెల్‌ను పవర్ కోచ్‌గా నియమించుకుంది. అయితే తాను ఐపీఎల్‌కు వీడ్కోలు నిర్ణయం ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో, తాజాగా.. 'క్రిక్‌బజ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు. 'ఐపీఎల్ పెద్ద టోర్నీ. ఇందులో మ్యాచ్‌లు ఎక్కువ. ప్రయాణాలు కూడా అధికం. ప్రాక్టీస్, జిమ్, వర్క్‌లోడ్.. వీటన్నింటినీ సమతూకం చేసుకోవడం చాలా కష్టం. ఆల్‌రౌండర్‌గా నాకు మరింత ఛాలెంజింగ్. నేను కేవలం బ్యాటింగ్ చేస్తేనే సరిపోదు. ఒక మ్యాచ్‌లో కనీసం రెండు ఓవర్ల పాటు బౌలింగ్ చేయాలి. నేను చక్కగా బౌలింగ్ చేయగలిగాను అనుకున్నప్పుడే.. బ్యాటింగ్‌లో కూడా రాణించగలను. నేను కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చి, సిక్స్‌లు కొడితే సరిపోతుందనుకోను. బ్యాటింగ్, బౌలింగ్ రెండూ చేసినప్పుడే నేను ఆటను ఆస్వాదించగలను' అని ఆండ్రీ రస్సెల్ వివరించాడు. ''హాయ్ కేకేఆర్ ఫ్యాన్స్, నేను మీ ఆండ్రీ రస్సెల్. కేకేఆర్ అభిమానులకు ఓ విషయం చెప్పాలి. ఐపీఎల్ నుంచి నేను రిటైర్ అవుతున్నా. కేకేఆర్ నాకు ఎన్నో మంచి అవకాశాలను, అద్భుతమైన జ్ఞాపకాలను ఇచ్చింది. భారీ సిక్స్‌లు కొట్టడం, మ్యాచ్‌లు గెలవడం ఇవన్నీ ఒక గొప్ప ఆటగాడిలా మీ ముందుంచాయి.





# తెలుగు కుర్రాడు నితీశ్‌కు చాన్స్?



భారత్, సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ రసవత్తరంగా మారింది. తొలి వన్డేలో భారత్ విజయం సాధించగా.. రెండో వన్డేలో సౌతాఫ్రికా గెలిచి సిరీస్ 1-1తో సమం చేసింది. రెండో వన్డేల్లో భారత్ 359 పరుగుల లక్ష్యం పెట్టినా సౌతాఫ్రికా ముందు చిన్నదే అయిపోయింది. ఇప్పుడు సిరీస్ ఫలితం వైజాగ్‌లో రేపు జరిగే ఆఖరిదైన మూడో వన్డేపై ఆధారపడింది. కాబట్టి, ఈ మ్యాచ్ ఇరు జట్లకు డూ ఆర్ డై. ఇరు జట్ల ప్రదర్శనను చూస్తే ఈ మ్యాచ్ కూడా హోరాహోరీగా సాగడం ఖాయంగానే కనిపిస్తుంది. ఈ క్రమంలోనే భారత జట్టు తమ లోపాలను సరిదిద్దుకునే పనిలో పడింది. మూడో వన్డేకు తమ తుది జట్టులో పలు మార్పులు చేసే అవకాశం ఉంది.గత రెండు మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమైన తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి మూడో వన్డేలో చోటు దక్కే అవకాశం ఉంది. బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ రెండు మ్యాచ్‌ల్లోనూ ఆకట్టుకోలేదు. రెండు మ్యాచ్‌ల్లో కలిపి 3 వికెట్లే తీశాడు. అంతకుమించి భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో అతనిపై టీమ్ మేనేజ్‌మెంట్ వేటు వేసే అవకాశాలే ఎక్కువ. అతని స్థానాన్ని నితీశ్‌తో భర్తీ చేయొచ్చు. నితీశ్ రాకతో బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్ దళానికి బలం చేకూరినట్టు అవుతుంది. అయితే, గత రెండు మ్యాచ్‌ల్లో బ్యాటర్లు బాగానే రాణించినా బౌలర్ల వైఫల్యమే కనిపించింది. మరి, స్పెషలిస్ట్ పేసర్ ప్రసిద్ధ్‌ను కాకుండా పేస్ ఆల్‌రౌండర్ నితీశ్‌ను తీసుకుంటారా? అన్న ప్రశ్న కూడా ఉంది. గాయం నుంచి కోలుకున్న తర్వాత రిషబ్ పంత్‌కు ఇదే తొలి వన్డే సిరీస్. అయితే, తొలి రెండు మ్యాచ్‌ల్లో అతనికి తుది జట్టులో చాన్స్ దక్కలేదు. రుతురాజ్ గైక్వాడ్‌ను తీసుకున్నారు. రెండో వన్డేలో గైక్వాడ్ శతకం బాదడంతో అతన్ని తప్పించడం కష్టమే. కానీ, టీమ్ మేనేజ్‌మెంట్ పంత్‌ను ఎలాగైనా తుది జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం. అందుకోసం స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌పై వేటు వేయనున్నట్టు తెలుస్తోంది. సుందర్ రెండు వన్డేల్లోనూ నిరాశ పరిచాడు. తొలి మ్యాచ్‌లో 13 రన్స్ చేయగా.. రెండో వన్డేల్లో ఒక్క పరుగే చేసి పెవిలియన్ చేరాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. దీంతో సుందర్‌ను తప్పించి తుది జట్టులోకి పంత్‌ను తీసుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచనగా తెలుస్తోంది. సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో పంత్ రెండు మ్యాచ్‌ల్లోనూ నిరాశపరిచిన విషయం తెలిసిందే.

# అన్నగారు వచ్చేలా లేరు

నిర్మాతలకు వచ్చే ఆర్థిక చిక్కులు పెద్ద రిలీజులను ఎంత ఇబ్బంది పెడతాయో అఖండ 2 విషయంలో చూస్తున్నాం. అయితే ఇలాంటి ప్రాబ్లమ్స్ మనకే కాదు పక్క రాష్ట్రాల ప్రొడ్యూసర్లు సైతం ఫేస్ చేస్తున్నారు. కార్తీ హీరోగా రూపొందిన వా వతియార్(తెలుగులో అన్నగారు వస్తారు) డిసెంబర్ 12 విడుదల కావాల్సి ఉంది. ఆ మేరకు అధికారిక ప్రకటన ఇచ్చి ప్రమోషన్లు మొదలుపెట్టారు. కానీ ఈలోగా మదరాసు హై కోర్టు దాన్ని ఆపుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి తనకు రావాల్సిన 21 కోట్ల 78 లక్షలకు సంబంధించి కేసు వేయడంతో ఇప్పుడీ చిక్కుముడి వచ్చింది. ఆ సొమ్మును చెల్లిస్తే అన్నగారు వస్తారుకి రూట్ క్లియర్ అవుతుంది. నిర్మాత జ్ఞానవేల్ రాజా కంగువ నుంచే పలు ఇబ్బందులు పడుతున్న వైనం గురించి మీడియాలో చాలా కథనాలు వచ్చాయి. అది డిజాస్టర్ కావడం తీవ్ర ప్రభావం చూపించింది. రెండో భాగం ఆగిపోయింది. స్వయంగా సూర్య బంధువు కావడంతో ఇప్పటి దాకా ఎలాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకోలేదు. నిజానికి అన్నగారు వస్తారు చాన్నాళ్లుగా వాయిదా పడుతూ వస్తోంది. ఏదోలా అన్ని క్లియర్ చేసుకుని డిసెంబర్ కు రెడీ అయ్యారు. తీరా చూస్తే ఇప్పుడీ ట్విస్టు మళ్ళీ ఆగిపోయేలా చేసింది. ఇంకో వారం టైం ఉంది కాబట్టి పరిష్కారం చేస్తారేమో. కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన అన్నగారు వస్తారుకి నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. కామెడీ టచ్ ఉన్న పోలీస్ ఆఫీసర్ గా కార్తీ ఇందులో విక్రమార్కుడు తరహా పాత్ర చేశాడు. ప్రోమోలు చూస్తే అదే అనిపిస్తోంది. ఇప్పటికైతే కార్తీ దీని గురించి స్పందించలేదు.



# అవకాశాన్ని ఆంధ్రకింగ్ వాడుకుంటాడా

రివ్యూస్, పబ్లిక్ టాక్ బాగున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయిన ఆంధ్రకింగ్ తాలూకా రెండో వారం నుంచి పికప్ ఆశిస్తున్నామని హీరో రామ్ తో పాటు టీమ్ మొత్తం అదే కాన్ఫిడెన్స్ చూపించడం తెలిసిందే. అయితే అఖండ 2 తాండవం పెద్ద ఎత్తున రిలీజ్ ఉండటంతో రామ్ చెప్పింది జరగదేమో అనుకున్నారందరూ. కానీ



అనూహ్యంగా బాలయ్య సినిమా చివరి నిమిషంలో వాయిదా పడటంతో తెలుగు రాష్ట్రాల్లో వందలాది స్క్రీన్లకు అత్యవసరంగా ఫీడింగ్ అవసరమయ్యింది. దీంతో వారం చాలనుంకుని తీసేసిన థియేటర్లలో సైతం ఆంధ్రకింగ్ తాలూకాని కొనసాగించబోతున్నట్టు ట్రేడ్ సమాచారం.సరే ఇదంతా బాగానే ఉంది కానీ ఇప్పటికిప్పుడు ఆంధ్రకింగ్ తాలూకా ఏ మేరకు పికప్ అందుకుంటుందనేది చూడాలి. అఖండ 2 ఉందనే ఉద్దేశంతో ఇతర నిర్మాతలెవరూ తమ రిలీజులు ప్లాన్ చేసుకోలేదు. పోటీలో ఇబ్బంది అవుతుందని భావించి డిసెంబర్ 12కు వెళ్లిపోయారు. సో ఆడియన్స్ కి వేరే ఆప్షన్ లేకుండా పోయింది. మరీ అనూహ్యంగా కాకపోయినా డీసెంట్ గా పుంజుకున్నా ఆంధ్రకింగ్ తాలూకాకు కొత్త వీకెండ్ కలిసి వస్తుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను కాస్త కదిలిస్తే మెరుగైన నెంబర్లు చూడొచ్చు. మైత్రి బృందం సరికొత్త ప్రమోషన్ ప్లాన్ లో ఉన్నట్టు అంతర్గతంగా వినిపిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే ఆంధ్రకింగ్ తాలూకాకి ఇది లాస్ట్ ఛాన్స్. మార్పు చూపించకపోతే ఇక చేతులు ఎత్తేసినట్టే. ఎందుకంటే డిసెంబర్ 12 కొత్త సినిమాలున్నాయి. ఒకవేళ సమస్య పరిష్కారం అయితే అఖండ 2నే రావొచ్చు. ఆపై ఓటిటి స్ట్రీమింగ్ దగ్గర ఉంటుంది కాబట్టి ఇంకెలాంటి అవకాశాలు ఉండవు.

# సాయిపల్లవి నిర్ణయాలు అందుకే ఆలస్యం



గ్లామర్ షో చేయకుండా నటననే నమ్ముకుని హీరోయిన్ గా నెగ్గుకురావడం చాలా కష్టం. రెగ్యులర్ పాత్రలకు దూరంగా ఉంటానంటే కెరీర్ ముందుకు వెళ్ళదు. కానీ ఈ థియరీ తప్పని రుజువు చేసిన నాయికగా సాయిపల్లవి స్థానం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. సీతగా నటించిన తర్వాత తను కొత్తగా కమిట్ అయిన ప్రాజెక్టులు లేవు. రజనీకాంత్ హీరోగా కమల్ హాసన్ నిర్మించబోయే సినిమాలో తనను అడిగారట కానీ ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదని చెన్నై టాక్. పారితోషికంగా పదిహేను కోట్లు అడగటంతో పాటు కాసిన్ని ఎక్కువ డిమాండ్లు పెట్టినందు వల్లే పెండింగ్ లో ఉందనే గాసిప్ తిరుగుతోంది.ఇది కాకుండా వెట్రిమారన్ తీస్తున్న అరసన్ కోసం సాయిపల్లవినే అడిగారట. పెర్ఫార్మన్స్ అవసరమైన క్యారెక్టర్ కావడంతో ఆమె మీదే హీరో శింబు సైతం ఆసక్తి చూపించాడట. ఇది కూడా ఇంకా తేలలేదు. నాలుగు వేల కోట్ల బడ్జెట్ తో రూపొందిన రామాయణలో తన పాత్ర ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తేవడం ఖాయమని నమ్ముతున్న సాయిపల్లవి ఆపై చేయబోయే సినిమాల విషయంలో తొందరపడకూడదని భావిస్తోందట. అందుకే డెసిషన్లు లేట్ అవుతున్నాయని సన్నిహితుల మాట. రామాయణ మొదటి భాగం పూర్తయిపోయింది. సెకండ్ పార్ట్ కొంచెం అవ్వగా మిగిలింది త్వరలోనే రీ స్టార్ట్ చేయబోతున్నారు. లైఫ్ టైం సీత లాంటి రోల్స్ చేశాక ఏ హీరోయిన్ అయినా డోలాయమానంలో పడటం సహజం. అయితే ఆదిపురుష్ తర్వాత కృతి సనన్, శ్రీరామ రాజ్యం తర్వాత నయనతార తమ రెగ్యులర్ పంథాలో హీరోయిన్లుగా కొనసాగుతున్నారు.


# నటనకు అవకాశం ఉన్న పాత్ర చేశా..

హీరో శ్రీ నందు నటించిన చిత్రం 'సైక్ సిద్దార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ యామిని భాస్కర్ మీడియాతో ముచ్చటించారు. ''నర్తనశాల' తర్వాత రెండేళ్లు గ్యాప్ వచ్చింది. డైరెక్టర్ వరుణ్ ఫ్రెండ్ ఈ కథ చెప్పాడు. డైవర్స్ తీసుకున్న అమ్మాయి, తనకు ఒక పిల్లాడు కూడా వుంటాడు. ఈ క్యారెక్టర్ చేస్తావా అని అడిగారు. కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేనుచేయలేదు. తర్వాత డైరెక్టర్ వరుణ్‌ని కలిశాను. ఆయన కథ చెప్పిన విధానం నాకు చాలా నచ్చింది. వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ విమెన్ క్యారెక్టర్ చేశాను. పర్ఫార్మెన్స్‌కి చాలా స్కోప్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా తర్వాత నాకు మరిన్ని అవకాశాలు వస్తాయనే నమ్మకం ఉంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ బయటకు వచ్చిన తర్వాత అర్జున్ రెడ్డితో పోలికలు ఉన్నాయని చాలా మంది అన్నారు. అయితే పోస్టర్ లుక్కు అలా ఉంటుందేమో కానీ ఈ కథకు అర్జున్ రెడ్డికి సంబంధం లేదు. అర్జున్ రెడ్డి, సిద్దార్థ ఈ రెండు క్యారెక్టర్స్ టోటల్ డిఫరెంట్. ఇందులో నా క్యారెక్టర్ పేరు శ్రావ్య. ఒక హానికరమైన రిలేషన్ నుంచి బయటకు వచ్చి స్వతహాగా బతకాలను కుంటుంది. ఇదే సమయంలో సిద్దార్థకి బ్రేక్ అప్ అయి ఉంటుంది. తను అన్ని వదిలేసి ఒక బస్తీలో ఉండడానికి వస్తాడు. అక్కడ మేము కనెక్ట్ అవుతాము. అప్పుడు ఒక ప్రేమ కథ మొదలవుతుంది. అక్కడి నుంచి చాలా బ్యూటీఫుల్ జర్నీ ఉంటుంది. ఇది ఒక సహజమైన ప్రేమ కథ. అందరూ రిలేట్ అయ్యేలా ఉంటుంది' అని కథానాయిక యామిని భాస్కర్ చెప్పారు.



# ఆది పినిశెట్టి ఎంగేంజింగ్ థ్రిల్లర్ మూవీ "డ్రైవ్" టీజర్ రిలీజ్

ఆది పినిశెట్టి హీరోగా నటిస్తున్న థ్రిల్లర్ మూవీ "డ్రైవ్". ఈ చిత్రంలో మడోన్నా సెబాస్టియన్ హీరోయిన్ గా కనిపించనుంది. "డ్రైవ్" సినిమాను భవ్య క్రియేషన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ వి.ఆనంద్ ప్రసాద్ నిర్మించారు. జెనూస్ మొహమద్ దర్శకత్వం వహించారు. ఈ నెల 12న "డ్రైవ్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు. "డ్రైవ్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే – తన తండ్రి స్థాపించిన ప్రజా మీడియా కార్పొరేషన్ వారసుడిగా సంస్థను విజయవంతంగా నిర్వహిస్తుంటాడు హీరో ఆది పినిశెట్టి. సౌత్ ఇండియాలో పేరున్న ఈ సంస్థ అక్కౌంట్స్ ను ఒక హ్యాకర్ హ్యాక్ చేస్తాడు. ఈ హ్యాక్ తో ప్రజా మీడియా కార్పొరేషన్ గౌరవం, క్రెడిబిలిటీ ప్రశ్నార్థకంలో పడతాయి. ఈ హ్యాకర్ ఎవరు ?, ప్రజా మీడియా కార్పొరేషన్ తో పాటు హీరో పర్సనల్ లైఫ్ ను ఎందుకు టార్గెట్ చేశాడు ?. ఆ హ్యాకర్ ను హీరో పట్టుకోగలిగాడా ? లేదా ? అనేది టీజర్ లో ఆసక్తి కలిగిస్తోంది.



# అందర్నీ భయపెట్టే 'ఈషా'



వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ 'ఈషా' చిత్రాన్ని ఈనెల 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్, గ్లింప్స్ విడుదల కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సమర్పకుడు ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, 'దర్శకుడు శ్రీనివాస్ నాకు పదిహేను సంవత్సరాల నుంచి తెలుసు. సినిమా అంటే ఎంతో పాషన్ ఉన్న వ్యక్తి. వాసు, వంశీ నాకు సోదరుల లాంటి వారు. వీళ్ళ జర్నీ చూస్తే నాకు వాళ్లు చిన్న సినిమాలకు ఇస్తున్న ఆశ, సపోర్ట్ ఎంతో గొప్పది. డబ్బుంటే సినిమా చేయవచ్చు.కానీ ఆ సినిమాను థియేటర్ వరకు తీసుకెళ్లాలంటే కేవలం డబ్బుంటే సరిపోదు. మంచి ప్లానింగ్ కావాలి. అది ఇప్పుడు వాసు, వంశీ చేస్తున్నారు' అని అన్నారు. 'మా మీద నమ్మకంతో దామోదర ప్రసాద్ ఈ సినిమాను మా చేతిలో పెట్టారు. 'అందరిని భయపెట్టే సినిమా. చివరి పదిహేను నిమిషాలు సినిమా అందరికి ఎంతో థ్రిల్‌ను కలిగిస్తుంది. చివరి పదిహేను నిమిషాలు అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇక ఈ సినిమాను హార్ట్ వీక్‌గా ఉన్నవాళ్లు మాత్రం చూడొద్దు' బన్నీవాస్ అన్నారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ, 'ఈ సినిమా చూసిన తరువాత నేను ఆత్మలు ఉన్నాయని నమ్ముతున్నాను' అని చెప్పారు.

# అందమైన అనుబంధానికి ప్రతీక..

హీరో నాగ శౌర్య నటిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. నూతన దర్శకుడు రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహించారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించారు. గురువారం మేకర్స్ సినిమాలోని 'పొమ్మంటే..' అనే ఎమోషనల్ పాటను విడుదల చేశారు. హారిస్ జయరాజ్ స్వరపరిచిన ఈ పాట మెలోడీ, ఎమోషన్‌తో ఆకట్టుకుంది. విడిపోవడం వల్ల కలిగే బాధను, తోబుట్టువుల అనుబంధాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. రచయిత చంద్రబోస్ మనసుకి హత్తుకునే సాహిత్యం రాశారు. గాయకులు విజయ్ యేసు దాస్, శక్తిశ్రీ గోపాలన్ తమ వోకల్స్‌తో మరింత హార్ట్ టచ్చింగ్‌గా మలిచారు. ఈ పాట చాలా కాలం పాటు నిలిచిపోతుంది. విజువల్‌గా ఈ పాటలో నాగ శౌర్య, శ్రీదేవి విజయ్ కుమార్ మిస్ అండర్ స్టాండింగ్ ద్వారా విడిపోయిన బ్రదర్, సిస్టర్స్‌గా కనిపించారు. ఇది తోబుట్టువుల ప్రేమకు మనసుని కదిలించే సాంగ్ అని చిత్రయూనిట్ తెలిపింది.



# గిరి పుత్రుల్లోని ప్రతిభను ఉద్భవింపజేసిన వేదిక ఉద్భవ్-2025

- మంత్రి కందుల దుర్గేష్
- కేఎల్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరుగుతున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాతీయ సాంస్కృతి, సాహిత్య, కళా ఉత్సవ్.. ఉద్భవ్-2025 ముగింపు వేడుకలకు హాజరు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రోత్సహిస్తున్నాయని వెల్లడి
- మంత్రి దుర్గేష్ కు ఘన స్వాగతం పలికిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి,



**తాడేపల్లి ( గుంటూరు ) వుదయం ఉదయం ప్రతినిధి** గిరిజన బిడ్డల్లో కళా నైపుణ్యాలను ప్రోత్సహించి వారిని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు ఉద్భవ్-2025 వేడుకలు సరైన వేదిక అని గుంటూరు జిల్లా ఇన్ చార్జి మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం కేఎల్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాతీయ సాంస్కృతి, సాహిత్య, కళా ఉత్సవ్.. ఉద్భవ్-2025 ముగింపు వేడుకలకు మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థులు తరలివచ్చి ప్రతిభ చూపడం అసాధారణ విషయమన్నారు. ఇటువంటి జాతీయ స్థాయి కార్యక్రమానికి ఏపీ వేదిక కావడం గర్వించే విషయమని అన్నారు. ఒక సరికొత్త ఆరంభమే ఈ ఉద్భవ్ అన్న మాటకి అర్థమని పేర్కొన్నారు. సరైన సదుపాయాలు లేని చోటు నుంచి సమగ్ర అభివృద్ధి సాధించడం సామాన్య విషయం కాదని వెల్లడించారు. అడవిలో పుట్టిపెరిగిన వారు సైతం అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాతీయ సాంస్కృతి, సాహిత్య మరియు కళా ఉత్సవ్ ఉద్భవ్-2025 వేడుకలు ఆంధ్రప్రదేశ్ లో విజయవంతంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇదొక అద్భుతమైన కార్యక్రమంగా అభివర్ణించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ దిశానిర్దేశంలో ఇలాంటి గొప్పవేడుక విజయవంతంగా జరుపుకోవడం గర్వించదగ్గ అంశం అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన బిడ్డలకు ఇలాంటి సాంస్కృతిక పోటీలను నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది బాలబాలికలు తమ అద్భుత ప్రతిభ పాటవాలతో దేశ సంస్కృతిని సాంప్రదాయాలను ఎలుగెత్తి చాటడం, దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన కళలను ఒకే వేదికపై చూడటానికి రెండు కళ్లు సరిపోలేదన్నారు.. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. భిన్న జాతులు, సంస్కృతులు కలిగిన సువిశాల భారత దేశంలో గిరి పుత్రుల ప్రతిభని ప్రపంచానికి పరిచయం చేసిన ఉద్భవ్ చరిత్రలో నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి అభినందనలు తెలిపారు. గొప్ప ప్రదర్శనలకు చిరునామాగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ సాగుతుండటం గొప్ప విషయం అన్నారు. చదువుతోపాటు ఆల్ రౌండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ అందించడం సామాన్యమైన విషయం కాదన్నారు. గిరిజన బిడ్డలకు అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యనందించడమే కాకుండా క్రీడలు, కళల్లోనూ మెరికల్లా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. గిరిజన కళల గురించి, మన ఆచార, వ్యవహారాల గురించి దేశవ్యాప్తంగా మార్మోగేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ ఉద్భవ్-2025 ద్వారా గిరిజన విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు ఎక్కడో కొండకోనల్లో, అడవి తల్లి ఒడిలో నాగరిక సమాజానికి దూరంగా ఉండే అడవి బిడ్డల్లోని భయం, బిడియం పోగొట్టి వారిలో ఆత్మవిశ్వాసాన్ని, కళల్లో సత్తా చాటాలి అనే నమ్మకాన్ని ఈ కార్యక్రమం కలిగించింది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఉద్భవ్ అంటే ఉద్భవించడం అని, గిరి పుత్రుల్లో కొత్త ప్రతిభను ఉద్భవింపజేసిన వేదికని అర్థం అన్నారు. గిరి పుత్రుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రోత్సహిస్తున్నాయి అన్నారు. తద్వారా ఎంతోమంది గిరిజన బిడ్డలు స్టార్లు, సూపర్ స్టార్లుగా ఎదుగుతున్నారన్నారు. మన గిరిజన కళలు ఎంతో ప్రాచీనమైనవని, ఇలాంటి కళలను పట్ల అభిరుచిని, వాటిని సంరక్షించి, భావి తరాలకు అందించాలన్న స్ఫూర్తిని పిల్లల్లో కలిగించే ప్రయత్నం ఈ ఉద్భవ్-2025 ద్వారా జరిగినందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.



## చేజర్లలోసాంకేతిక విజ్ఞాన ప్రదర్శన

**తిలకించిన మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి**

**ఆత్మకూర్ రూరల్ చేజర్ల డిసెంబర్ 5 వుదయం ప్రతినిధి** చేజర్లలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రివర్యులను చేజర్ల జడ్పీ హైస్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. సందర్భంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనను తిలకించారు. అలాగే లెర్నింగ్ టూల్స్ ను పరిశీలించారు. సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫై టీచర్లను ప్రభుత్వం నియమిస్తుందని వారి దగ్గర మంచి క్వాలిటీ చదువు ఉంటుందని అవి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటూ వాళ్ళ భవిష్యత్తుకు కార్యచరణ ప్రణాళికంగా ఉపయోగపడుతుంది అని ఆయన తెలియజేశారు. అలాగే ప్రవేటు విద్యా సంస్థలలో అన్ క్వాలిఫైడ్ టీచర్స్ తో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారని అది విద్యార్థుల భవిష్యత్తుకు అంతా ఉపయోగకరంగా ఉండబోదని ఆయన సంచలన కామెంట్స్ చేయడం జరిగింది. కనుక విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆలోచించి వాళ్ళ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గవర్నమెంట్ పాఠశాలలో చదివించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ లో డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడు, ఏలూరు కేశవ నాయుడు, టిడిపి మండల నాయకులు రవి పెంచల్ రెడ్డి, రావి లక్ష్మీ నరసారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ వీర రాఘవరెడ్డి, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షుడు సిరాజుద్దీన్ , స్కూల్ టీచర్స్, పేరెంట్స్, విద్యార్థులు ,టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ ఎంపీ

**కర్నూలు డిసెంబర్ 5 వుదయం న్యూస్ ప్రతినిధి:** కర్నూల్ నగరంలో అంబేద్కర్ భవన్ పక్కన గల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా టీవీ వెంకటేష్ మాట్లాడుతూ దేవాలయానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ దేవాలయంలో పెళ్లిళ్లు జరిగేటందుకు వీలుగా రూములను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శ్యాంసుందర్, శ్రీనివాస్, మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు భక్తులు ఎంతమంది వచ్చినా అమ్మవారి ఆశీస్సులతో అందరికీ అన్నదాన ప్రసాదం ఉంటుందన్నారు ముఖ్యంగా ప్రతి శుక్రవారం జరిగే అన్నదాన కార్యక్రమానికి భక్తుడు రవి ఉచితంగానే వంట చేసే కార్యక్రమం చేస్తున్నారు అంతేకాకుండా దేవాలయం అభివృద్ధి కూడా దాతలు భక్తుల సహకారంతో చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో తారనాథ్, మహేష్, రవి, రుద్రయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.




# దేశము గర్వపడే విధంగా తయారుకాండి

**ఎమ్.ఎల్.సి. ఎమ్.వి. రామ చంద్రారెడ్డి**

**కడప, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** స్థానిక మున్సిపాల్ మొయిన్ పాఠశాలలో జరిగిన తల్లితండ్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్.ఎల్.సి. ఎమ్.వి. రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు దేశానికి సేవ చేస్తున్న వేలాది మంది అధికారులు డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, నాయకులు అందరూ ఎక్కువ భాగం ప్రభుత్వ పాఠశాలలో చదివినవారే. అది మన అందరికి గర్వకారణం. గత ప్రభుత్వంలో విద్యా విధానములలో పెను మార్పులు తీసుకొస్తూ నాడు – నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలను మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి మార్చడం జరిగినది. నాడు– నేడు క్రింద జిల్లాలో చాలా పాఠశాలలు 90% పనులు పూర్తి చేసుకొని చాలా బిల్డింగులు అలాగే వుండి పోయినాయి. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆ 10% మిగిలిపోయిన పనులను పూర్తి చేసి బిల్డింగులు అన్ని విద్యార్థులకు అందుబాటులో తేవలసినదిగా కోరినారు. తల్లి తండ్రుల గురించి మాట్లాడుతూ మీ త్యాగం, మీ శ్రమ పిల్లల విజయానికి పునాది వంటిదని ప్రతిరోజు పిల్లలను పాఠశాలకు పంపించడం, ముబైల్ ఫోన్లులకు దూరంగా పెట్టడం చదువుపై సంపూర్ణ దృష్టి పెట్టడానికి చూడడం, ఉపాధ్యాయులతో తరచూ సంప్రదింపులు కొనసాగించడం తల్లి తండ్రులు అందరూ ఈ సందర్భంగా ఒక తల్లి తండ్రి మారితే ఒక కుటుంబం మారుతుందని, ఒక కుటుంబం మారితే ఒక గ్రామం మారుతుందని, గ్రామం మారితే రాష్ట్రం మారుతుందని, రాష్ట్రం మారితే దేశం మారుతుందని తెలియజేశారు. ఈ పాఠశాలలకు కావలసిన మౌలిక వసతుల అభివృద్ధికి నా సహకారం అందిస్తానని తెలియజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు బాగా చదవండి. క్రమశిక్షణగా వుండండి. తల్లి తండ్రులను, గురువులను గౌరవించండి. అప్పుడే మీలో ఒక మార్పు వచ్చి సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తయారు అవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అట్టహాసం.. ఆత్మీయ సమావేశం

**నాయుడుపేట, డిసెంబర్ 5, వుదయంప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తల్లిదండ్రులు మరయు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం అయ్యప్పరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గురుచంద్ర ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం అంగరంగవైభవంగా నిర్వహించారు. పాఠశాల స్థాయిలో తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఏర్పరిచేలా ఆత్మీయ సమావేశం ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రతి విద్యార్థి యొక్క స్థితిగతులను వారి వారి తల్లిదండ్రులకు తెలియజేసేందుకు ఈ ఆత్మీయ సమావేశం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు చేస్తున్న మంచి కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు అభినందించడం సంతోషకరమన్నారు. విద్యా సంవత్సరంలో విద్యార్థుల చదువుల పురోగతిని తల్లిదండ్రులు పరిశీలించేందుకు ఈ ఆత్మీయ సమావేశం చక్కని అవకాశం అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవడం సంతోషకరమని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలకు విస్తృతంగా అవగాహన

**ప్రొద్దుటూరు టూ టౌన్ సిఐ సదాశివయ్య**

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 05, (వుదయం ప్రతినిధి)** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టూ టౌన్ పరిధిలోని కాలనీలలో దొంగతనాల ను అరికట్టేందుకు టూ టౌన్ సి.ఐ యు.సదాశివయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. పోలీస్ స్టేషన్ అధికారుల ఫోన్ నెంబర్లు ఉన్న పోస్టర్లను కాలనీల్లోని ఇళ్లకు అంటిస్తున్నారు. ఇంటికి తాళాలు వేసి వెళ్ళేటపుడు సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల ఇంటిపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు.




## మీ భవిష్యత్తుకు నీ చదివే పునాది : కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి

**ఆత్మకూరు డిసెంబర్ 5వ తేదీ వుదయం ప్రతినిధి** ఆత్మకూరు పట్టణంలోని 20వ వార్డు పరిధిలోని పాఠశాల కాలేజీలలో జరిగిన పేరెంట్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి హాజరైనారు. ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కి ఘనంగా నిర్వహించడం జరిగింది ఉపాధ్యాయులు. జూనియర్ కాలేజీలో జరిగిన ఆత్మీయ సమావేశానికి స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.. ఈ పేరెంట్స్ డే కార్యక్రమానికి విచ్చేసిన కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డిని ఉపాధ్యాయులు విద్యార్థులు పూలాభిషేకంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం ఎంతో ఆత్మీయంగా జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యాపకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడిన అనంతరం సురా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు వారి చేతిలోనే ఉందని నేటి స్పీడ్ యుగంలో నైపుణ్యం ఉన్నవారే రాణిస్తున్నారని కాబట్టి చదువు ఒకటే మీ భవిష్యత్తుకు పునాది అంటూ విద్యార్థులకు సూచించారు..కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పులిగడ్డ గురుకులం రాష్ట్రంలో మొదటి స్థానం సాధించాలి

- ఏపీఆర్ఎస్ మెగా పీటీఎంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు
- గురుకుల పాఠశాల పరిశీలించిన ఎమ్మెల్యే
- నారా లోకేష్ సహకారంతో డార్మెటరీ నిర్మాణానికి కృషి : ఎమ్మెల్యే




**అవనిగడ్డ డిసెంబర్05 (వుదయం ప్రతినిధి):** ఉత్తమ ఫలితాలతో పులిగడ్డ గురుకుల విద్యార్థులు రాష్ట్రంలో మొదటి స్థానం సాధించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం అవనిగడ్డ మండలం పులిగడ్డ గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన, పుస్తక ప్రదర్శన తిలకించారు. విద్యార్థులతో తెలుగు, సంస్కృతం, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో మాట్లాడించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు అనువైన వాతావరణం కల్పించే ధ్యేయంతో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు ప్రతి ఏటా నిర్వహిస్తున్న మెగా పీటీఎం సత్ఫలితాలు ఇస్తుందన్నారు. వచ్చే పరీక్షల్లో సాధించే ఫలితాల ద్వారా ఈ పాఠశాల పేరు రాష్ట్రంలో మారుమోగాలన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డల ప్రవర్తన అనునిత్యం గమనించి వారి సక్రమ ఎదుగుదలకు బాధ్యత వహించాలని సూచించారు. విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలతో పాటు, లైబ్రరీలోని పుస్తకాలు, మహనీయుల జీవిత చరిత్రలు చదివి స్ఫూర్తి పొందాలని సూచించారు. ప్రతి విద్యార్థి మాతృ భాష పట్ల మమకారం పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు నూతన డార్మెటరీ నిర్మాణానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్లి ఆయన సహకారంతో నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. గురుకుల పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితి మెరుగు పర్చాలని పంచాయతీ ఈఓకు సూచించారు. అనంతరం డార్మెటరీ గదులు, వంట గది, గురుకుల ప్రాంగణం, పరిసరాలు పరిశీలించారు. ఆహారం వండే సిబ్బంది శ్రద్ధగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, ఎంపీడీఓ మరియాదేవి, ఎంఈఓలు శివశంకర్, అన్నపరెడ్డి పిచ్చియ్య, ప్రిన్సిపాల్ జాన్ కనపర్తి, సమగ్ర శిక్ష ఏఎంఓ రెడ్రౌతు శ్యాంసుందర్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ దివి శ్రీను, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పంచాయతీ ఈఓ అనిత, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్.శ్రీనివాస్, ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముందుగా ఎన్.సీ.సీ కాడేట్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎమ్మెల్యేకు గౌరవ వందనం సమర్పించిన స్వాగతం పలికారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, డీఈవో శామ్యూల్ పాల్, ఏపీఈడబ్ల్యు ఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని**

**కర్నూలు డిసెంబర్ 5 వుదయం న్యూస్ ప్రతినిధి:** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని, కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, డిఇఓ శామ్యూల్ పాల్, ఏపీఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్– జి.నాగముని, విద్యా కమిటీ చైర్మన్ భాష లు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్– జి.నాగ ముని మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఉపాధ్యాయులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రభుత్వ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.







## 22ఏ భూముల దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలి

- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచన
- అవనిగడ్డలో భూముల క్రమబద్ధీకరణ దస్తావేజులు, పట్టాల పంపిణీ

**అవనిగడ్డ డిసెంబర్05 (వుదయం ప్రతినిధి):** 22ఏ భూముల వారు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. శుక్రవారం అవనిగడ్డ రెవిన్యూ హాలులో జీఓ నెంబర్–30 ద్వారా ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విచ్చేసి నివాసితులకు క్రమబద్ధీకరణ పట్టాలు, రిజిస్ట్రేషన్ దస్తావేజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 22ఏ భూముల సమస్యల పరిష్కారం కోసం కాగితాలు పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ముందుగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే తాము వాటిని క్రమపద్ధతిలో పరిష్కారం చేస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ సమస్యను ప్రతినిత్యం తన దృష్టికి తీసుకువస్తూ వేగవంతమైన పరిష్కారం అందించడంలో కీలక పాత్ర వహించారన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పేదలు తాము నివసించే భూమి తమ ఆధీనంలో ఉన్నప్పటికీ గత కొన్నేళ్లుగా ఎలాంటి హక్కులు లేక ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వారి సమస్యలు గుర్తించి వారి భూములు క్రమబద్ధీకరించి హక్కులు కల్పించడంలో కీలక పాత్ర వహించిన జిల్లా కలెక్టర్ బాలాజీ సేవలు ప్రశంసనీయం అన్నారు. కలెక్టర్ బాలాజీ చేపట్టిన ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములైన తహసీల్దార్ నాగమల్లేశ్వరరావును, రెవెన్యూ కార్యాలయ సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. 22ఏ భూముల దరఖాస్తులు జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఆన్లైన్ ద్వారా సమర్పించాలని సూచించారు. అనంతరం పేదలకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదోన్నతితో కూడిన బదిలీపై వెళుతున్న తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు దంపతులను కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఎంపీడీఓ మరియాదేవి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.








## ఆర్డీఓ తరహాలో డీడీఓ నియామకం సత్ఫలితాలిస్తుంది

**పవన్ కళ్యాణ్ నిర్ణయం చారిత్రాత్మకం : మండలి బుద్ధప్రసాద్**

**అవనిగడ్డ డిసెంబర్05 (వుదయం ప్రతినిధి):** ఆర్డీఓ తరహాలో డీడీఓలను నియమిస్తూ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం సత్ఫలితాలిస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో డివిజన్ స్థాయి అధికారుల తరహాలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో కీలకమైన గ్రామ అభివృద్ధికి పట్టుకొమ్మలుగా నిలిచే స్థానిక సంస్థలపై సరైన అజమాయిషీ ఉండేలా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలోనూ డివిజన్ స్థాయిలో డీడీఓల నియామకం చేపట్టడం శుభ పరిణామం అన్నారు. అంతేకాకుండా సుదీర్ఘ కాలంగా ప్రమోషన్లు లేక చేసే ఉద్యోగంలోనే విరమణ పొందే పరిస్థితిని మార్చుతూ, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగుల్లో నిరాశ, నిస్పృహలను డిప్యూటీ సీఎం తొలగించారన్నారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన సంస్కరణలు ప్రజలకు మేలు చేస్తాయన్నారు. పంచాయతీ కార్యదర్శి స్థాయి నుంచి ఎంపీడీఓ స్థాయి వరకూ ప్రతి ఒక్కరికీ పదోన్నతి లభించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు పారదర్శకంగా పని చేశారన్నారు.



## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరం

**ఆత్మీయ సమావేశంలో మొహమ్మద్ జమాల్ఖాన్**

**చింతూరు , డిసెంబర్ 05 వుదయం న్యూస్ :** చింతూరు మండలంలో నిమ్మల గూడెం ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం జరిగిన తల్లిదండ్రులు"ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల యాజమాన్యం ప్రత్యేక ఆహ్వానం మేరకు జమాల్ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ.విద్యార్థుల చదువు,వారి ప్రవర్తన, పాఠశాల అభివృద్ధి గురించితల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో కలిసి చర్చించుకోవలసిన అవసరం ఉందని అన్నారు.ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు ఎలా గౌరవిస్తారో,ఇతరుల విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల కూడా ప్రేమ,గౌరవాన్ని అలవరచుకొని ఉత్తమ పౌరులుగా తయారవ్వాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులను విద్యార్థులతో పాటు వారి యొక్క తల్లిదండ్రులు కూడా గౌరవించాలని అన్నారు. విద్యార్థులలో మానసిక, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా యోగా మరియు క్రీడలను నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ సమన్వయంతో పని చేయడం ఎంతో అవసరమని అన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. **Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702**. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.